RNI No. APTEL/2003/12253

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 19 Issue No. 5(2) Monthly May 2022 ISSN No. : 2456-4702 Rs. : 15/-



కవికూచి ప్రసాద్



మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

Vol. 19 - Issue. 5 (2) - May 2022 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-

EDITORIAL BOARD

Chief Editor

Dr. PITTA SANTHI

M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu), Ph.D.,

C/o. Dr. Busi Venkataswamy

Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
Associate Professor, Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., Ph.D.
HOD, Dept. of Telugu,
Hyderabad Central University, Hyderabad, Telangana.

ASSOCIATE EDITORS

1. **Dr. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Associate Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
HOD, Dept. of Telugu
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.
6. **Prof. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr. D.ESWARA RAO,** M.A.,
Principal,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Vice Principal,
Govt. Degree College, Yemmiganuru.

14. **Dr. K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Govt. Degree College, Narayanapuram.

15. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
Govt. Arts College, Rajahmundry.

16. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Potti Sriramulu University, Bommuru.

17. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

18. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, Nellore.

19. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

20. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

21. **Dr. M. Prasad,** M.A., M.A. (San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

22. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

LEGALADVISER

Dr. A. GURAVAIAH, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

DTP & PRINTING

TENALI PRAKASH, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

కలేకూరి ప్రసాద్

కలేకూరి ప్రసాద్ ప్రముఖ కవి, సినీగీత రచయిత, సాహితీ విమర్శకుడు, మార్క్సిస్టు విశ్లేషకుడు, దళిత ఉద్యమకారుడు, అవిశ్రాంత యోధుడు కలేకూరి. కలేకూరి ప్రసాద్ 1962 అక్టోబర్ 25న కృష్ణా జిల్లా కంచికచర్ల గ్రామంలో లలితా సరోజిని, శ్రీనివాసరావు దంపతులుకు జన్మించారు. తల్లిదండ్రులు ఇద్దరు ఉపాధ్యాయులే. ప్రసాద్‌కి చిన్ననాటి నుండి సమాజంలో ఉన్న అసమానతలను ఎండగట్టేవాడు. తమ గ్రామంలో కంచికచర్ల కోటేశ్ అనే యువకుడిని పెత్తందార్లు సజీవదహనం చేయటంతో చలించిపోయి ప్రసాద్ పీపుల్స్‌వార్ ఉద్యమంలో చేరాడు. పార్టీ రాజకీయ పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పనిచేశాడు. కారంచేడు దళితుల మారణకాండ ఉద్యమాలు, పలు ప్రజా దళిత ఉద్యమాల్లో పనిచేశారు.

ప్రసాద్ యువక అనే కలం పేరుతో కవితలు రాశారు. మండుతున్న చుండూరు, దళిత కవిత్వం వంటి కవితా సంకలనాల్లో ఆయన కవితలు చోటుచేసుకున్నాయి. కలేకూరి గేయాలు పలు సినిమాల్లో కూడా వినిపించాయి. కర్మభూమిలో పూసిన ఓ పువ్వా, భూమికి పచ్చాని రంగేసినట్టూ, చిన్నిచిన్న ఆశలే చిందులేయగా మొదలగు పాటలు ప్రజాదరణ పొందాయి. ఉద్యమ అవసరాల కోసం అనేక పత్రికలకు సంపాదకత్వం వహించారు. ఆంగ్ల భాషపై పట్టున్న కలేకూరి విదేశీ సాహిత్యాన్ని తెలుగులోకి పలు రచనలు అనువందించారు. స్వామి ధర్మతీర్థ రచించిన హిందూ సామ్రాజ్యవాద చరిత్ర పుస్తకాన్ని తెలుగులోకి అనువదించారు. తెలుగు సాహిత్యంలో రాచమల్లు రామచంద్రారెడ్డి తర్వాత ఆ స్థాయిలో అనువాదాలు చేసిన ఘనత కలేకూరికే దక్కుతుంది. పలు పత్రికలకు సబ్ ఎడిటర్‌గాను పనిచేశారు.

కలేకూరి స్వీయరచనల్లో దళిత సాహిత్యం, దళిత కిరణాలు, దళిత ఉద్యమం దళిత సాహిత్యోద్యమం, ఆంధ్రప్రదేశ్ దళితులు, పిడికెడు ఆత్మగౌరవం కోసం, అంటరాని ప్రేమ మొదలైనవి. వీరి అనువాద రచనల్లో ఛోళీ కె పీఛే, పాలతల్లి, రుదాలి, రుదాలి - జీవన పరిణామ చిత్రణ, ఊహాలు సొతం అంతమయ్యేవేళ, తిండి గింజలకు తిలోదకాలు, ఆర్థిక సంస్కరణలు - సంక్షేమాలకు అందని ప్రజలు, ఎదురీత మొదలైనవి.

కలేకూరి రచనలకు, ఉద్యమాలకు కొంతమంది స్నేహితులు వారిస్తే కొంతమంది వీడు మారడు అని వదిలేసేవారు. కలేకూరి పిడికెడు ఆత్మగౌరవం కోసం, తనదైన జీవితంకోసం మరణం గొంతు మీద కాలేసి నిలదీశాడు. కవిగా, కార్యకర్తగా, నాయకుడిగా, గాయకుడిగా, విమర్శకుడిగా, అనువాదకుడిగా, పాత్రికేయుడిగా, మధుపాత్రకేయుడిగా, ప్రేమికుడిగా, సాయుధుడుగా, నిరాయుధుడిగా ఒక కొత్త రూపాన్ని ఆవిష్కరించుకుంటూ పోయిన బహుముఖ ప్రజ్ఞాశాలి, విప్లవవాదిగా మొదలై దళితవాదిగా పేరుగాంచాడు. మార్క్సిజాన్ని, అంబేడ్కరిజాన్ని రెండు కళ్ళుగా చేసుకుని మందుకుసాగాడు. కలేకూరి స్వేచ్ఛావాది, చివరిక్షణం వరకు కూడా పోరాడుతూ 2013 మే 17న ఒంగోలులోని అంబేడ్కర్ భవన్‌లో తుదిశ్వాస విడిచారు.

- సంపాదకవర్గం

Contents (విషయ సూచిక)

1.	కథనుంచి..కదిలేచిత్రం విడుదల వరకూ!	- ఆబోతులు శ్రీనివాసరావు	6
2.	'అంతటి నరసింహం' అభ్యుదయ శంఖారావం ...	- డా॥. ఎం.హరికృష్ణ & - బియ్యం మల్లీశ్వరి	11
3.	చాటు కవిత్వం - ఆత్మాశ్రయత్వం	- డా॥. డి. ఉదయకుమారి	16
4.	జాషువా కలం నుంచి జాలువారిన రచన కొడుకు	- డా॥. గెంజి అరుణ	19
5.	తెలుగు కథల్లో కుటుంబ చిత్రణ - మానవతా విలువలు	- డా॥. వి.శాంతిలక్ష్మి	21
6.	పెబ్బిలి హైమావతి కథాసాహిత్యం - స్త్రీ సమస్యలు	- పులి చిన్న బాబు	29
7.	వేమన తిరువళ్ళువర్ : తులనాత్మక పరిశీలన	- డా॥. సిహెచ్. సావిత్రి	33
8.	విడదల సాంబశివరావు - భక్తి కవిత్వోద్యమం	- టి. డేవిడ్‌రాజు	40
9.	జాషువా కవిత్వం - దళితుల సమస్యలు	- డా॥. పఠాన్ ఖాసింఖాన్	45
10.	శ్రీ శ్రీ కవిత్వంలో అభ్యుదయ దృక్పథం	- పడాల జగన్నాథరావు	48
11.	వి.ఆర్.విద్యార్థి కవిత్వంలో జీవన వైవిధ్యాలు	- కే.వసుధ	52
12.	తెలంగాణ కథా ప్రక్రియ - నాడు నేడు సామాజిక చిత్రణ	- పి. సంతోష్‌కుమార్	57
13.	ఇనాక్ రచనలు - మానవత, సామాజిక అభ్యుదయం	- వి. సృజన	63
14.	ఇతిహాస ప్రక్రియల్లో ధర్మ సంస్థాపన	- బొమ్మిడి వేంకట కృష్ణమాచార్యులు	68
15.	కరోనా మహమ్మారి - దేశీయ కుల అంటు	- డా॥. ఈశ్వరరావు	73
16.	Social and Economic Activities that Revolved Around ..	- Dr. Chungmeijai Mathew MK & - Gratis Yangya	78
17.	Gurajada Appa Rao as a Fighter for India's Freedom	- Dr.V.Siva Prasanna Kumar	87
18.	History of Sri Kola Vil Raman Temple with Reference ...	- Dr. A. Karkuzhali & - P. Ranjani	89
19.	History of Radar in Cyclone Forecasting - An Environmental ...	- P. Girija & - Dr. T. Asokan	99
20.	A Study of the History of Polio Eradication in Tamilnadu	- S. Harikrishnan & - Dr. T. Asokan	107
21.	An Affinity with Nature : Approaching Ecopoetic...	- Shereena D	113

22. Cultural and Heritage Tourism in India - A Study	- Tahera Sultana & - Prof. V. Meena Kumari	120
23. Tense and Aspect of Bodo and Garo Language	- Jaydev Boro	127
24. Correlationship between Dictionary and end-users.	- K. HanumathRao	135
25. A Comparison between Integrated and Non-Integrated...	- Priyabrata Ghosh	140
26. Happiness of Visually Impaired Girl Students of West Bengal	- Rumti Das & - Dr. Indrani Ghosh	150
27. A Review of Partition Stories in the Face of Violence	- Bilal Ahmed Hakla & - Samir Khan	158
28. सोशल मीडिया में हिन्दी भाषा एवं साहित्य का विकास	– आर. अरूणा	168

BHAVAVEENA
Vol. 19, Issue. 5(2), May 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

కథనుంచి..కదిలేచిత్రం విడుదల వరకూ!

- ఆబోతులు శ్రీనివాసరెడ్డి

మనిషి ఉన్నంతకాలం వినోదం ఏదోరూపంలో ఉండనే ఉంటుంది. అది..మొన్న నాలుగుకూడలిమధ్య కట్టే వీధిబాగోతం కావొచ్చు, నిన్నటిరోజున రంగస్థలంపై వేసిన నాటకం, ప్రస్తుతం తెరమీదబొమ్మ చలనచిత్రం కావొచ్చు..! నేడు మనిసిని వినోదాల విఫణి ఓటీటి అని, ఏటీటి అనీ, ఇంకా యూట్యూబ్, శాటిలైట్ ఇలా రకరవాల పేర్లతో కొత్తకొత్తపుంతలు తొక్కిస్తూ వివిధ డిజిటల్ మాధ్యమాల రూపంలో అలరించే ప్రయత్నం చేస్తునే ఉంది.

ఐతే ప్లాట్‌ఫాం ఏదైనా..ప్రేక్షకదేవుడికి వినోదం పంచడమే కళాకారుల పరమావధి!

చాలామంది మందిలో అసలు సినిమా కథ ఎలా పుడుతుందనే మధనం తొలుస్తూ ఉంటుంది.సినిమా

కథ ఎలాపుడుతుంది..అది కథనుంచి కదిలే చలనచిత్రంగా రూపాంతరత చెందడంలో ఎవరెవరి పాత్ర ఎవిటో ఇప్పుడు మనం ముచ్చటించుకుందాం.

సినిమా కథ పుట్టుక: శ్రీ పరుచూరి బ్రదర్స్‌లో ఒకరైన డా.పరుచూరి గోపాలకృష్ణ తన పిహెచ్.డీ సిద్ధాంత గ్రంథమైన సినిమా సాహిత్యం కథ,కథనం శిల్పంలో ''ష్లాష్‌లా వచ్చేదే కథప్లాటు''అని ఒకచోట ప్రస్తావించడం జరిగింది.అంటే అయన ఉద్ధేశ్యప్రకారం ఒక సినిమా కథకుడు.. కథానాయకుడు లేదా నిర్మాత లేదా దర్శకుడు వీరిలో ఎవరైనా ఏ రకమైన ప్రభావానికి లోనైనా ఒక కొత్తకథ ఫ్లాష్‌లా జనించవచ్చుననేది వీరి అభిప్రాయం! అనగా ఏవార్తాపత్రికలోని లేదా టీవిలోని వార్తనో, లేక కళ్ళముందు హృదయాన్ని స్పృశించే ఏ చిన్నపాటి సంఘటనో లేక విషయమో లేదా మంచి కథో, చక్కని కుంచెనుంచి జారిన చిత్రమో..ఇవేకాక ఒక మాటనుంచో ఒక పాటనుంచో ఒక ఆటనుంచో దేన్నుంచైనా ప్రభావితం చెంది..అది సినిమాకథకిబీజం అయ్యే ఆస్కారం ఉంది! అందుకు ఉదాహరణే.. బొబ్బిలి బ్రహ్మన్న చిత్రానికి తనని అలరించిన ఒక చిత్రకారుడు గీసిన చిత్రమని శ్రీగోపాల కృష్ణ గారు ఒక సందర్భంలో నాతో అన్నట్టుగుర్తు!

ఒక చలనచిత్రం రూపొందడం వెనక వందలాది మంది సినీకార్మికుల కళాకారుల శ్రమున్న సంగతి వాస్తవమే అయినా ఒక సినిమా నిర్మాణానికి మూల స్తంభాలలాంటి ఒక నలుగురిని చెప్పవలసి వస్తే..వారు వరుసగా రచయిత, దర్శకుడు, ఛాయాగ్రాహకుడు, నిర్మాత అనిచెప్పవచ్చు. మూలస్తంభాలయిన ఈ నలుగురిగురించి క్లుప్తంగా తెలుసుకుని, ఒక సినిమా కథ.. చలన చిత్రంగా మారిన తీరును చర్చించుకుందాం.

సినిమా రచయిత :

ఒకప్పుడు నాటకాల్లో మాంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నవారే చలన చిత్రాలకూ రచయితలుగా చాలాకాలం తమ ఆధిక్యత చాటుకున్నారు. ఐతే నేడు ..నాటకంతో సంబంధం లేదా అనుబంధం లేనివారుకూడా సినిమా రచయితలుగా తమతమ తమ సత్తా చాటుకుంటున్నారు.

భాషమీద పట్టు ఉన్నవారే గొప్పపాండిత్యం రాయ గలరన్నది అక్షరసత్యమయితే అది.. ఈ సినిమా సాహిత్యం విషయానికొస్తే మాత్రం సత్యదూరమనే చెప్పాలి! సినిమా రచయితకు 'ఎంతో..తెలియాలి..అలా అని అందరికీ అర్థమయ్యే రీతిలో రాయగలగాలి వారే మంచి సినిమా రచయిత!' కేవలం గొప్పభాష వచ్చినవారే రచయిత అనుకుంటే అప్పుడు గుడిలపూజారులూ, బడిలో తెలుగుమాస్టార్లూ వీరంతా సినిమా రచయితలే అని ప్రముఖ రచయత, దర్శకుడు బి.వి.రమణారెడ్డి ఒక సందర్భంలో నాతో చమత్కరించారు.

దర్శకుడు :

సినిమాను కాగితం మీదనుంచి తను తొలిసారిగా

తన మనోఫలకంపై నిర్మించుకుని చూసి దానిని సాంకేతిక, మరియు కళాకారుల సహాయంతో నిర్మాత అండతో తెరపై ఆవిష్కరించేవాడే దర్శకుడు. నిర్మాత పెట్టేపెట్టుబడికి జవాబుదారి ఎవరైనా చెప్పవలసివస్తే అది ఒక్క దర్శకుడు మాత్రమే అన్నది..అక్షరసత్యం!

ఛాయాగ్రాహకుడు :

సినిమాను అందమైన పెయింటింగులా ఇంకా చెప్పాలంటే దర్శకుడి దార్శిక దృక్కోణాన్ని అర్థంచేసుకుని తన కెమరా కన్నుతో నాలుగుమూలల చట్రంలో బంధించి ప్రేక్షకుడికి అందించే అపూర్వమైన సాంకేతిక మరియు సృజనాత్మక శక్తిమంతుడు ఛాయాగ్రాహకుడు.

నిర్మాత :

నిర్మాతంటే డబ్బుపెట్టేవాడు అనేది స్థూలంగా చెప్ప వలసిన అర్థంకాగా సూక్ష్మంగా చూస్తే మాత్రం పరిశ్రమకు ఏకైక జీవనాధారం నిర్మాత అని చెప్పాలి!

లవకుశ చిత్రం విడుదలైనపుడు ప్రజలు తండోప తండాలుగా ఎడ్లబండ్లు కట్టుకునిమరీ చూసేవారంటే మనవారు సినిమాను ఎంతలా ప్రేమించి ఆదరించేవారో అర్థమవుతుంది. ఈ రకమైన క్రేజూ మోజే ఒక నిర్మాత సినిమా తీయడానికి ఉసిగొలుపుతుంది. సాధారణంగా నాటకాలకు నిర్మాత అంటూ ఉండరు. ఉన్నా అతనికి అంత లాభసాటి కూడా కాదనే అభిప్రాయంతో ఎక్కువ మందిలో ఉంది. అదే సినిమాలో అయితే డబ్బుకు డబ్బు, పేరుకు పేరు వస్తుందనే అభిప్రాయంతో చాలా మంది సినిమామీదనే మక్కువ పెంచుకుంటారు. ఇక ప్రేక్షకుల యితే అందులో చక్కగానటించే నటీనటుల్ని అభి మానిస్తుంటారు. కొందరైతే తమ ఆరాధ్యదైవాల్లా భావించి మరీ చూసేవారున్నారు. సాధారణంగా డబ్బు సంపాదిం చానే ధ్యేయంతో మాత్రమే ఏ నిర్మాత చలనచిత్ర నిర్మాణం తలపెట్టరు.ఎంతో కొంత సినిమా మీద మక్కువ ఉంటేనే కానీ చిత్ర నిర్మాణం సవ్యంగా జరగదు. ఒక చిత్రానికి రచయిత.. దర్శకాది 24 క్రాఫ్ట్స్ (ఇప్పుడు డిజిటల్‌లో నిర్మాణమవుతున్న రీత్యా కంప్యూటర్ గ్రాఫిక్సాది మరికొన్ని జతై 28 క్రాఫ్ట్స్ అంటున్నారు)ఎంత ముఖ్యమో..వీరందరికీ పెట్టుబడి పెట్టే నిర్మాతే మూలా ధారం..! నిర్మాతంటూఉంటే అందరూ వస్తారు..అన్నీ సమకూరుతాయి. అయితే నిర్మాతంటే కేవలం డబ్బులు పెట్టి చేతులు కట్టుకుని ఏ మూలనో లేక ఏ ఏసీ రూములోనో కూర్చునేవాడు కాదు. తను పెట్టే ప్రతి పైసా తెరపైన కనిపించేలా కృషిచేస్తేనే తన పెట్టుబడికి న్యాయం కలుగుతుంది. సినిమా నాణ్యతగా ప్రేక్షకులకు చేరు వయ్యేందుకు అవకాశముంది. శత చిత్రాల నిర్మాత డా.డి.రామానాయుడు తను లైట్స్‌ను కదపడంలోనూ ట్రాలీ తోయడంలోనూ కూడా తోడై తాను సైతం శ్రమకు అతీతుడను కాదని నిరూపించారు. అందుకే వందకుపై చిత్రాలు నిర్మించి.. గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో పేరును నమోదు చేసుకున్నారు!

చలన చిత్ర నిర్మాణమయ్యే పద్ధతి :

రచయిత తాను రాసిన కథను నిర్మాతకు చెబితే అది నచ్చితే నిర్మాత ఆ కథకు న్యాయం చేసే దర్శకుడిని ఎంపిక చేసుకుని దర్శకుడి సౌలభ్యంకోసం అతడి అభిప్రాయంతో ఇతర సాంకేతిక నిపుణులను కళాకారు లను ఎంపిక చేసుకుని సినిమా నిర్మాణం చేపట్టడం ఒక పద్ధతి. అలాకాక మరోవిధమయిన పద్ధతికూడా నేడు చలనచిత్ర నిర్మాణానికి దోహదమవుతోంది. అది ఏమంటే.. ఒక పేరున్న హీరోవద్దకు ఎవరిద్వారానో కథ వెళ్ళి అది ఆయన విని, ఆ కథారచయితను తనతో చిత్రాన్ని చేయడానికి ఆసక్తి చూపిస్తున్న నిర్మాతకు కబురుపెట్టి విని, చేసుకోమని సూచించే సంప్రదాయమూ కొనసాగు తోంది. పై రెండు పద్ధతులే కాక ఒక దర్శకుడికే తనకో థాట్ వచ్చి, అది ఫలానా రచయితల సమూహంతో అయితే మంచి స్క్రిప్ట్ అవుతుందని భావించి సిట్టింగులు పెట్టించి, కథరాసుకుని, లేదా రాయించుకుని, నేరుగా పేరున్న హీరోకి లేదా రైజింగ్‌లో ఉన్న బ్యానర్‌కు ఆ కథను చెప్పి తద్వారా సినిమా నిర్మాణానికి అడుగులు వేయడం

కూడా జరుగుతుంది. ఏది ఏమైనా కథగా లేదా పూర్తి కథా సంగ్రహణంగా మారినప్పటికీ నిర్మాత తను తీయాలను కున్నాక పలువురి నిష్ణాతుల సమక్షంలో ఆ స్క్రిప్ట్‌లోని గుణగణాలను తర్కించుకుని వాణిజ్యపరమైన విజయావకాశాన్ని దక్కించుకునేందుకు గల అన్నిరకాల అంశాలను మేళవించి, జోడించి తొలిఅడుగులు వేయడం జరుగుతుంది. అందులో భాగంగా సాంకేతికి నిపుణులను ఆయా పాత్రలను చక్కగా రక్తికట్టించే ఆయా వ్యక్తులను తీసుకుని, సినిమా నిర్మాణానికి పూను కుంటారు. కెమరామెన్ ఒక సారి ఎంటరయిన తరువాత ఆయా సన్నివేశాలను ఎక్కడెక్కడ చిత్రీకరించాలో లొకేషన్స్‌ను ఎంచుకుని వాటిని చూసి, ఏవైనా సెట్స్ వేయాల్సివస్తే కళాదర్శకుడితో దర్శకుడితో చర్చించి, రచయిత తన ఉద్దేశ్యాన్ని అర్థంచేసుకుని ఆయా పాత్రలకు, సన్నివేశాలకు జీవం పోసేందుకు కృషిచేస్తారు. అందుకు గానూ కళాకారుల కట్టుబొట్లను గురించి మేకప్, కాస్ట్యూమ్ విభాగపు పెద్దలతోనూ చర్చించి సమకూర్చు కోవడం జరుగుతుంది. తాము తీసేది జానపద పౌరాణిక చిత్రాలైతే ఆయా పాత్రలు హస్తభూషణాలయిన కత్తి,డాలు, త్రిశులం, చక్రం ఇలా పాత్ర స్వరూపరీత్యా డిజైన్‌చేసుకుని సమకూర్చుకుంటారు.

బజ్జెట్ వేయడం అంటే? :

సాధారణంగా ఒక దర్శకుడికి ఛాన్సిచ్చే నిర్మాత "ఈ చిత్రం ఎంతలో పూర్తిచేస్తావో బజ్జెట్ ఇవ్వు" అని అడగడం అత్యంత సహజం! ఆ బజ్జెట్‌ను దర్శకుడు తన సహాయకులతో మరియు ప్రొడక్షన్ మేనేజర్ సమక్షంలో వారి వారి అంచనాల మేరకు ఎవరెవరికి ఎంతవుతుంది..? అనగా ఏఏ కళాకారుడికి ఎంత రెమ్యునరేషన్, ఫలానా వ్యక్తికి ఎంత ఇవ్వాలి..వారి అసిస్టెంట్‌ల బత్తాలు, వారి వారి కారుడ్రైవర్స్ బేటాలు ఇలా అన్నింటికీ ఇంతింత అవుతుందని చాకలిపద్దు వేసినంత స్పష్టంగా రాసుకుని నిర్మాతకు చూపించడం, దర్శకుడు వేసిన బజ్జెట్‌కు ఒక నాలగో వంతు ఖర్చు పెరిగే అవకాశముందని నిర్మాత మనసులో ఒక అంచనాకు వచ్చి, తను తీయగలను, తిరిగి ఆడబ్బును ప్రేక్షకుల టిక్కెట్లరూపంలో తెప్పించు కోగలననే నమ్మకంతో చిత్ర నిర్మాణానికి శ్రీకారం చుడతాడు.

ముహూర్తం :

సినిమా నిర్మాణమనగానే ఓపినింగ్ రోజున కొబ్బరి కాయ, పూర్తయిన రోజున గుమ్మడి కాయ కొట్టడం అనే ఆనవాయితీ అనాదిగా వస్తున్నది. ఐతే ఇది ఆ చిత్రంపై అటు ప్రేక్షకులలోనూ ఇటు కొనుగోలు చేసే డిస్ట్రి బ్యూటర్లకు, ఎగ్జిబిటర్లకు చేరువ చేసేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

షెడ్యూల్ :

ఫలానా సినిమా తొలిషెడ్యూల్ పూర్తయింది.. లేదా రెండో షెడ్యూల్.. మూడో షెడ్యూల్ ఇంకా సింగిల్ షెడ్యూల్‌తో సినిమా ఫినిష్" ఇలాంటి స్టేట్‌మెంట్స్ రకరకాల పత్రికలలోనూ, డిజిటల్ మాధ్యమాలతోనూ మనవరకూ చేరుతుంటాయి. షెడ్యూలంటే ఆ చిత్రం ఒక లొకేషన్ పరంగా కానీ, లేదా వ్యక్తిలేదా ప్రాపర్టీ పరంగా ఇలా ఏవిధమైన ప్రధాన విషయం లేదా భూమిక చుట్టూ షూటింగ్ చేయబోయే రోజులూ, వ్యక్తులు, డబ్బు, వనరులు ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని చిత్రీకరణకు సిద్ధ మవ్వడమే షెడ్యూల్ ప్లానింగ్ అనిచెప్పవచ్చు.

ఉదాహరణకు ఒక సినిమాలో ఏనుగు ప్రధానపాత్ర అయితే ఏనుగు ఉన్న రోజులు, దాని కాంబినేషన్లో వచ్చే ఇతర పాత్రలు, సన్నివేశాలూ ప్లాన్‌చేసి అవన్నీ ఒకే సారి చిత్రీకరించడం.

అలాగే డ్రోన్ కేమరా సాయంతో తీయాలనుకున్న షాట్స్ అన్నీ ప్లాన్‌చేసుకుని వాటినికూడా పైవిధంగానే షూట్ చేయడం జరుగుతుంది. ఇంకా చెప్పవలసి వస్తే ట్రయినో, హెలీకాప్టర్ ఉంటే వాటికి చాలా ఎక్సెన్సివ్ కాబట్టి ఆయా స్పెషల్ ప్రాపర్టీతో వచ్చే సన్నివేశాలన్నింటినీ చిత్రీకరించడం అన్నమాట.

అలాగే ఊటీ, లేదా ఫారెన్ వెళ్ళేటప్పుడు ఆయా లొకేషన్స్‌లో పాటలెన్ని, ఫారాటాలెన్ని అనేది ప్లాన్ చేసుకుని చిత్రీకరించడం జరుగుతుంది.మొత్తం మీద ఈ తంతునంతటినీ ప్లానింగ్‌ని ప్రీప్రొడక్షన్స్ అని, చిత్రీకరణ సమయంలో అండర్ ప్రొడక్షన్ అనీ, చిత్రీకరించిన తరువాత పోస్ట్‌ప్రొడక్షన్ అనీ అంటుంటారు.

ప్రీప్రొడక్షన్స్-పోస్ట్ ప్రొడక్షన్ :

ఇంతకు ముందుగా చెప్పుకున్నట్లుగానే ఒక సినిమా కాగితం రూపంలో ఉన్నప్పుడు ప్రీ ప్రొడక్షన్ అనీ, లొకేషన్‌లో చిత్రీకరించే దశలో ఉండకా అండర్ ప్రొడక్షన్ అనీ, చిత్రీకరణ పూర్తయ్యాక పోస్ట్‌ప్రొడక్షన్ దశకు వచ్చిందని అంటుంటారు.

ప్రీప్రొడక్షన్ సమయంలో రచయిత తను అనుకున్న ప్లాట్‌ను విస్తృతపరిచి దానిని ఏకవాక్యనిర్మాణం (వన్‌లైన్ ఆర్డర్)చేసుకుని దానిని విస్తృతపరుచుకుని (సినాప్సస్ రాసుకుని), ఆతరువాత వాటికి తెరానువాదం, మాటలు సమకూర్చి సంపూర్ణమైన సినిమా స్క్రిప్ట్ సిద్ధంచేసి దర్శక నిర్మాతల చేతిలో పెట్టడం జరుగుతుంది. ఆ స్క్రిప్ట్‌ను షూటింగ్‌స్పాట్‌కు తీసుకుపోయేందుకు చేసే కృషి కూడా ప్రీ ప్రొడక్షన్ కిందకే వస్తుంది. అలాగే పాటలను రికార్డింగ్ చేసుకోవడం కూడా ప్రీప్రొడక్షన్‌లోనే జరుగుతుంది సాధారణంగా. ఇంకా ప్రీప్రొడక్షన్‌లోభాగంగా ఆయా సాంకేతికి నిపుణులను, కళాకారులను బుక్ చేసుకుని ముహూర్తం నిర్ణయించుకుంటే షూటింగ్‌కు సిద్ధమయినట్టే లెక్క!

ఇక షూటింగ్ ట్రాక్ ఎక్కాక దానిని దర్శకుడు తన సృజనతో చక్కని ప్లానింగ్‌తో పూర్తిచేసి పోస్ట్‌ప్రొడక్షన్ పట్టాలెక్కిస్తాడు.పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఎడిటింగ్, డబ్బింగ్, ట్రిమ్మింగ్, ఎఫెక్ట్స్, రీరికార్డింగ్, కలర్ కరెక్షన్ ఇలాంటి ప్రక్రియలన్నీ పూర్తిచేసుకుని ఫస్ట్‌కాపీ సిద్ధమవుతుంది.

ఎడిటింగ్ :

సినిమా నిర్మాణంలో ఎడిటింగ్ పాత్ర కూడా చాలా ప్రాముఖ్యమైనది. ఆయా సన్నివేశాల చిత్రీకరణలో ఎన్ని షాట్స్‌లో ఏ టెక్ ఓకే చేసారన్న జడ్జిమెంట్‌తో ఆయా ముక్కలన్నీ అతికి, సన్నివేశాన్ని రక్తికట్టించే విధమైన సాంకేతిక పరిజ్ఞానమే ఎడిటింగ్!

డబ్బింగ్ :

షూటింగ్ సమయంలో రికార్డయిన ధ్వని అంత స్పష్టత లేనివిధంగా ఉన్నా శ్రావ్యంగా ఉండక డిస్టబెన్స్‌గా ఉండే శ్రవ్యఅసౌకర్యాన్ని సవ్యపరుచుకునే ప్రక్రియే డబ్బింగ్!

ట్రిమ్మింగ్ :

ఒకసారి ఎడిటింగ్ టేబుల్ నుండి డబ్బింగ్‌రూమ్‌కు వెళ్ళి అది పూర్తయ్యాక మళ్ళీ ఎడిటింగ్ రూమ్‌లో అవసర ఫ్రెమ్‌లను తొలిగించడం లేదా అవసర ఫ్రెమ్‌లను జత పరచడమే ఇక్కడ ట్రిమ్మింగ్ అని చెప్పుకోవాలి.

సౌండ్ఎఫెక్ట్స్ :

ఆయా సన్నివేశాలలో వచ్చే నేపధ్య ధ్వనులను రికార్డింగు థియేటర్‌లో ముద్రించే పద్ధతి. ఉదాహరణకు వర్షం పడడం, చేటతో బియ్యం చెరగడం, బైక్ స్టాండ్ వేయడం, సైకిల్ చైన్ లాగే టప్పుడు వచ్చే సౌండ్ ఇలాంటి వన్నీ సౌండ్ ఎఫెక్ట్‌లలోనికి వస్తాయి.

రీరికార్డింగ్ :

చలనచిత్ర నిర్మాణంలో నేపథ్య సంగీతం నేడు బ్యాక్ గ్రౌండ్‌స్కోర్‌గా అన్నిభాషల్లో పాపులరయిన ఈ ప్రక్రియ సినిమా విజయానికి చాలా దోహదపడుతుంది. ఇటీవల విడుదలయిన అఖండ అనే చిత్రం అమెరికాలో దాని రీరికార్డింగ్ పనితనానికి థియేటర్లలో షార్ట్‌షర్కూట్ అయినట్టు అలాగే ఆయా థియేటర్ల ముందు ఈ చిత్రం లోని రీరికార్డింగ్ వల్ల చాలా సౌండ్‌బాక్స్‌లు డామేజయ్యా యని పెట్టడం విశేషం! చిత్ర విజయానికి రీరికార్డింగ్ కూడా నేడు చాలా వరకూ కారకం అవుతోంది. ఈ రీరికార్డింగ్ కోసం ఆయా దర్శకనిర్మాతలు, ఆ సంగీత దర్శకుడు కృషిచేస్తారో పై సంఘటన వల్ల అర్ధమవుతుంది.

సెన్సార్ :

పోస్ట్ ప్రొడక్షన్ పనులన్నీ అయిపోయాక వచ్చిన

ఫస్ట్‌కాపీని దర్శకనిర్మాతాదులు చూసుకుని, దానిని సంతృప్తిగా వచ్చిందనే అభిప్రాయానికి వచ్చాక విడుదలకు సిద్ధం చేసే ప్రక్రియలో తొలి అడుగు సెన్సార్ చేయించడం . ఈ సెన్సార్‌చేయించడానికి ప్రొడ్యూసర్స్ ఛాంబర్‌నుంచి టైటిల్ మరియు పబ్లిసిటీ క్లియరెన్స్ (పోస్టర్స్ డిజైన్స్) తీసుకుని, చిత్రనిడివి,

చిత్రం యొక్క స్క్రిప్ట్, లెంగ్త్, ఎక్కడెక్కడ ఏఏ ప్రక్రియలు చేసారన్న ధృవీకరణ పత్రాలతో మరియు పూర్తి చిత్రాన్ని సెన్సార్ వారికి ఎక్కడ ఏ పద్ధతిలో చూపిస్తున్నారో తెలియజేసి వాటి వాటిని హార్డ్‌డిస్క్‌ల రూపం లోనో లేదా ఫార్మెట్‌ల రూపంలోనో అందించి ఏప్లాట్‌ఫామ్‌మీద వాటిని చూపిస్తున్నారో తెలియజేస్తారు. ఇవన్నీ నిర్మాత తన సహాయకుడితో చేయించుకుంటారు. ఆ సహాయకుడిని సెన్సార్‌పన్లు చేసే మేనేజర్ అంటారు. వీటికయ్యే ఖర్చులు, డి.డిలు అన్నీ నిర్మాతే పెట్టుకుని సెన్సార్ ఆఫీసర్ ఆమోదముద్ర కోసం అనగా సన్సార్ సర్టిఫికేట్ కోసం ఎదురుచూస్తారు.

విడుదల :

సెన్సార్ వారిచే ఆమోదముద్రపొందిన ఆ సర్టిఫికేట్ కాపీని చలనచిత్రం ముందు పొందుపరిచి, ప్రస్తుతం ఉన్న యు.ఎఫ్.ఓ, క్యూబ్., పిఎక్స్‌డీ., సెరిసెరా ఇలా రకరకాల ఫార్మెట్స్ రూపంలో చిత్రాన్ని థియేటర్లలో ప్రదర్శనకు సిద్ధం చేసి ప్రేక్షకుల తీర్పుకోసం పరీక్షరాసిన విద్యార్థుల్లా పనిచేసినసాంకేతిక నిపుణులు నటించిన నటీనటులు,పెట్టుబడి పెట్టిన నిర్మాత అంతా ఆశగా ఎదురు చూస్తారు!

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 5(2), May 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

'అంతటి నరసింహం' అభ్యుదయ శంఖారావం 'చీకట్లో కాంతిరేఖలు, మండే చంద్రుడు'

– డా॥. ఎం. హరికృష్ణ
అసిస్టెంట్ ప్రొఫెసర్, ద్రావిడ విశ్వవిద్యాలయం,
కుప్పం.

– బయ్యం మల్లీశ్వరి
తెలుగు పరిశోధక విద్యార్థిని,
ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

'ఆదర్శ సమాజం' అంటే ఏమిటి? దీనిని నిర్వ చించడం ఎలా! సామాన్యుల నుంచీ మేధావుల వరకూ మనసుల్లో నిరంతరం మెదిలే ప్రశ్నే ఇది. దీనికి ఒక్కొక్కరి వద్దా ఒక్కో సమాధానం వుంటుంది. కాలమాన, ప్రాంత, భౌగోళిక, ఆర్థిక పరిస్థితులను బట్టి ఆదర్శ సమాజాన్ని నిర్ణయించగలుగుతాం.

పౌరులు పూర్తి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలతో జీవించడమే ఆదర్శసమాజపు ప్రధానసూత్రమని అంటారు ప్లేటో. అయితే ఈ స్వేచ్ఛకు ఆయన పరిమితి విధించారు. మరో పౌరుడి స్వేచ్ఛ మొదలయ్యేచోట ఈ స్వేచ్ఛ ముగుస్తుం దంటారాయన. అంటే ఎదుటివారికి ఇబ్బంది కలిగించ నంత వరకూ వ్యక్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో జీవించడమే ఆదర్శ సమాజం అనిపించుకుంటుందని అంటారు ప్లేటో. దీనితోపాటు ''తెలివైనవారి పాలనలో వుండడమే ఆదర్శ సమాజం'' అనికూడా అంటారు ప్లేటో.

అయితే ప్లేటోతో అరిస్టాటిల్ విభేదించారు. 'ఆదర్శ సమాజం అంటే సరైన ప్రభుత్వాన్ని ఎన్నుకుని, దానికి అనుగుణంగా జీవించే సమాజం' అని ఆయన వ్యాఖ్యానించారు.

సామ్యవాదానికి పితామహులైన కార్ల్‌మార్క్స్, ఏంగెల్స్, లెనిన్ వంటివారు ఆదర్శ అన్నపదాన్ని ఉపయోగించలేదు కానీ, అందరికీ సమానావకాశాలు వుండి, హెచ్చుతగ్గులు లేకుండా సహజీవనం చేసే సమాజాన్ని వారు సృష్టించారు.

ఇవన్నీ ఇలా వుంటే అసలు ఆదర్శ సమాజం అంటే ఏమిటి?

సమాజంలో వున్న అందరూ కుల,మత, ప్రాంత, ధనిక, పేదవంటి భేదాలు లేకుండా జీవించేదే సక్రమ మైన, ఆదర్శవంతమైన సమాజం.

అభివృద్ధి చెందుతున్న దేశమైన భారతదేశంలో ఇలాంటి తేడాలు ఎక్కువ. దీనితోపాటు మనదేశ ప్రగతికి ప్రధానమైన అవరోధం అంటరానితనం. వేల సంవత్సరాల నుంచీ ఈ రుగ్మత సమాజంలో నరనరానా జీర్ణించుకు పోయివుంది. ఇలాంటి వ్యత్యాసాలను పూర్తిగా తొలగించ నంత వరకూ భారతీయ సమాజంలో పురోగతిని సాధించడం అసాధ్యం. ఈ విషయాన్నే ప్రముఖ అభ్యుదయ రచయిత డాక్టర్ అంతటి నరసింహం తన రచనల్లో ప్రతిబింబించారు.

సామాజిక రుగ్మతలైన అంటరానితనం నిర్మూలనకు ఆయన తన రచనలద్వారా ఎంతో కృషి చేశారు. దీనితో పాటు నిరక్షరాస్యత నిర్మూలన, మద్యపాన నిషేధం, మహిళా సాధికారత తదితర అనేక అంశాలపై ఆయన నవలలు రాశారు. కులమత భేదాలు లేని ఆదర్శ వివాహాల ద్వారానే సమసమాజ స్థాపన సాధ్యమవు తుందని ఆయన బలంగా విశ్వసించారు. దీని గురించే తన రచనల్లో పదేపదే ప్రస్తావించారు. తాను స్వయంగా దీనినే ఆచరించారు కూడా.

కడప జిల్లాలోని రైల్వేకోడూరు సమీపంలోని

వెంకట్రాజుపల్లెలో జన్మించిన అంతటి నరసింహం అనేక అభ్యుదయ రచనలు చేశారు. వాటిలో ప్రధానమైనవి 'చీకట్లో కాంతిరేఖలు, దాని కొనసాగింపు నవల అయిన 'మండే చంద్రుడు.'

'చీకట్లో కాంతిరేఖలు' ఒక దళిత బాలుడి జీవిత చిత్రణ. ఈ నవల అంతా ఒక సానుకూల దృక్పథంతో సాగుతుంది. 1982లో దీనిని నవలగా ప్రచురించగా అంతకుముందే ఈ నవల 'ఆంధ్రభూమి' దినపత్రిక ఆదివారం అనుబంధంలో సీరియల్‌గా వచ్చింది.

బహుజనుడు, ఒక గొడకులన్ధడైన అంతటి నరసింహం రాసిన 'చీకట్లో కాంతిరేఖలు' నవలకు అటు దళిత సాహిత్య చరిత్రలోనూ, ఇటు విమర్శలోనూ పెద్దగా చోటు దక్కలేదు. ఇప్పటికైనా ఈ నవలను పునర్ముద్రించి దీనిలోని విషయాలను దళితులు, బహుజనులు అందరూ పట్టించుకోవలసిన అవసరం వుంది. అంబేద్కర్ భావజాలం ఇంత విస్తృతి చెందిన తర్వాత కూడా అంతటి నరసింహంను విస్మరించడం అన్యాయం."3 అంటారు సంగిశెట్టి శ్రీనివాస్.

నవలలోకి వస్తే గుంటూరు పక్కనేవున్న ఒక పల్లెకు చెందిన కాంతారావు దళిత బాలుడు. వివక్షను అనుభవించినవాడు. దళితులు చదువుద్వారానే అభ్యున్నతి సాధించగలరని బలంగా నమ్మే వ్యక్తి.

పేదరికం, అవిద్య, అంటరానితనం అంతా తమ పూర్వజన్మ కర్మమేనని నమ్మే సమాజంలో పుట్టిన కాంతారావుకు ఇది కర్మ కాదని, సమాజం చేసిన కుట్రని మొదట తెలిపినవాడు మాలదాసరి దాసుపంతులు. కమ్యూనిస్టు అయిన పంతులు కాంతారావుకు, ఇతర దళిత పిల్లలకు చదువు చెప్పేవాడు. ఈ సమయంలోనే ఆయన వారికి సమసమాజం అంటే ఏమిటో ఉద్బోధించాడు. ఈ బోధన కాంతారావు మనసులో నాటుకుంది. జీవితాంతం కొనసాగింది.

ఆ కాలంలో భూస్వాములు దళితుల పట్ల దౌర్జన్య పూరితంగా వ్యవహరించేవారు. దళిత మహిళల పట్ల అసభ్య ప్రవర్తనను కనబరిచేవారు. ఇవన్నీ కూడా ఆ పిల్లల మనసులను బాధించేవి. తమవారిపట్ల భూస్వాముల తీరు వారిని కలవరపరిచేది.

కాంతారావు, అతని సహచరులు సోమన్న, వెంకన్న పైచదువులకు (అంటే ఏ డిగ్రీనో, పీజీనో కాదు కేవలం హైస్కూలు చదువు) గుంటూరు హైస్కూల్లో చేరారు. ఆ చదువు ఖర్చును భరించడమే వారి తల్లిదండ్రులకు తలకు మించిన భారమైంది. కాంతారావు తండ్రికి ఓ అరెకరా భూమి వుంది. అందులో పండించిన కూర గాయలను గుంటూరులో అమ్ముతాడు. కాబట్టి అతనికి పరిస్థితులు తెలుసు. అందుకే అతను కష్టమైనా తన కొడుకును పైచదువులు చదివించడానికి సిద్ధమయ్యాడు. కానీ మిగిలిన వారి పరిస్థితి మాత్రం మరింత కష్టమైంది.

అక్కడ క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా గాంధీజీ అరెస్టుకు నిరసనగా రైలు వంతెన తగులబెట్టడానికి వెళ్లిన ఈ ముగ్గురుపిల్లలను పోలీసులు తరిమారు. వారిని కాపాడి అక్కున చేర్చుకుంది పోలీసు ఇన్స్‌పెక్టర్ భార్య రాణీబెసెంటు. కాంతారావుకు ఆమె మరో తల్లి అయింది. ఆమె, ఆమె కొడుకు శ్రీను అనుక్షణం కాంతారావు వెన్నంటే వుండేవారు. అభ్యుదయవాది అయిన బెసెంటు పరిచయం కాంతారావును మానసిక వికాసంలో మరో మెట్టు పైకి తీసుకెళ్లింది.

తనతోటి దళితుల అభ్యున్నతికోసం తన పేటలో కాంతారావు రాత్రిబడిని ప్రారంభించాడు. పెద్దచదువులు చదివే స్తోమతలేని నాగమణి, సోమన్న, వెంకన్నలాంటి వారికి రాత్రిబడి ఓ వరంగా మారింది. పై చదువులు చదువుకోవడానికి ఈ బడి దోహదం చేసింది. మాల అయిన కాంతారావులాగానే, మాదిగకులం నుంచీ వచ్చిన నాగమణి కూడా పట్టుదల కలిగిన మనిషి. ఆమె ఈ రాత్రిబడి ద్వారా చదువుకుని తన జాతిని సంరక్షించాలని నడుం బిగించింది.

రెండవ ప్రపంచ యుద్ధం మొదలయ్యాక కమ్యూనిస్టు

పార్టీ మీద నిషేధాన్ని తొలగించడంతో దాసుపంతులు విడుదలై మళ్లీ వూరికి చేరుకున్నాడు.

ఇదే సమయంలో రాణిబెసెంటు భర్తకు వేలూరు ట్రాన్స్‌ఫర్ అయింది. వారి స్థానంలో వచ్చిన సుందర రామయ్య, సుందరమ్మ, వారి బిడ్డ, కాంతారావు సహాధ్యాయని కళ్యాణిల సాంగత్యం లభించింది.

తెలంగాణ విముక్తి ఉద్యమంలో పాల్గొనడానికి దాసు పంతులుతో కలిసి అక్కడి నక్సలైట్లతో కలిసి పనిచేసిన కాంతారావు రజాకార్ల బారినుంచి దొర కూతురైన శశిని కాపాడి తీసుకొచ్చి సుందరమ్మ దంపతులకు అప్ప జెప్పాడు. వారు ఆమెను కన్నకూతురికంటే ప్రేమతో చూసుకున్నారు. అందరూ పైచదువులకు వచ్చారు. శశి తనను కాపాడిన కాంతారావు మీద మక్కువ పెంచు కుంది. కానీ కాంతారావు ఆమెను నిరాకరించాడు. తాను స్థిరపడేవరకూ ఈ విషయం గురించి ఆలోచించ బోనన్నాడు.

శశిని పై చదువులకోసం అమెరికాకు పంపాడు. శశి నాగమణిని కూడా తనతో పాటు తీసుకెళ్లింది. కాంతారావు కలెక్టరయ్యాడు. శ్రీనివాస్ డాక్టరయ్యాడు. బెసెంటు దంపతులు, సుందరమ్మ దంపతులతో పాటు వారి క్షేమాన్ని కాంక్షించే అందరికీ ఈ పరిణామం అంతులేని ఆనందాన్ని కలిగించింది.

ఇదీ నవల సంక్షిప్త కథ. కానీ నవలలో అంతటి అనేక విషయాలను చర్చించారు. దళితవాడల్లో నెలకొన్న దారిద్ర్య స్థితితో పాటు స్వాతంత్ర్యం ముందు, ఆ తర్వాతి పరిణామాలు, స్వాతంత్ర్యం వచ్చిన అతి కొద్దికాలంలోనే దేశంలో నెలకొన్న విపరిణామాలు, దేశ విభజన, దాని పరిణామాలు, గాంధీజీ మానసికక్షోభ, ఆయన హత్య, తెలంగాణలో నెలకొన్న అత్యంత దారుణ పరిస్థితులను గురించి ఆయన నవలలో కూలంకషంగా చర్చించారు.

"ఎటుచూసినా చెత్తా చెదారమూ, మురికీ దుర్గం ధమూ, కోళ్లూ, పందులూ, కుక్కలూ తాండవిస్తున్న ఆ సమాజ వాతావరణంలో పుట్టినవాళ్లు గొప్పవారవుతారనీ, కావాలనీ యెవరికుంటుంది?" అంటారు ఆయన దళిత వాడలను గురించి వివరిస్తూ.

"నిజాం పరిపాలనలో తెలంగాణా అణగారిపోతున్నది. దారిద్ర్యం అంటే మనకు తెలుసు. దాని బీభత్సరూపాన్ని చూడాలంటే తెలంగాణాకు పోవాలి"5 అంటాడు దాసు పంతులు కాంతారావుతో.

"స్వరాజ్యం వచ్చి దశాబ్దం దాటినా సమాజం మారుతున్నట్లులేదని కాంతారావు హృదయం కృంగి పోయింది. నల్లదొరల పాలనలో కులస్వార్థం ప్రబలి ప్రజాస్వామ్యం కులస్వామ్యంగా, ధనస్వామ్యంగా మారిందే అని హృదయం వేదనా పూర్ణమయింది. ఈ కులవ్యవస్థ పాత కుబుసాన్ని వదిలి కొత్తరూపాన్ని ధరిస్తున్నట్లుగా కనిపిస్తున్నది."

అని స్వరాజ్య సాధన తర్వాత నెలకొన్న దుర్భర పరిస్థితులను గురించి వివరిస్తారు అంతటి. 'చీకట్లో కాంతిరేఖలు' ఒక నవలలాగా మనకు అనిపించదు. ఇది సమాజాన్ని మేల్కొలిపే ఒక భేరీ నినాదంలా మనకు కనిపిస్తుంది.

అయితే మనకు అనిపించినట్లుగా ఈ నవల అంతటికి అంత సంతృప్తినిచ్చినట్లుగా అనిపించదు. ఈ లోటును పూరించుకోవడానికి ఆయన దీనికి కొనసాగింపుగా 'మండే చంద్రుడు' నవలను రాశారు.

'మండే చంద్రుడు'లో ఐఏఎస్ అధికారిగా రిక్రూటైన కాంతారావు ప్రిన్సిపల్ సెక్రటరీగా రిటైరయ్యాడు. ఆయన తన భార్య శశితో కలిసి హైదరాబాదులో మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడు. వారి బిడ్డ సుషమ. రాణీబెసెంటు కొడుకు శ్రీనివాస శాస్త్రి నాగమణిని వివాహం చేసుకున్నాడు. వారి బిడ్డ చంద్రకాంత. చంద్రకాంతకు, సుషమకు వివాహం అయింది. వారి ఏకైక పుత్రిక లలితా చంద్రావతి.

వీరిలాగే ఉద్యమనేత, కాంతారావు సహచరుడు, సమకాలీనుడు కవిగారు. ఆయన మనవడు ఆదిత్య,

లలితా చంద్రావతి నవలలో నాయికా నాయకులు. తాత గుణాలు పుణికిపుచ్చుకున్న యువతి లలితా చంద్రావతి. ఆమె ఐఏఎస్ కావడమే కాదు రాజకీయాల్లో కూడా ప్రవేశించింది. తన సహాధ్యాయి, తనలాంటి అభ్యుదయ భావాలే కలిగిన ఆదిత్యను జీవిత సహచరుడుగా ఎన్నుకుంది. రాజకీయాల్లో ప్రవేశించి తాత సాధించలేని అభ్యుదయాన్ని సాధించింది. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి దేశాన్ని కొత్త బాటలో నడిపించింది. ఇదే నవల సంక్షిప్త కథ.

చీకట్లో కాంతిరేఖలు అంత విస్తృతంగా కాకపోయినా ఈ నవలలో కూడా అంతటి అనేక విషయాలను చర్చించారు.

సీనియర్ ఐఏఎస్ అధికారి అయిన కాంతారావు తన పుట్టినపేటను దిద్దుకోలేకపోవడం గగుర్పాటును కలిగిస్తుంది. కాంతారావు సహచరులైన సోమన్న, వెంకన్న, వారి బిడ్డలు ఇంకా దారిద్ర్యరేఖకు దిగువనే వుండడం ఆశ్చర్య పరుస్తుంది. అయితే ఇది వ్యవస్థలో లోపాలను ఎత్తిచూపడంగా మనం భావించవచ్చు. కాంతారావు పెద్ద స్థాయిలో వున్నా సరే రాజకీయ నాయకుల కింద పనిచేయాల్సి రావడం, స్వతంత్ర నిర్ణయాలు తీసుకోలేక పోవడం దీనికి కారణంగా మనకు అనిపిస్తుంది. అందుకే చంద్రిక రాజకీయ నేతగా మారి, దేశస్వరూపాన్ని సమూలంగా మార్చే నిర్ణయాలు తీసుకున్నట్లు ఈ నవలలో అంతటి చూపించారని భావించవచ్చు.

"గ్రామంలో పెద్ద మార్పు కనబడలేదు. అవే కొట్టాలు. అవిగూడా శిథిలరూపంలో వున్నాయి. మనుషులు బక్కచిక్కి వున్నారు. ఇటీవల సారా నిషేధం జరిగినా సారా వాడకం తగ్గలేదు. హరిజనులకు హాస్టళ్లుపెట్టినా, ఎన్నెన్నో సహకార కార్యక్రమాలు జరిగినా వాళ్లజీవితం ఎక్కడి గొంగడి అక్కడే అన్నట్లుగా వుంది."

"చంద్రిక ప్రభుత్వం తీసుకున్న సంస్కరణల వల్ల ప్రజల్లో ఇపుడు నిరుద్యోగం లేదు. దారిద్ర్యం లేదు. ఎలిమెంటరీ విద్యావిధానం వల్ల కులం దాదాపు నశించింది. మరొక అయిదేళ్లు ఇదే విధంగా ప్రభుత్వం సాగితే కులాలు, రిజర్వేషన్లు మాయమైపోతాయి. దేవాలయ ఆదాయంలో అత్యధిక భాగం విద్యావ్యాప్తికి ఖర్చు అవుతున్నది." అంటారు అంతటి.

గుడి అవసరం కన్నా బడి అవసరం సమాజానికి చాలా వుందంటారు. ప్రభుత్వ పాలన ఎలా వుండాలో, దేశప్రగతి కోసం ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ఎంత కఠినంగా వుండాలో ఈ నవలలో వివరిస్తారు అంతటి. రోగం తగ్గడానికి చేదుమాత్ర వేసుకోక తప్పదన్న వాస్తవాన్ని తెలుపుతారాయన. ఇపుడు తీసుకునే కఠిన నిర్ణయాలు భవిష్యత్ తరాలకు బంగారు జీవితాన్ని అందజేస్తుందని నమ్మే అంతటి తన భావాలను ఈ రెండు నవలలో పొందుపరిచారు.

నిజానికి నేటి ప్రభుత్వాలు కళ్లు తెరిచి ఈ రకమైన విధానాలను పాటిస్తే రేపటి బాల్యం బంగారుమయం అవుతుందన్నది ఈ నవలలు చదివిన ఎవరికైనా అర్థం అయ్యే విషయం. ఇప్పటికైనా ఈ నవలలను పునర్ముద్రించి వీటిలోని అంశాలను విస్తృతంగా ప్రచారం చేయవలసిన అవసరం ఎంతైనా వుంది.

ఆధార గ్రంథాలు :

1. బ్రెయిన్ ఓవర్‌ల్యాండ్, సిటిజన్ ఆఫ్ ద వరల్డ్, వాట్ వాజ్ ప్లేటోన్ ఐడియల్ సొసైటీ? హౌ డిఫరెండట్ ఈజ్ టుడేస్ సొసైటీ, కోరా.కామ్
2. గూగుల్ వికీపీడియా
3. తంగేడు, తెలంగాణ జాగృతి, తెలుగు సాహిత్య పక్షపత్రిక, 24 మార్చి, 2021, పుట, 7

4. చీకట్లో కాంతిరేఖలు నవల- 1996, సమతా సాహితి పబ్లిషర్, 4, సంతోష్ అపార్ట్‌మెంట్స్, సంతోష్ నగర్ కాలనీ, మెహదీపట్నం, హైదరాబాదు. పుట 19

5. చీకట్లో కాంతిరేఖలు నవల- 1996, పుట 63

6. చీకట్లో కాంతిరేఖలు నవల- 1996, పుట 312

7. మండేచంద్రుడు నవల- 1996, సమతా సాహితి పబ్లిషర్, 4, సంతోష్ డీలక్స్ అపార్ట్‌మెంట్స్, సంతోష్ నగర్ కాలనీ, మెహదీపట్నం, హైదరాబాదు. పుట 68

8. మండేచంద్రుడు నవల- 1996, పుట 68.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 5(2), May 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

చాటు కవిత్వం – ఆత్మాశ్రయత్వం

– డా॥. డి. ఉదయకుమారి, అసోసియేట్ ప్రొఫెసర్ - కం డిప్యూటీ డైరెక్టర్, ప్రచురణల కేంద్రం,
ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

చాటు కవిత్వం ప్రాచీన కాలం నుంచి వ్యాప్తిలో ఉన్నదే. కొన్ని కొన్ని ప్రత్యేక సందర్భాల్లో రాజులపైన్నో, సంస్థానాపైన్నో, ఒక సామ్రాజ్యం మీదనో, ఒక వ్యక్తిపైన్నో లేక అంశం మీదనో చెప్పిన పద్యాలే చాటువులుగా ప్రసిద్ధి పొందాయి. అటువంటి పద్యరచనే చాటు కవిత్వంగా రూపొందింది.

ఈ చాటు కవిత్వం దాదాపు ఆశు కవిత్వంలాంటిదే అయినా కవి పాండితీ ప్రకర్షల్నిప్రకటించుకొనేదిగా కాక కవి హృదయ తీవ్రతని, ఆవేశాన్ని, ఆత్మీయతని ప్రకటించుకోవటం కోసం వెలువడినట్లు తెలుస్తూంది. అందువల్ల తెలుగులో ఆశు కవిత్వం కంటే చాటు కవిత్వం ప్రత్యేకతతో ప్రచారం పొందింది.

ఆశు కవిత్వంలో ఎవరి కోరికమేరకో ఒక అంశంపై పద్యం చెప్పడం జరుగుతుంది. చాటు కవిత్వంలో అలాకాక కవి మానసికక్షేత్రం సంతోషానికో, సంక్షోభానికో, దు:ఖానికో గురైనప్పుడు ఆ భావాల్ని ప్రకటించటం కోసం పద్య రచన జరుగుతుంది. చాటు కవిత్వం అందువల్లే కవి హృదయ లోతుల్నుంచి భావాల్ని ప్రకటించేదిగా ఉంటుంది కాబట్టే కొంత ఆత్మాశ్రయత్వాన్ని కలిగివుంది. చాటు కవిత్వం చెప్పిన సుప్రసిద్ధ కవులు ఆత్మాశ్రయ ధోరణిని ఆశ్రయించే చాటు కవిత్వాన్ని చెప్పారు. వేములవాడ భీమకవి, శ్రీనాథుడు, పెద్దనాది కవులు కొన్ని చాటువుల్లో ఆత్మాశ్రయత్వం చోటుచేసుకొంది.

కాని మరికొన్ని రచనల్లోనూ, మరికొందరి కవుల చాటువుల్లోనూ ఆత్మాశ్రయత్వం కంటే వస్త్వాశ్రయత్వమే మిక్కుటంగా ఉంది. కేవలం కవి మనోభావాలు కాక రాజుల శౌర్య పరాక్రమాలో, వ్యక్తుల ఔన్నత్యాలో, సామ్రాజ్యా వైభవాలో, సంస్థానాల గొప్పదనాలో కొనియాడ వలసిన చాటువులు వస్త్వాశ్రయంగానే వెలిశాయి. కారణం ఆయా వ్యక్తులు, సామ్రాజ్యాలు, సంస్థానాలు ఈ చాటువుల్లో వస్తువులు కాబట్టి.

అలాకాక కవికి సన్నిహితుడైన రాజో, మంత్రో మరణించగా వారి ఎడబాటుకు బాధపడుతున్న కవి హృదయం నుంచి వెల్లుబికివచ్చిన చాటు పద్యాల్లో కవికి, ఎడబాసిన వ్యక్తికీ మధ్య ఉన్న సంబంధ బాంధవ్యాలతో పాటు సన్నిహితత్వం, ఆత్మీయత వ్యక్తమై ఆ వ్యక్తి తాలూకు స్మృతి వెల్లడి అవుతుంది. ఇటువంటి సందర్భాల్లో వెలువడిన కవిత్వం ఆత్మాశ్రయత్వంగా వెలసింది.

ప్రాచీన కవుల చాటువుల్లో శ్రీనాథుని చాటువులు, పెద్దన చాటుపద్యం ఎక్కువ ఆత్మాశ్రయతని కలిగి వున్నాయి. మిగిలిన వారి చాటువులన్నీ రాజుల పొగడ్త లకు, ఇతర కవులను తిట్టేందుకు ఉపయోగించడం మూలంగా వస్త్వాశ్రయత్వాన్నే కలిగివున్నాయి. తెనాలి రామకృష్ణుడు మొదలగువారి చాటువులు కూడా వస్త్వాశ్రయంగా, తిట్టు కవిత్వంలో చేరేవిగా ఉన్నాయి.

జీవితమంటే శృంగారమయమైందిగానూ, వైభవోపేతం గానూ గడపిన శ్రీనాథుడు చరమదశలో చెప్పిన పద్యాలు కవి దైన్యస్థితిని తెలిపేవిగా ఉంటూ ఆత్మాశ్రయత్వాన్ని కలిగివున్నాయి.

శ్రీనాథుడు చరమదశలో తన లేమికి బాధపడుతూ కుటుంబ భారాన్ని వహిస్తూ వ్యవసాయం ప్రారంభించాడు. అప్పుడాతనికి ఎదురు దెబ్బ తగిలింది. అట్టిస్థితిలో తనను పోషించిన రాజుల్ని తలచుకొంటూ తాను పొందిన గౌరవాల్నీ, సత్కారాల్నీ, వైభవాన్నీ తలచుకొని విలపిం

చటం ఆత్మాశ్రయత్వంతో కూడుకొని, స్మృతి కవితా లక్షణాల్ని కలిగి వుంది.

సీ॥ "కవిరాజు కంఠంబుగొగిలించెను గదా
పురవీధి నెదురెండ బొగడ దండ
ఆంధ్ర నైషధకర్త యంఘ్రి యుగ్మంబున
దగిలి యుండెను గదా నిగళ యుగము
వీరభద్రారెడ్డి విద్వాంసు ముంజేత
వియ్యమందెను గదా వెదుఱు గొడియ
సార్వభౌముని భుజస్తంభ మెక్కెను గదా
నగరి వాకిట నుండు నల్లగుండు

క్రిష్ణవేణమ్మ గొనిపోయె నింత ఫలము
బిలబిలాక్షులు దినిపోయే దిలలు పెసలు
బొడ్డ పల్లెను గొడ్డేఱి మోసపోతి
నెట్టు చెల్లింతు డంకంబు లేడు నూర్లు"

అన్న శ్రీనాథుని చాటువులో కవికి వాటిల్లిన దురవస్థ, దానికి కారణమూ చెప్పబడింది. ఇక్కడ కొంత కథన పద్ధతి ఉన్నా శ్రీనాథుడు చరమదశలో వుండే వేదనే ఇందులో చెప్పబడింది. అందువల్ల ఆత్మ వ్యక్తీకరణ ప్రాబల్యాన్ని సంతరించుకొన్న శ్రీనాథుని చాటుపద్యాల్లో ఆత్మాశ్రయత్వమే నిర్వహింపబడివుంది. ఆ శ్రీనాథుని అవసానదశ తెలుగు సాహితీ ప్రియులందరి గుండెల్ని కరిగించేదిగా ఉండి శ్రీనాథునిపై, అతని అవసానదశపై ఎనలేని సానుభూతిని ప్రకటించే విధంగా ఇక్కడ చాటు కవిత్వంలో ఆత్మాశ్రయత్వమే బలీయంగా ఉంది.

శ్రీనాథుని తరువాత ఇంతటి ఉత్తమమైన చాటువుల్ని ఆత్మాశ్రయంగా వెలిబుచ్చిన వాడు పెద్దన. పెద్దనకూడా శ్రీనాథుని వలెనే ఆత్మాశ్రయ పద్ధతిలో స్మృతి ప్రధానమైన చాటుపద్య రచన కావించినట్లు తెలుస్తూ వుంది.

ఆంధ్ర కవితా పితామహుడని కీర్తిని పొందిన పెద్దన కృష్ణరాయలు స్వర్గస్తుడైన తరువాత అతని నిర్యాణాన్ని గూర్చి ఒక శతకం రచించినాడని ప్రతీతి. అందులోనిది గానో లేక చాటువుగానో ప్రసిద్ధి పొందిన ఒక పద్యం మాత్రం ఆత్మాశ్రయ లక్షణాల్ని కలిగి వుంది.

సీ॥ "ఎదురైనచో దన మద కరీంద్రము నిల్చి
కేలూత యొసగి యెక్కించు కొనియె
గోకట గ్రామాద్యనేకా గ్రహారంబు
లడిగిన సీమలయందు నిచ్చె
మనుచరిత్రంబందు కొనువేళ బురమేగ
బల్లకి దనకేల బట్టి యెత్తె
బిదుడైన కవిగండపెండేరమున దొడిగె
'ఆంధ్ర కవితా పితామహ అల్లసాని
పెద్దన కవీంద్ర' యని నన్ను బిలుచునట్టి
కృష్ణరాయలతో దివికేగలేక
బ్రతికి యున్నాడ జీవచ్ఛవంబనగుచు"

అని చెప్పడం రాయలకు పెద్దనకు మధ్య ఉండే గౌరవభావాలతో పాటు సాన్నిహిత్యం, ప్రేమానురాగాలు వ్యక్తమై ఆత్మాశ్రయత్వాన్నే కలిగి వుంది.

చాటు కవిత్వం ఇలా కొన్ని ప్రత్యేక సందర్భాల్లో స్మృతి పూర్వకంగా వెలువడిన రచనల్లో ఆత్మాశ్రయత్వాన్నే కలిగివుంది. తీసుకొని తనవారుగా, తన వస్తువులుగా చేసుకొనే మనస్తత్వాన్ని కలిగిలేదు. వ్యక్తుల్ని, వస్తువుల్ని అసహ్యించుకొని వాటి వినాశనాన్ని కోరుకొనే మనస్తత్వం కలిగివుంది. అందువల్ల పరాశ్రయమైందిగా తిట్టు కవిత్వంగా వ్యాప్తిలో ఉంది.

ఇంత వరకు చర్చించిన కవితా ప్రక్రియల్లో పురాణ, ప్రబంధ వస్త్వాశ్రయాలుగా కనిపిస్తాయి. పద, శతక కవిత్వంలోనూ, చాటు కవిత్వంలోనూ కొంత కవి వ్యక్తిగత అంశాలకి, అభిప్రాయాలకి, బాధలకి ప్రాధాన్యముండి ఆత్మాశ్రయంగా కొనసాగాయి.

ఆత్మాశ్రయత్వాన్ని ప్రతిబంబింస్తూన్న ఈ కవితా ప్రక్రియ లన్నింటిలోనూ భక్తే అధికంగా ఆత్మాశ్రయంగా వెలువడింది. భగవంతునికి భక్తునికి మధ్యవున్న వ్యక్తిగత సంబంధమే ఇందుకు కారణం. ప్రాచీన కవిత్వంలో పేర్కోబడ్డ ప్రణయం అంతా కవులకు సంబంధించిన ప్రణయం కాదు. రాజులు, ప్రభువులు, పాలకుల

అభిరుచుల కనుగుణంగా చెప్పటం వల్ల పరాశ్రయమైన శృంగార ఇతివృత్తాలు ప్రాచీన కవిత్వంలో దర్శన మిస్తున్నాయి. ప్రకృతి కూడా ప్రాచీన కవుల స్వానుభవా లతో కాక ప్రాచీన సంస్కృత సంప్రదాయానుసారం స్వీకరించి కావ్యగతం చేయటంవల్ల వర్ణనా ప్రాబల్యాన్ని కలిగి వస్త్వాశ్రయంగానే కొనసాగింది. ప్రాచీన కవితా ప్రక్రియల్లో అక్కడక్కడా రేఖామాత్రంగా వెలుగొందు తూండిన ఆత్మాశ్రయత్వం పాశ్చాత్య కవితా సంప్ర దాయంలో బలీయమైందిగా రూపొంది నవ్యకవిత్వానికి ఒక విశేషతని చేకూర్చుకొంది.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 5(2), May 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జాషువా కలం నుంచి జాలువారిన రచన కొడుకు

– డా॥ గెంజి అరుణ, అసోసియేట్ ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ ఆఫ్ లింగ్విస్టిక్స్, ఎస్.వి.యూనివర్సిటీ, తిరుపతి.

గుర్రం జాషువా రచించిన ఖండకావ్యాల్లో ఐదవభాగం నుంచి కొడుకు రచన జాలువారింది. జాషువా ఎన్నో రచనలు చేశారు. వారి జీవితంలో రచన చేయడం ఒక భాగం అయినట్లు తెలుస్తుంది. జాషువా రచించిన కొడుకును సంబంధించి ఇప్పుడు తెలుసుకుందాం. తల్లిదండ్రులకు బిడ్డలే జీవితం. పిల్లలకోసం తల్లి దండ్రులు వారి జీవితాన్ని ధారపోసి పిల్లలకు కావాల్సింది తెచ్చిపెడతారు. పిల్లలు కూడా తల్లిదండ్రులను అర్థం చేసుకొని మంచి నడవడికతో బాగా చదువుకొని, మంచిమార్గంలో నడవాలి. బిడ్డలు పెడదోవ పడితే తల్లిదండ్రుల బాధ చెప్పనక్కరలేదు. బిడ్డలు చెప్పిన మాట విని ఎంత బాగా చదువుకుంటారో తల్లిదండ్రులు అంత బాగా ఆనందిస్తారు. కానీ బిడ్డలు చెప్పిన మాట వినకుండా సరిగ్గా చదవకపోతే ఆ తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతంగా ఉంటుంది. కొంతమంది పిల్లలు వారి తల్లిదండ్రులను ఎలా బాధిస్తూ ఉంటారో జాషువా కొడుకు అనే రచనలో కిందివిధంగా తెలియజేశాడు.

ఈ రచనను సౌలభ్యంకోసం ఐదు భాగాలుగా విభజించుకోవటం జరిగింది.

బాధ్యతారాహిత్యం :

తల్లిదండ్రులకి వారు చదవకపోయినా వారి బిడ్డలు బాగా చదువుకొని మంచిగా బతకాలని కోరుకుంటారు. అలాకాకుండా కొడుకు పనీపాటా చేయకుండా, బాగా తిని, నిద్రపోవడం ఊరిలోని తగాదాలను ఇంటివద్దకు తీసుకుని రావడం, అలాగే పరీక్షలకు బాగా చదువు కోకుండా అన్ని పరీక్షలు తప్పటం, దానిని గురువుల మీద నెట్టడం వంటి పనులు చేయడం పిల్లల్లోని బాధ్యతా రాహిత్యాన్ని తెలియజేస్తుంది.

ప్రతి తల్లిదండ్రులు తమ బిడ్డలు చేతికంది చేదోడు వాదోడుగా వారికి ఉంటారని ఆశిస్తారు. చుట్టుపక్కల జనాలతో బాగా నడుచుకోవడం చేయాలి. అందరి దగ్గర తమ పిల్లలు మంచివాళ్ళు, ఒకరి మాటకు వాళ్ళు పోరు. వారి పనేదో వారు చూసుకుంటారు అని అనిపించు కోవాలని ఆశిస్తారు. అలాకాకుండా కలహాలు పెట్టుకొని వాటిని ఇంటిదాకా తీసుకొస్తే వారు బాధపడతారు.

తల్లి హెచ్చరిక :

చదువుకోమని తల్లి హెచ్చరిక చేస్తుంది. సమయానికి పిల్లలు చదువుకోవాలి ఏ రోజు పాఠాలు ఆ రోజు చదివితే పిల్లలు ఇబ్బంది పడకుండా పరీక్షలు బాగా రాస్తారు. అందుకే పిల్లలను చదువుకోమని చెబుతుంది.

పిల్లలు చదువుకోమని చెప్పినా కూడా లెక్కచేయ కుండా గదిలో కూర్చొని వారికి నచ్చిన పని చేసుకుంటూ ఉంటారు. ప్రస్తుతం గేమ్స్ ఆడుతూ, సినిమాలు చూస్తూ సమయాన్ని వృధా చేస్తూ ఉంటారు. పరీక్షల సమయంలో ఒక ప్రణాళిక లేక, సమయం లేక ఏమి చేయాలో తెలియక, తికమక పడుతూ, ఒత్తిడికి లోనవుతారు. పిల్లలను గదిలో ఒంటరిగా వదిలి పెట్టకూడదు. వారిని తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి.

వినోదాలు :

ఆనాటికాలంలో కొంతమంది పిల్లలు వారి పుస్తకాలు అమ్మి, బట్టలను అమ్మి ఊర్లు తిరుగుతూ కాలం గడిపే వాళ్ళు. తల్లిదండ్రులు ఎందుకు ఇలా చేస్తున్నావు అని అడిగితే పాఠశాలకు సెలవులు ఇప్పుడు ఏమి చేయాలి అందుకే సరదాగా తిరుగుతున్నాం అని చెప్తారు. ఇప్పటి కాలంలో కూడా పిల్లలు తల్లిదండ్రులు వద్దన్నా విహార యాత్రలకు, వినోదయాత్రలకు వెళుతూ ఉంటారు. ఇంటిలోని వాళ్లకు చెప్పకుండా కొంతమంది వెళ్తారు.

కొంతమంది ఒకచోటకు వెళ్తాం అని చెప్పి మరొకచోటికి వెళ్లడం జరుగుతుంది. అలా వెళ్ళినప్పుడు అనేక ప్రమాదాలకు గురవుతున్నారు.

కాబట్టి పిల్లలు వారంతట వారు తల్లిదండ్రులకు చెప్పకుండా ఎప్పుడు ఎక్కడికి వెళ్ళకూడదు. చెప్పకుండా వెళ్లి ప్రమాదాలు కొని తెచ్చుకోవడం మంచిది కాదు.

నిర్లక్ష్యం :

పిల్లలు తల్లిదండ్రులను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయ కూడదు. ఏదైనా ఒక పని అప్పగిస్తే ఆ పనిని కాలితో చేసే పనిని చేతితో చేయాలి. అలాకాక పని చేస్తానులే అని చెప్పి వారిదగ్గర వినయం నటించి బయటకు వెళ్లి ఆ పని చేయకుండా తిరిగివచ్చి మరచిపోయాను అని చెప్పడం మంచిది కాదు. ఒక బాధ్యత అనేది మనమీద పెట్టినప్పుడు దాన్ని ప్రముఖమైనదిగా భావించి తప్పక చేయాలి.

దండించడం :

పని చేయలేదని తల్లిదండ్రులు పిల్లలను మంద లిస్తారు. అప్పుడు వాళ్లకు ఎదురుతిరిగి మాట్లాడడం ఎదురుతిరిగి తల్లిదండ్రులను కొట్టడం వంటి పనులు చేయకూడదు. ప్రస్తుతం కొంతమంది పిల్లలు తల్లిదండ్రు లను చూడకుండా ఎంతసేపు వారి గురించే ఆలోచిస్తు న్నారు. తల్లిదండ్రులు పిల్లలను మంచిమాటలతో వారిని మార్చాలిగాని మొండిగా ఉన్న పిల్లలను గట్టిగా మందలిస్తే వారు ఎదురు తిరిగి తిట్టడం, కొట్టడం వంటి పనులు చేస్తారు. కాబట్టి తల్లిదండ్రులు పిల్లలవద్ద వారి పెద్దరికాన్ని నిలబెట్టుకోవాలి.

కఠినత్వం :

పున్నామనరకం నుండి రక్షించువాడు పుత్రుడు అని కొడుకు కావాలి. కొడుకు కావాలి అని చాలామంది కొడుకులను పుట్టించుకొనేవారు ఉన్నారు. కాని వారే పున్నామనరకం కాదు. బతికి ఉన్నప్పుడే నరకాన్ని చూపించే బిడ్డలు ప్రస్తుత సమాజంలో ఉన్నారు. అందుకే జాషువా పిల్లల గురించి, వారి ప్రవర్తన గురించి, తల్లిదండ్రులు ఎలా బాధపడతారో తెలియజేశారు. అలా పిల్లలు తల్లిదండ్రులను పీడించకుండా మంచిగా నడుచుకోవాలి, బాగా బతకాలి, జీవితాన్ని మంచిగా అభివృద్ధి చేసు కోవాలని చెప్పకనే తెలియజేశారు. అందరిని అనలేము కానీ ప్రస్తుతం కూడా అలాంటి కఠినమైన పిల్లలు ఉన్నారు. తల్లిదండ్రులను బాగా ఇబ్బంది పెడుతున్నారు. తల్లిదండ్రుల వద్ద డబ్బులు తీసుకుని విలాసంగా తిరుగుతూ సమయాన్ని వృధా చేస్తూ ఉన్నారు. అలాగే వారిని సరిగా చూడకుండా వదిలేసేవారు, వృద్ధాశ్రమా లలో వదిలేసే వాళ్లు ఉన్నారు. తల్లిదండ్రులు కనిపించే దేవుళ్లు. కనిపించని దేవుళ్లకు పండగలు చేసి, పూజలు చేసి, నైవేద్యం పెట్టడం కాదు కనిపించే తల్లిదండ్రులు బ్రతికుండగానే వారికి నరకం చూపించకుండా ఉన్నంతలో మనశ్శాంతిగా వారిని ఉండనివ్వడం బిడ్డల ధర్మం వారి బాధ్యత. పైవిధంగా జాషువా తన రచనలో కొంతమంది కొడుకుల భావాలను తెలియజేశారు.

ఆధార గ్రంథాలు :

1) జాషువా రచనలు - రెండవ సంపుటం - గుర్రం జాషువా.
2) జాషువా రచనలు - మూడవ సంపుటం - గుర్రం జాషువా.
3) జాషువా రచనలు - నాలుగవ సంపుటం - ఖండకావ్యాలు - గుర్రం జాషువా.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 5(2), May 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగు కథల్లో కుటుంబ చిత్రణ – మానవతా విలువలు

– డా॥. వి.శాంతిలక్ష్మి, అతిథి ఉపన్యాసకురాలు, తెలుగు విభాగం, బెంగుళూరు విశ్వవిద్యాలయం, బెంగుళూరు.

కుటుంబ కథలు ఇతివృత్త విశ్లేషణ :

కుటుంబ సంబంధాలు మానవ జీవితంలో అతి ప్రధానమైనది. సంఘజీవి అయిన మానవుడు కుటుంబ వ్యవస్థ నుండి సంఘంలోకి అడుగుపెడతాడు. ఆటవిక దశ నుండి... ఆహారం వేట నుండి... సంచార జీవితం నుండి... స్థిరనివాసం ఏర్పరచుకునే క్రమంలో కుటుంబ వ్యవస్థ ప్రారంభమయ్యిందన్నది జగమెరిగిన సత్యం. మానవుడికి పుట్టిన తర్వాత ఏర్పడే మొట్టమొదటి అనుబంధం కుటుంబంతోనే. అమ్మా, నాన్నా, అక్కా, చెల్లి, అన్నా, తమ్ముడు మొదలైన అన్ని సంబంధాలు కుటుంబంతోనే ప్రారంభమవుతాయి. ఈ విధంగా కుటుంబ సభ్యులతో, బంధు మిత్రులతో సంబంధం ఏర్పరచుకొని వ్యక్తి జీవితం సమిష్టిగా, సువిశాలంగా మారిపోతుంది.

"భూసురోత్తమా! గార్హస్థ్యమునకు సరియే"
(అల్లసాని పెద్దన, మనుచరిత్ర, 1-66, పుట - 35)

"అభిమతాశ్రమంబులదు గృహస్థాశ్రమంబు కాదే
యుత్తమంబు వినగ"
(మహాభారతం, అరణ్యపర్వం, 1-30)

అని కుటుంబ ప్రాధాన్యాన్ని ఇతిహాసాలు మొదలైన గ్రంథాలు సైతం ఉగ్గడిస్తున్నాయి. దీనికి మూలం పరస్పర ప్రేమాభిమానాలు. ఇవి ప్రయోజనాల దృష్ట్యా ఏర్పడిన సంబంధాలు కావు. అమ్మ, నాన్న, కూతురు, కొడుకు మొదలైన సంబంధాలన్నీ వ్యక్తుల ప్రమేయం లేకుండా పుట్టుకతో ఏర్పడతాయి. అంతేగాక కుటుంబ సంబంధాలు సామాజిక సంబంధాలు ప్రభావితం చేస్తాయి. ఇటువంటి గొప్ప కట్టడమైన కుటుంబ వ్యవస్థకు నేడు ప్రపంచీకరణమనే భూకంపం పునాదులతో సహా వేసే ప్రయత్నం చేస్తోంది. కుటుంబ పరిధిలోని వ్యక్తి రాగద్వేషాలు, ఆనందాలు, శాంతి, అశాంతి మొదలైన విషయాలలో చాలా మార్పులు సంభవిస్తున్నాయి. అవగాహనాలోపం వల్లో, ఆర్థిక కారణాల వల్లో, అహం విషయాలవల్లో కొంత అలజడికి గురవుతున్నాయి. కథల్లో కుటుంబ చిత్రం ఒక విలక్షణమైన లక్షణాలతో వ్యక్తుల మధ్య ఉండే ప్రేమలు, ఘర్షణలను చిత్రించారు. కుటుంబ వ్యవస్థ, తద్వారా బలం చేకూరే సమాజ వ్యవస్థను కాపాడే క్రమంలో సమస్యలను చూపిస్తూ పాఠకులను మేల్కొలిపే ప్రయత్నం చేయడం ఈ కుటుంబ కథల్లో కనిపిస్తుంది.

బందీ :

ముదిగంటి సుజాతారెడ్డి :

విసుర్రాయి కథల సంపుటి - 1998 :

ఇతివృత్తం : అన్నపూర్ణమ్మ అమెరికాలో ఉన్న తన కూతురు పురుడు కోసం అక్కడికి వెళుతుంది. అక్కడి ఆశ్చర్యకర సన్నివేశాల నడుమ చిక్కుకుని బందీగా మారుతుంది. ఒకరికి ఒకరు తోడుగా ఉండి జీవితాన్ని పంచుకోవాల్సిన వయసులో కూతురి స్వార్థానికి బలి అయిన అన్నపూర్ణమ్మ దంపతులు విడదీయబడతారు. జీతంలేని, నమ్మకష్తురాలయిన పనిమనిషిగా అన్నపూర్ణమ్మ కూతురి కుటుంబానికి సేవలు చేయవలసి వస్తుంది.

విశ్లేషణ : కుటుంబాల్లోని సంబంధాలన్నిటినీ డబ్బు శాసిస్తున్న వైనం ఈ కథలో కనిపిస్తుంది. తమ పిల్లలు బాగా చదువుకుని మంచి జీవితాన్ని అనుభవించాలని ఆశపడే తల్లిదండ్రుల పట్ల పిల్లల మాత్రం తమ బాధ్యత కాదు కదా కనీసం మానవత్వం కూడా చూపలేని స్థితికి జారుకున్నారన్న వాస్తవాన్ని ఈ కథ విశ్లేషించింది

చిల్లిగవ్వ బతుకు :

ముదిగంటి సుజాతారెడ్డి :

మింగుతున్న పట్నం కథల సంపుటి - 2001 :

ఇతివృత్తం : ఈ కథలో అనూరాధ జీవిత చిత్రణ

కనిపిస్తుంది. ఆమెకు ఇద్దరు కొడుకులు, కోడళ్ళు ఉన్నా ఎవరూ ఆమెను పట్టించుకోరు. అనూరాధ గుండెనొప్పితో ఆసుపత్రిలో ఉన్నప్పుడు ఆపరేషన్ చేయించడానికి పెద్దకొడుకు తప్పని పరిస్థితులలో డబ్బులు ఇచ్చినా, కోడళ్లు మాత్రం ఆమెకు సేవ చేయడానికి ముందుకు రారు. పైగా సూటిపోటి మాటలతో అనూరాధ మనసును గాయపరుస్తారు. ఆ మనస్తాపంతోనే అనూరాధ మరణిస్తుంది.

విశ్లేషణ : డబ్బుకు మాత్రమే ప్రాధాన్యత ఉన్న ఈ ప్రపంచీకరణ యుగంలో ప్రాణమున్న మనుషుల మధ్య అనురాగాలు, ఆప్యాయతలూ కరువవుతున్న దృశ్యం ఈ కథలో చిత్రించబడింది. పలుచనైన కుటుంబ సంబంధాల్లోని ఆప్యాయతలను వివరించిన కథ బతుకు చిల్లిగవ్వ బతుకు.

పోగులు తెగిన అల్లిక :

నల్లూరి రుక్మిణి :

గ్లోబలైజేషన్ కథలు - 2003 :

ఇతివృత్తం : అమెరికాలో స్థిరపడ్డ కొడుకూ-కోడల్లూ, కూతురూ-అల్లుల్ల అవసరాలను తీర్చడం కోసం చాలా కాలం పాటు వారితో పాటు అమెరికాలో ఉండవలసి వస్తుంది పూర్ణమ్మకు. ఆమె భర్తతో పిల్లలకు ఎటువంటి అవసరం లేదు కనుక తనను మాత్రమే తీసుకెళ్లడం చేత తోడునీడగా ఉండవలసిన వయసులో భార్యా-భర్తలిద్దరూ పిల్లల అవసరార్థం విడదీయబడతారు.

అనారోగ్య కారణంగా, బాగోగులు చూసే దిక్కు లేక పూర్ణమ్మ భర్త చనిపోతాడు. అవసరాలన్నీ తీరిపోయాక ఇక తల్లి తోడు అనవసరం అనుకున్న తన పిల్లలు ఇక ఇక్కడ ఏం చేస్తావు, నీకు కాలం గడవదు అంటూ కుంటిసాకులు చెప్పి భర్తను కోల్పోయి ఒంటరి అయిన పూర్ణమ్మను దయా దాక్షిణ్యాలు లేకుండా ఇండియాకు వెళ్లి పొమ్మంటారు.

ఇండియాకు తిరిగి వచ్చిన పూర్ణమ్మ తన భర్తను తానే చంపుకున్నానన్న బాధతో విలవిల్లాడుతుంది. ఎంక్వైరీ డేట్ అయ్యాక ఎంత విలువైన వస్తువులైనా పడవేయవలసిందే. అలా తాను అవుట్ డేటెడ్ అయ్యాననుకుంటుంది పూర్ణమ్మ. చివరకు తన భర్త కట్టించిన ఇల్లే తనకు చివరి మజలీ అవుతుంది.

విశ్లేషణ : కుటుంబ సంబంధాలు, మనుషులు మధ్య కరువవుతున్న అనుబంధాలు. మారుతున్న జీవిత ప్రమాణాలను కళ్ళకు కట్టినట్లు చూపించిన కథ 'పోగులు తెగిన అల్లిక' సమాజంలోని మానవసంబంధాలు ఎంతగా దెబ్బతింటున్నాయో వివరిస్తున్న ఈ కథ పాఠకలోకాన్ని ఆలోచింపచేస్తుంది.

తల్లిదండ్రులు బిడ్డల మధ్య అనురాగ-బాంధవ్యాలు విడదీయలేని, విడదీయరాని సంబంధాలు. వీటిని నాశనం చేసే హక్కు ఎవరికీ లేదు. అటువంటిది పరదేశి వ్యామోహంలో తమకు తామే నాశనం చేసుకుంటున్న యువత కళ్ళు తెరవాలి. మన సంస్కృతిని కాపాడాలి. కుటుంబ వ్యవస్థ పునాదులతో సహా కుప్పకూలకముందే మేల్కొని, నిలదొక్కుకునే ప్రయత్నం చేయాలి అంటూ సందేశాన్ని ఇస్తున్న ఈ కథ నిజంగా మేలుకొలుపు లాంటిది.

బంధం :

కె.యస్. రమణ :

గ్లోబలైజేషన్ కథలు - 2003 :

ఇతివృత్తం : న్యూజెర్సీ నుండి వచ్చిన కోదండ రామయ్య కొడుకు. కోడలూ మనవడు హర్షను తన దగ్గర వదిలి ఇండియాలో తమ బంధుమిత్రులను కలిసి రావడానికి వెళతారు. ఎనిమిదేళ్ళ హర్ష పిట్ట కొంచెం కూత ఘనం అన్న రీతిలో చాలా తెలివైన. చురుకైన అబ్బాయి. హర్ష తన తాత పుట్టి పెరిగిన ఊరి గురించి విశేషాలు అడుగుతాడు. తన తాత చదివిన స్కూలు, గుళ్ళు, గుట్టలు తిరుగుతాడు. తన తాత ముత్తాతల వివరాలు, వారి పేర్లు కావాలంటాడు. వాడి ప్రశ్నల వర్షానికి, ఇంత చిన్న వయసులో వాడికున్న కుతూహలానికి కోదండ రామయ్యకు ముచ్చటేస్తుంది. కానీ తన పూర్వీకుల

గురించి వివరాలు తెలుసుకోవాలని తాను ఎప్పుడూ ప్రయత్నించకపోవడం, అసలు ఇంతవరకు ఆ ఆలోచనే రాకపోవడం వల్ల వారి గురించిన వివరాలు చెప్పలేక పోయిన అతడు బాధపడతాడు. చివరికి చర్చిలో పూర్వీకుల వివరాలు దొరికినట్లు మన గుళ్ళల్లో ఏవైనా ఆధారాలు దొరుకుతాయేమో ప్రయత్నించి కనిపెట్టొచ్చుంటున్న హర్ష మాటలు వింటున్న కోదండరామయ్యకు తాను ఎక్కడో తప్పిపోయిన భావన కలుగుతుంది.

విశ్లేషణ : ఈ కథలో హర్ష పాత్ర హర్షించదగిన పాత్ర. ఎనిమిదేళ్ళ ఆ కుర్రాడికి తన తాతముత్తాతల వివరాలను సేకరించాలని, వాటిని భద్రపరచాలని వచ్చిన ఆలోచన ఈ పాత్రను సృష్టించిన రచయితకు గల సామాజిక స్పృహకు నిదర్శనంగా కనిపిస్తుంది. మనలో ఎంతమందికి తమ తమ వంశవృక్షం గురించిన వివరాలు తెలుసన్న ప్రశ్న ఎదురవుతుంది. భారతదేశానికి సంబంధించి చరిత్ర గురించి, రాజకీయ నేతల గురించి ఇంకా ఎన్నో విషయాల గురించి తెలిసినంతగా కూడా వంశవృక్షం తెలుసు కోలేకపోయాననే బాధపడుతున్న కోదండరామయ్య పాత్ర ఎందరినో ఇలానే ఆలోచింపజేస్తుంది. నేటి ప్రపంచీకరణ వ్యవస్థలో కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతగా ఉన్నదో ఈ బంధం కథ తెలియజేస్తోంది.

పప్పుసుద్ధ :

జాతశ్రీ :

గ్లోబలైజేషన్ కథలు - 2003 :

ఇతివృత్తం : వెంకటేశం, అవతారం వేరే వేరే ఊర్లో ఉపాధ్యాయులుగా పని చేస్తుంటారు. ఖమ్మంలో ఒక నెల శిక్షణ కోసం వచ్చినప్పుడు వారిరువురికి పరిచయం ఏర్పడుతుంది. వెంకటేశం అలవాట్లు, ఆచార నియమాలు చూసి అవతారం అతన్ని ఒక పప్పుసుద్దగా భావిస్తాడు. శిక్షణకాలం ముగిసి ఎవరికి వారు విడిపోయిన కొంతకాలానికి భద్రాచలం నుండి కూతురికి వచ్చిన పెళ్లి సంబంధం గురించి ఆరా తీయడానికి ఎవరున్నారు అనుకున్నప్పుడు పప్పుసుద్ధ వెంకటేశం గుర్తుకొస్తాడు. అతనిది భద్రాచలమే కనుక అతని సహాయం తీసుకోవాలని నిర్ణయించుకుంటాడు. వెంకటేశం పప్పుసుద్ధ కాదనీ, గొప్ప మేధావి అని అక్కడికి వచ్చిన అవతారం గుర్తిస్తాడు. ప్రస్తుత ప్రపంచీకరణ కాలంలో బంధాలు, అనుబంధాలు, పిల్లల గురించి, మారిన మారక తప్పని సందర్భాల గురించి వెంకటేశం చేసిన చర్చ అద్భుతంగా అనిపిస్తుంది. ఇద్దరు కూతుర్ల పెళ్లిళ్ల విషయంలో అవతారం చేసిన తప్పును వివరించి చెప్పి మూడవ అమ్మాయి విషయంలో నైనా తాను చేయవలసిందేమిటో తెలుసుకునేలా చేస్తాడు.

విశ్లేషణ : ప్రపంచీకరణ కాలం కుటుంబ బంధాలను ప్రశ్నార్థకం చేస్తున్న వైనం వివరిస్తూనే మారక తప్పని స్థితిని, జీవితాలను గెలుచుకోక తప్పని అవసరాన్ని ఈ కథ ద్వారా తెలియజేసే ప్రయత్నం కనిపిస్తుంది. మారిన ప్రపంచంతో పాటు మనమూ మారక తప్పదు, లేనిపక్షంలో జీవితాలక్కడే ఆగిపోతాయన్న సత్యం ఈ కథలో కనిపిస్తుంది.

అమ్మకానికి ఆక్సిజన్ :

సలీం :

రూపాయి చెట్టు కథల సంపుటి - 2004 :

ఇతివృత్తం : చాలా సంవత్సరాల క్రితం తన పెళ్లయిన కొత్తలో సిటీకి దూరంలో ఉన్న వనస్థలిపురంలో కొన్న 1000 గజాల స్థలంలో ఆఫీసు లోన్ ద్వారా వంద గజాలలో రెండు గదులూ వంటిల్లూ గల ఒక చిన్న ఇల్లు కట్టుకుని, మిగిలిన తొమ్మిది వందల గజాల స్థలంలో రకరకాల మొక్కలను నాటుకుని ఒక చిన్న సైజు పల్లె వాతావరణాన్ని నెలకొల్పుకున్న ఓ తండ్రి నేడు వృద్ధాప్యాన్ని ఆ ప్రాంతంలో చాలా ప్రశాంతంగా గడుపుతున్నాడు.

ఎప్పుడో నాటిన మొక్కలన్నీ తన కొడుకులతో పాటు పెరిగి పెద్ద వృక్షాలుగా తయారవటమేగాక తన ఆరోగ్యాన్ని కాపాడుతున్నాయి. చదువులు ముగించి, పెళ్లిళ్లు చేసుకుని అమెరికాలో స్థిరపడిన తన కొడుకు అర్ధాంతరంగా తన ఇంటికి వచ్చి తన బృందావనం లాంటి ఇంటిని, స్థలాన్ని అమ్మకానికి పెడతారు. తప్పని

పరిస్థితుల్లో తన స్వార్జితమైన నందనవనంలాంటి ఆ ఇంటిని, స్థలాన్ని అమ్మటానికి అంగీకరించిన ఆ తండ్రి మనసు చాలా క్షోభ చెందుతుంది. తన సొంత ఇంటిని అమ్మి అగ్గిపెట్టెల్లాంటి అపార్టుమెంటులోనికి మకాం మార్చిన ఆ తండ్రి జబ్బున పడతాడు. అనారోగ్యం అంటే ఎలా ఉంటుందో తెలియకుండా కాపాడిన తాను పెంచుకున్న చెట్లు తన చావు బ్రతుకుల్లో ఉండినా చూడటానికి రాని తన కన్నకొడుకులముందు చాలా ఆత్మీయంగా కనిపిస్తాయతనికి. ఆ గుండె కోత భరించలేకపోతాడు. చివరకు తనకు స్వచ్ఛమైన గాలి అవసరమని తెలుసుకుని ఆక్సిజన్‌ను గంటకు 300 రూపాయలు వెచ్చించి ఆక్సిజన్ క్లినిక్‌లో స్వచ్ఛమైన గాలిని పొందుతాడు.

ఆక్సిజన్ కొనుక్కోవాల్సి వచ్చిన దుస్థితికి కన్నీళ్ళ పర్యంతమైన ఆ తండ్రికి తాను ప్రేమగా పెంచుకున్న చెట్ల ఆత్మలు కూడా తనను చూసి మౌనంగా రోదిస్తున్న దృశ్యం కనిపిస్తుంది.

విశ్లేషణ : ప్రపంచీకరణ ప్రభావాన్ని ఈ కథలో చాలా స్పష్టంగా తెలియజేశాడు రచయిత. 'కుటుంబ సంబంధాల్లో కరువవుతున్న ఆత్మీయతలు, ప్రకృతి సహజత్వాన్ని కోల్పోతున్న సందర్భం' ఈ కథలో కనిపిస్తుంది. కొడుకులకు తల్లిదండ్రులు సంపాదించి పెట్టిన ఆస్తులు కావాలి తప్ప వారి ప్రేమ, ఆప్యాయతలతో పని ఉండటం లేదు. ఈ కథలోని కొడుకులు దీనికి ఉదాహరణగా నిలుస్తున్నారు. పచ్చదనంతో కూడిన విశాలమైన అందమైన పొదరిల్లు స్థానంలో స్వచ్ఛమైన గాలిని కోల్పోవలసి వస్తున్న జైలులాంటి ఫ్లాట్స్ పట్టణాల్లోని మనసులను కూడా ఇరుకు చేస్తున్నాయి. కార్పోరేట్ పేరుతో భూములను విదేశీయులకు ధారదత్తం చేయడం వల్ల దేశంలోని ప్రజలకు నిలువ నీడలేని పరిస్థితులు వాటిల్లుతుండటానికి ఈ కథ చక్కని ఉదాహరణ.

అంతా మీధ్యే :

బీనాదేవి :

కథావాహిని - 2004 :

ఇతివృత్తం : పార్వతమ్మ ఆరోగ్యం చెడడంతో అత్యాధునిక వసతులన్నీ కలిగిన ఆస్పత్రిలో చేర్చుతారు. చావుబతుకుల మధ్య పోరాడి పార్వతమ్మ చనిపోతుంది. తాను తన భర్త చనిపోయాక తమ సొంత ఇంట్లోనే పడుకోబెట్టి పార్వతమ్మ సాగనంపాలన్న పార్వతమ్మ చివరి కోరిక. అందుకే పట్టు బట్టి ఇల్లు కొనిపించుకుంటుంది. అనుకున్నట్లుగానే తన భర్త చనిపోయినప్పుడు ఇంట్లోనే పడుకోబెట్టి అన్ని కార్యక్రమాలు జరిపిస్తుంది. తాను చనిపోతే అన్నీ ఇంట్లో జరిపించమని తన దగ్గరే పెరిగిన తన మనవడి దగ్గర మాట తీసుకున్న పార్వతమ్మ భౌతికకాయం మార్చురీలో ఉంచబడి చివరకు అటు నుండి అటే కాటికి పంపబడుతుంది. ఆమె చివరి కోరికను తీర్చే అవకాశాన్ని పార్వతమ్మ కోడలు తిప్పికొడుతుంది.

విశ్లేషణ : కన్ను తెరిస్తే జీవితం, కన్ను మూస్తే మరణం, రెప్పపాటు కాలమే ఈ జీవితం అన్నాడు ఓ మహానుభావుడు. ఆ జీవితంలో అన్నీ తాపత్రయాలే. ఎవరికి ఎవరు అన్నది పెద్ద ప్రశ్న. పార్వతమ్మ తన చివరి కాలంలో పట్టుపట్టి కొన్న ఇంట్లో తాను శవమవ్వాలనుకుంది. కానీ కుటుంబంలో తనవాళ్లే ఆ కోరికను తీర్చలేకపోవడం కుటుంబ తీరును తెలుపుతుంది. మనిషికీ మనిషికీ మధ్య పలుచనైన కనీస మానవ సంబంధాలను ఈ కథ విశదపరచింది.

శిథిల శిల్పాలు :

సలీ :

రూపాయి చెట్టు కథా సంపుటి - 2004 : (రచన, ఇంటింటి పత్రిక, జనవరి - 2004 ; తెలుగు పలుకు, తానా రజతోత్సవ సంచిక; కథావాహిని - 2005లలో ప్రచురితం)

ఇతివృత్తం : ప్రపంచంలోనే అతి ప్రాముఖ్యం కలిగిన కళారూపాలను, శిల్ప కళా ఖండాలను, అతి ప్రాచీనత కలిగిన మరెన్నో అద్భుతమైన వస్తువులను సేకరిస్తూ తన బంగ్లాను చిన్నసైజు పురావస్తు శాఖలా అలంకరించుకున్న శ్రీనివాసరావు ప్రాణం ఉన్న తన తల్లిని మాత్రం అనాథ శరణాలయం పాలు చేస్తాడు. కొడుకు ఉండీ అనాథగా మిగిలిన ఆ తల్లి కొడుకుకోసం ఎదురు చూసి చూసి నిరాశతో చనిపోతుంది.

విశ్లేషణ : తల్లి కొడుకుల సంబంధం చిత్రించిన కథ శిథిల శిల్పాలు. ప్రాణంలేని బొమ్మకు ఇచ్చిన ప్రాముఖ్యతలో కొంతైనా కన్నతల్లిపై చూపి ఉంటే ఆమె అనాధల జీవించవలసి వచ్చేది కాదు. నేటి మానవ జీవితాలలో నిండుకుంటున్న మానవీయ విలువలను ఈ కథ సమీక్షించింది.

మూడు చలి కాలాలు :

సలీం :

రూపాయి చెట్టు కథా సంపుటి - 2004 : (మాయూఖ పబ్లికేషన్స్ వారి సంక్రాంతి కథల పోటీ 2004లో మొదటి బహుమతి పొందిన కథ)

ఇతివృత్తం : భార్యాభర్తలు కలిసి పనులు చేసుకుంటూ కష్టసుఖాలలో పాలు పంచుకోవడంలో నిజమైన ఆనందం ఉందన్న సత్యాన్ని గ్రహించిన ఒక వ్యక్తి తాను తన భార్య పట్ల చూపిన నిర్ధయ గుర్తుచేసుకొని బాధపడతాడు. తన తల్లి చలికాలంలో నరాలను కొరికే చలిలో ఉదయం నాలుగు గంటలకే లేచి పని చేయడం చూసి జాలి పడేవాడు. నాన్నను నిలదీయాలని అనుకున్నా భయం వల్ల అడగలేక పోయాడు. తాను పెద్దవాడయ్యి వచ్చాక భార్యకు కలిగిన అదే స్థితికి జాలిపడినా తానెప్పుడూ ఆమెకు సాయి పడలేదు. ఆడది చాకిరీ చేయడానికే పుట్టింది బాబూ అన్న తల్లి మాటలు గుర్తొచ్చి నా భార్య ఆడదే కదా చెయ్యనీలే అని మగడినన్న గర్వంతో మెలిగేవాడు. కానీ తన కొడుకు తనను అమ్మే ఎందుకు చెయ్యాలి నాన్నా అని నిలదీస్తాడు. కోడలు వచ్చాక కొడుకుతో, తనతో కూడా చక్కగా పనులు చేయిస్తుంది. తన తల్లీ భార్యా చేయలేని పని కోడలు చేస్తున్నందుకు సంతోషిస్తాడు. కొడుకు, కోడళ్ల అరాచకాలని తీవ్రంగా ఖండిస్తూ మాట్లాడుకుంటున్న తన మిత్రుల మాటలకు ఆలోచనలో పడి కుటుంబాలు నిలవాలంటే కొన్నిటిని రాజీపడక తప్పదన్నట్లు ప్రవర్తిస్తాడు.

విశ్లేషణ : కుటుంబం అంటేనే భార్య-భర్త, కొడుకు-కోడళ్లు, కూతురు-అల్లుళ్ళు, మనవళ్ళు-మనవరాళ్ళు ఇటువంటి నిండు కుటుంబాలు కనుమరుగవుతున్న ప్రస్తుత ప్రపంచీకరణ సమాజంలో అవి నిలుపుకోవడానికి మానవ ప్రయత్నం అవసరమన్న సత్యాన్ని ఆవిష్కరించిన కథ మూడు చలికాలాలు. మూడు తరాల భిన్న సంస్కృతి తెలుపుతూ స్త్రీలో కలిగిన చైతన్యాన్ని సమీక్షించింది. అన్ని విషయాల్లో పరస్పరం సర్దుకుపోయే సంసారాలు, కుటుంబాలు కలకాలం ఆనంద నిలయాలుగా నిలుస్తాయన్న సూక్ష్మాన్ని గ్రహించే విధంగా ఈ కథ ఆవిష్కృతమైంది.

పిడికెడు గుండె :

సలీం :

రూపాయి చెట్టు కథా సంపుటి - 2004 : (విపుల, జులై - 2001)

ఇతివృత్తం : ప్రసాదరావు కొడుకు డాక్టర్ పట్టా పుచ్చుకొని అమెరికా వెళ్లి స్థిరపడ్డాడు. తల్లి చనిపోయినప్పుడు కుంటి సాకులన్నీ చెప్పి చివరి చూపుకు కూడా రాని కొడుకును తలుచుకుని ప్రసాదరావు క్రుంగిపోతాడు. ఒంటరి అయిన ప్రసాదరావు మానసికంగా చితికిపోయి గుండె నొప్పిగా ఉందని కొత్తగా ప్రాక్టీసు పెట్టిన ఒక డాక్టర్ దగ్గరకు వెళతాడు. ప్రతిరోజు క్రమం తప్పకుండా ఏదో ఒక కారణం చెప్పి డాక్టరు దగ్గరకు వెళుతున్న ప్రసాదరావు అసలు జబ్బును, దానికి కారణాన్ని తెలుసుకున్న డాక్టరు కొడుకు దగ్గరికి వెళ్ళమని సలహా ఇస్తాడు. పిలవని కొడుకు దగ్గరికి వెళ్లి అవమానాల

పాలవ్వడం ఇష్టంలేని ప్రసాదరావు మనసెరిగి డాక్టర్ అతన్ని ఎలా ఓదార్చాలో తెలియక ఆవేదన చెందుతాడు.

విశ్లేషణ : ఎంతో అపురూపంగా గుండెలపై ఆడించి పెంచుకున్న కొడుకు కాళ్లు రాగానే గుండె మీద తన్ని వెళ్ళడం అంటే ఏమిటో కళ్ళకు కట్టినట్లు చూపించిన కథ పిడికెడు గుండె. పిల్లలు చేసే దగాలో వారిని వదులుకోలేక, మరవలేక, చేరువకాలేక తల్లిదండ్రులు పడే వేదన వర్ణించలేనిది. ప్రపంచీకరణ యుగం పేగు బంధాలను ప్రశ్నార్థకంగా మారుస్తోందనడానికి నిలువెత్తు నిదర్శనం పిడికెడు గుండె.

చావు :

సలీం :

రూపాయి చెట్టు కథా సంపుటి - 2004 : (వార్త, ఆదివారం, 29 ఫిబ్రవరి 2004)

ఇతివృత్తం : ఆస్తి కోసం కన్న తండ్రి బతికుండగానే చనిపోయినట్లు ఆధారాలు చూపి తండ్రి డెత్ సర్టిఫికెట్ తీసుకుంటారు వెంకటేష్ కొడుకులు. అన్న చావుకని ఊరేళ్లి పదిహేను రోజుల తర్వాత తిరిగి వచ్చిన వెంకటేశుని నువ్వు ఎవరు అంటూ కొడుకులు, కోడళ్ళు నిలదీస్తారు. తాతయ్య అనకుండా పిల్లల నోర్లు మూపిస్తారు. నేను మీ కన్నతండ్రిని, దగా చేయకండంటూ ఆ తండ్రి ఎంత ప్రార్థించినా ఏమాత్రం కనికరం లేకుండా బయటికి తరుముతారు. వెంకటేష్ తన స్నేహితులను ఆశ్రయిస్తాడు. వాళ్లు కూడా గతంలో వెంకటేష్ దగ్గర చేసిన అప్పు ఎగ్గొట్టడం కోసం నువ్వు ఎవరో తెలియదని పంపించేస్తారు. అన్ని రకాల ప్రయత్నాలు చేసి విసిగిపోయిన ఆ తండ్రి బతుకున్నా బతుకు లేకుండా చేసిన దుర్మార్గులను ఏమిచేయాలో తెలియక స్మశానం తనకోసం ఎదురుచూస్తున్నట్లనిపిస్తుండగా నిజంగానే ప్రాణంపోతే ఎంత బాగుండని సమాధిపై కూర్చొని రోధిస్తాడు.

విశ్లేషణ : కేవలం కన్న తండ్రి ఆస్తి త్వరగా చేజిక్కించుకోవాలన్న ప్రయత్నంలో కొడుకులు తీసుకున్న అప్పును ఎగ్గొట్టాలన్న తలంపుతో స్నేహితులు కలిసి ఒక నిండు ప్రాణం ఉన్న వ్యక్తిని చనిపోయినట్లు నిరూపించి డెత్ సర్టిఫికెట్ కూడా పుట్టించటం జీర్ణించుకోలేని దయనీయ సంఘటనగా ఈ కథలో చిత్రితమైంది. కుటుంబ సంబంధాలు, మానవ సంబంధాలన్నీ మార్కెట్ సంబంధాలయ్యాయనడానికి నిలువెత్తు నిదర్శనం చావు కథ.

చాయమ్మ :

సలీం :

చదరపు ఏనుగు కథా సంపుటి : (ఆదివారం ఆంధ్రభూమి 30 ఏప్రిల్ 2006)

ఇతివృత్తం : చాయమ్మ ఆదాయవన్ను శాఖ ఆవరణలో ఉన్న క్యాంటీన్ లో పనిమనిషి. ఆమెకు దాదాపు 63 ఏళ్లు ఉంటాయి. మూడు అంతస్తులు గల ఆ ఆఫీసులో దాదాపుగా 200 మంది పని చేస్తుంటారు. వాళ్లందరికీ చాయ్ తెచ్చిచ్చే పని, క్యాంటీన్‌లో గ్లాసులు, గిన్నెలు కడిగే పని చాయమ్మది. ఆమె అసలు పేరు తెలియకపోయినా అందరికీ చాయ్ తెలుస్తుంది కనుక ఆమెకు చాయమ్మ అన్న పేరే రూఢీ అయింది

ఉదయం 9 కంతా క్యాంటీన్‌కు వచ్చే చాయమ్మ రెండు బస్సులు మారి రావాలి. సాయంత్రం ఆరు దాకా కష్టపడి పైకి, క్రిందికి మెట్లు ఎక్కుతూ, దిగుతూ చాయ్‌లు అందిస్తూ అలిసిపోయే ఆమె జీతం వెయ్యి రూపాయలు. ఎందుకీ వయసులో ఈ కష్టం అనడిగిననో ఉద్యోగస్తుడికి ఆమె చిరునవ్వే సమాధానం అవుతుంది.

ఆ ఉద్యోగస్తుడికి తన చిన్నతనంలో తన తల్లి తమ కోసం పడిన కష్టాలు, అన్న చదువుకుని మంచి ఉద్యోగంలో చేరడానికి కారణం అయిన అమ్మను తన అన్న దగా చేసిన సందర్భం, సరైన వైద్యం చేయించేవారు లేక చనిపోతుంటే తాను ఏమీ చేయలేకపోయిన నిస్సహాయ స్థితి, సమాజం మొత్తం అతనికి కీకారణ్యంలా, మనుషులంతా క్రూరమృగాల్లా కనిపించడం అన్నీ నెమరువేసుకుంటూ చాయమ్మ పిల్లలూ అంతేనేమో తనకు నేనైనా సాయం చేయాలనుకుంటాడు. కానీ ఆమె

అతను చేస్తున్న డబ్బు సహాయానికి సంతోషించినా, ఆ సహాయాన్ని నిరాకరించి, తన కొడుకు గొప్ప వ్యక్తిత్వం గురించి, తాను కష్టపడడానికి కారణం గురించి చెప్పగా విని, ఓ రోజు అమె కొడుకు అమెను ఎంత ప్రేమగా చూసుకునేది ప్రత్యక్షంగా చూసి సంతోషించి, సమాజంలో క్రూర జంతువులే కాదు నెమళ్ల నృత్యాలు, పక్షుల కిలకిల రావాలు, సీతాకోకచిలుకల సౌందర్యాభినయాలు కూడా ఉన్నాయని సంతోషిస్తాడు.

విశ్లేషణ : ప్రపంచీకరణ సమాజంలో ప్రేమకూ, మమకారాలకూ చోటు లేదు. అంతా డబ్బు మయం. డబ్బంటే ప్రేమ, వ్యామోహం. మనుషులక్కరలేదు, మమతలసలే లేవు. ఎవరు అన్న ఎవరు తమ్ముడు, కని పెంచిన వాళ్లకూ దిక్కు లేని పరిస్థితి, ఇక్కడ ఎవరికీ ఎవరూ ఏమీ కారు, అన్ని సంబంధాలనూ డబ్బే నిర్ణయిస్తుంది, ప్రపంచమంతా కాంక్రీట్ అడవి అయితే మనుషుల హృదయాలనిండా కాంక్రీటు ఉంది. ఇదీ నేటి ప్రపంచం, సమాజం పరిస్థితి. ఈ విషయాన్ని ఉద్యోగస్తుడి అన్న పాత్ర బలపరుస్తుంటే, ఇటువంటి ఇటువంటి సమాజంలో చాయమ్మ, ఆమె కొడుకు ఫరూక్ పాత్రలు ఆదర్శవంతంగా చిత్రించబడ్డాయి. ఎడారిలో ఒయాసిస్సు వంటిది ఈ అద్భుత కల్పన. అన్ని కుటుంబాల్లోనూ ఇటువంటి ప్రేమలు నిండిన వాతావరణం నెలకొంటే అన్న ఆలోచనను పాఠకుల్లో నింపడానికి రచయిత చేసిన అద్భుత సృష్టి 'చాయమ్మ' కథ,

ఋణానుబంధం :

పాలకుర్తి పుష్పలత :

నేటి సమాజం కథల సంపుటి - 2007 :

ఇతివృత్తం : భర్త చనిపోవడంతో ముగ్గురు బిడ్డలను ఎంతో కష్టపడి పెంచుతుంది ఓ తల్లి. పెద్దవారై పెళ్లిళ్లు చేసుకుని ఎవరికి వారు వేరుపడిన కొడుకులు తల్లిని భారంగా భావించి ఇంట్లో నుండి వెలి వేస్తారు. గుడిలో తలదాచుకున్న ఆమెకు అనాథ అయిన రంగ చేరువవుతాడు. ఆమె చనిపోయినప్పుడు రంగ ద్వారా విషయం తెలిసినా అనవసర ఖర్చుగా భావించి తల్లి అంత్యక్రియలు జరిపించడానికి కూడా రారు.

విశ్లేషణ : అణగారిపోతున్న కుటుంబ వ్యవస్థకు చిహ్నం ఋణానుబంధం కథ. ప్రేమ అనురాగాలు పక్కన పెట్టినా కనీస బాధ్యతను కూడా నెరవేర్చలేని కొడుకులు ఉన్నా లేనట్లే. ప్రపంచీకరణ కేవలం డబ్బు ప్రపంచమై కనీస మానవత్వ విలువలను మింగేస్తుండడం ఈ కథలో ప్రత్యక్షంగా కనిపిస్తుంది.

ఎవరికి ఎవరు :

పాలకుర్తి పుష్పలత :

నేటి సమాజం కథల సంపుటి - 2007 :

ఇతివృత్తం : లలిత రాఘవయ్యలకు ఒక కూతురు. ఇద్దరు కొడుకులు. కూతురు పెళ్ళయి అత్తారింటికి వెళ్లగానే పుట్టింటిని మర్చిపోతుంది. కొడుకులు లేని కుంటిసాకులన్నీ చెప్పి వాళ్ళ వాళ్ళ సంసారాలతో పాటు అక్కడి నుండి వేరుపడి మకాం మార్చుతారు. చుట్టపు చూపుగా కూడా రావడం మానేస్తారు. పిల్లలపై మమ కారంతో లలిత వారికోసం ఎదురుచూస్తూ ఉంటుంది. రాఘవయ్య పిల్లల గురించి చెప్పి నొప్పించడం ఎందుకని ఆమె తనంతట తానే పిల్లల మనస్తత్వం తెలుసుకునేలా చేస్తాడు.

విశ్లేషణ : ఉమ్మడి కుటుంబాల నుండి విడివడి జీవించడానికి ఇష్టపడుతున్న నేటితరం మనస్తత్వాన్ని ఆవిష్కరించిన కథ ఎవరికి ఎవరు. పిల్లలను కని పెంచి పెద్ద చేసి విద్యాబుద్ధులు చెప్పించిడానికి మాత్రమే తల్లిదండ్రులు. రెక్కలొచ్చాక వారితో సంబంధాలు మహా పాపమన్నట్లు ప్రవర్తించే పిల్లలు ఈ కథలో కనిపిస్తారు. సమాజంలో మనుషుల మధ్య కరువవుతున్న మమతాను రాగాలకు అనవాలుగా ఈ కథ నిలుస్తున్నది.

అనుబంధాలు :

పాలపర్తి లక్ష్మి :

కథావాహిని - 2008 :

ఇతివృత్తం : పార్వతమ్మకు ఇద్దరు కొడుకులు.

పెద్దవాడు సురేష్. చిన్నవాడు నరేష్. కొడుకులలిద్దరివీ వేరు వేరు కాపురాలు. ఆమె భర్త చనిపోయాక అతని కట్టిన ఇల్లు వదలడం ఇష్టంలేక కొడుకులు రమ్మని పిలిచినా ఒంటరిగా భర్త కాటిన ఇంట్లోనే ఉంటుంది. ఆమె చనిపోయాక ఇల్లు అమ్మి వాటాలు పంచుకోవాలను కున్న అన్నదమ్ములకు నిరాశే మిగులుతుంది. కొడుకులిద్దరూ రక్త సంబంధాన్ని మరవకుండా ఉండడం కోసం ఏడాదికొకసారి కొడుకులిద్దరూ కుటుంబాలతో సహా వచ్చి పది రోజులు గడపాలని షరతులతో విల్లు రాపిస్తుంది. తప్పదు కనుక సంవత్సరీకం జరిపించడానికి వచ్చిన కొడుకులు ఆ ఇంట్లో అమ్మ దాచివుంచిన తమ చిన్ననాటి జ్ఞాపకాలకు ఆనవాళ్లయిన వస్తువులను చూసి, ఇన్నాళ్లూ ఏమి కోల్పోయారో తెలుసుకుని తాను లేకున్నా తమని దగ్గర చేసిన అమ్మకు మనసులోనే కృతజ్ఞతలు తెలుపుకుంటారు.

విశ్లేషణ : ఉమ్మడి కుటుంబాలు కనుమరుగవుతున్న నీటి ప్రపంచీకరణ కాలంలో వాటిని నిలుపుకోవడానికి ఆరాటపడే వారి ఆవేదనను ఆవిష్కరించిన కథ 'అనుబంధాలు'. ఒక ఇంట్లో పుట్టి ఒక్కటిగా పెరిగి ఎన్నో ఆశలు ఆశయాలతో ఎదిగిన తోబుట్టువులు పెళ్లి అయి తమ సంసారాలు ఏర్పడిన తరువాత స్వార్థపూరితులవడం సర్వసాధారణంగా మారింది. ఆ స్థితి నుండి తమ పిల్లలు బయటపడి అనుబంధాలను కష్టసుఖాల్లో దగ్గరగా ఉండాలని ఆశించిన పార్వతమ్మ అందుకు ఇంటిని వారధి చేయడం అభినందనీయం.

బామ్మ :

శ్రీకాశ్యప :

కథావాహిని - 2008 :

ఇతివృత్తం : బామ్మకు ఇద్దరు కొడుకులు. గ్రామంలో ఉన్న తన చిన్న కొడుకు దగ్గరే ఉంటున్నా బామ్మ కొన్ని కారణాల వల్ల కొంతకాలం పెద్ద కొడుకు వద్దకు వస్తుంది. పిల్లల్లో తానూ ఒకటై చాలా సరదాగా గడుపుతుంది. కోడలిపై చిరుకోపం చూపించినా తిరిగి వెళ్లేటప్పుడు నా కోడలు బంగారం అంటూ పొగిడి వెళుతుంది. అలా వెళ్ళిన బామ్మ కొంతకాలానికి చనిపోతుంది.

విశ్లేషణ : కుటుంబంలో పెద్దలూ పిల్లలు అందరూ కలిసి ఉంటే ఉండే సందడి ఎంత ఆహ్లాదకరంగా ఉంటుందో వివరించిన కథ బామ్మ. చిన్న చిన్న ఇబ్బందులు ఉన్నా ఎక్కువ సంతోషాలను మిగిల్చేది ఉమ్మడి కుటుంబాలేనన్న సత్యాన్ని ఆవిష్కరించింది. ప్రపంచీకరణ మాయలో పడి యువత కోల్పోతున్నది ఏమిటో తెలిపే ప్రయత్నం ఈ కథలో కనిపిస్తుంది.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 5(2), May 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

పెబ్బిలి హైమావతి కథాసాహిత్యం – స్త్రీ సమస్యలు

– పులి చిన్న బాబు, తెలుగు విభాగం, పరిశోధక విద్యార్థి, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు.

సమాజం అంటే భిన్న సంస్కృతులు, సంప్రదాయాలు ఉంటాయి. రకరకాలైన మనస్తత్వం వ్యక్తులు ఉంటారు. అందరూ సమాజ శ్రేయస్సు కొరకే కృషి చేస్తారు. సమాజాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూనే వుంటారు. సామాజిక శ్రేయస్సు కోసం పరితపించే వాటిలో సాహిత్యం ఒకటి. సమాజంహితం కోరుతుంది. కారణం సాహిత్యం సమాజంలోనేపుడుతుంది. అదిఏప్పడూ సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తుంది. సమాజానికి వ్యతిరేకమైందేదీ కూడా ఈ సమాజం ఆదరించదు. సామాజిక చైతన్యానికి సాహిత్యం ఎంతగానో తోడ్పడుతుంది. కావున నవల, నాటకం, కథ, కవిత్వం మొదలగు సాహితీ ప్రక్రియల ద్వారా ఎందరో సాహితీ వేత్తలు సమాజాన్ని సంస్కరించ టానికి ఎంతగానో కృషి చేశారు మరియు కృషి చేస్తునే ఉన్నారు. సమాజంలో ఉన్న సమస్యలను ఇతి వృత్తాలుగా స్వీకరించిన కథా రచయితలు ఎన్నో రచనలు చేశారు. వారిలో కందుకూరి వీరేశలింగం పంతులు గారు అగ్రగణ్యుడు. వీరు రచించిన "దిద్దుబాటు" తెలుగు సాహిత్యంలో మొట్ట మొదటి కథ. ఈ కథా ఇతి వృత్తంను సమాజం నుండి స్వీకరించారు. సమాజంలో ఉన్న సమస్యలకు తన కథా సాహిత్యం ద్వారా కొన్ని పరిష్కార మార్గాలను చూపించి సఫలీకృతులయ్యారు. ఆయన బాటలోనే అనేక మంది కథా రచయితలు నడిచి ఎన్నో అద్భుతమైన కథలను రచించారు. వారిలో చింతా దీక్షితులు, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, ముక్కపాటి నరసింహశాస్త్రి, చలం, కోడవటిగంటి కుంటుంబరావు, గోపీచంద్, బుచ్చిబాబు, పాల గుమ్మి, మల్లాది, బలివాడ కాంతరావు, మధురాంతకం రాజారాం మొదలగు కథా రచయితలు కథా సాహిత్యం ద్వారా ఈ సమాజానికి చేసిన సేవ చాలా గొప్పది. ఇలాంటి కథ రచయితలలో ఈతరం మేటి కథా రచయితలు ఎందరో ఉన్నారు. వారిలో పెబ్బిలి హైమావతి ఒకరు.

పెబ్బిలి హైమావతి నవల, కథ, నాటకం, కవిత్వం మొదలగు సాహితీ ప్రక్రియలలో విశేష కృషి చేస్తున్న రచయిత వీరు ఎన్నో వైవిధ్య భరితమైన రచనలు చేశారు. హైమావతి గారు విశాఖపట్నం జిల్లా పాటిపల్లి గ్రామంలో 1953 ఫిబ్రవరి16 తేదిన యేన్నెటి అప్పన్న, పైడితల్లి దంపతులకు ఆరోవ సంతానంగా జన్మించింది. అమెకు ముగ్గురు అన్నయ్యలు, ఇద్దరు అక్కలు. ఆఖరి సంతానం కావడం వల్ల ఎంతో అల్లారు ముద్దుగా పేరిగింది. వారిది చాలా సంప్రదాయ బద్ధమైన రైతు కుటుంబం వాళ్ళ పెద్దన్నయ్య యేన్నేటి రామారావు జిల్లా పరిషత్ ఇంజినీరు. రెండో అన్నయ్య అప్పారావు ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయుడు మూడో అన్నయ్య సత్యానారాయణమూర్తి ప్రొఫిసర్ మరియు కవి రచయిత పెద్దక్క ఇంజరపు అమ్మాజి చిన్నక్క భానుమల్లేశ్వరి ఇరువురు గృహిణులుగా స్థిరపడ్డారు.

హైమావతిగారు 1957సం॥లో అనకాపల్లిలో లక్ష్మీదేవి పేటలోని ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతిలో చేరింది. అక్కడ 5వ తరగతి వరకు పూర్తి చేసిన తరువాత అదే అనకాపల్లిలో 6 నుండి 9వ తరగతి వరకు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల యందు చదివింది. అమె 9వ తరగతిలో ఉన్నప్పుడే రచనా వ్యాసంగం పై ఆసక్తి కలిగింది. 1967సం॥లో "చెందిరిన మనసు" అనే పేరుతో కథా రచయితగా తన ప్రస్తానం ప్రారంబించారు. అమె ఇప్పటి వరకు 100 కు పైగా కథలు, 21 నవలలు, 10 కవితలు ఒక నాటకం రచించారు. తనకు 9వ తగతిలో ఉన్నప్పుడే వివాహం జరిగింది. కాబట్టి తన చదువును మధ్యలోనే ఆపివేయవలసి వచ్చింది. తన భర్త

ప్రోత్సాహంతో 1969సం॥ యస్.ఎల్.సి పూర్తి చేసింది. తరువాత 1986సం॥ ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి బి.ఏ. పబ్లిక్ ఆడ్మిని స్ట్రేషన్‌ను పూర్తి చేశారు.

హైమావతి గారి కధా వస్తువులన్నీ ఎంతో వైవిధ్య భరితంగా ఉంటాయి. మన చుట్టూ ఉన్న చిన్న చిన్న సమస్యలనే, సంఘటనలే తన ఇతి వృత్తలుగా ఎంచుకొని ఆసక్తి కరమైన రచనలు చేశారు. వీరి రచనలన్నీ దాదాపుగా దిన, వార, మాస పత్రికలలో ముద్రితాలే. వీరి రచనలలో ఎక్కువ భాగం కుటుంబ నేపధ్యంలో సాగినవి. ప్రతి మధ్య తరగతి కుటుంబంలో ఉండే సమస్యలు ముఖ్యంగా భార్యా భర్తల మధ్య అత్తా కోడళ్ళ మధ్య, వదిన ఆడపడుచుల మధ్య, అన్నదమ్ముల మధ్య తోడి కోడళ్ళ మధ్యగల వివాదాలు మనకు కనిపిస్తాయి. కేవలం వివాదాలే కాకుండా కుటుంబ సభ్యుల మధ్య అనురాగాలు, అప్యాయతలు, రక్త సంబంధాలు ఏవిధంగా పేన వేసుకుపోయాయో వారి కథలలో ఎంతో చక్కగా వివరించారు. అంతే కాకుండా స్త్రీ పట్ల అనుసరిస్తున్న సమాజిక కట్టుబాట్లు, వారు ఇంటా బయట ఏదుర్కొంటున్న సమస్యలను కళ్ళకు కట్టినట్లుగా ఎంతో అద్భుతంగా వివరించి స్త్రీల హృదయాలను గెలుచుకున్న గొప్ప రచయిత హైమావతిగారు.

హైమావతి కేవలం కుటుంబ సమస్యలనే కాకుండా అనేక సామాజిక, సమకాలీనా సమస్యలపై కూడా ఎన్నో విలక్షణమైన రచనలు చేశారు.'వరకట్నం' స్త్రీలపై జరిగే లైంగిక దాడులు, బాల్య వివాహలు మొదలగు అనేక సమస్యలపై 'కలమెత్తిన' స్త్రీ వాద రచయిత. హైమావతి ఇలాంటి అద్భుతమైన రచనలు చేయటానికి అమెకు ఎందరో సాహితీవేత్తలు స్ఫూర్తిని ఇచ్చారు. ఆస్ఫూర్తే అమెను ఒక మంచి రచయితగా నిలబెట్టింది. ద్వివేదుల విశాలాక్షి (మారిన విలువలు) గుడజాడ (కన్యాశుల్కం) కాశీపట్నం రామారావు (యజ్ఞం) రాచకోండ "గోవులోస్తున్నాయి జాగ్రత్త") మాదిరెడ్డి సులోచన (అగ్ని పరీక్ష) సి.ఆనందరామం (తపిస్వి) ఉన్నవ (మాలపల్లి) వట్టికోట ఆళ్వారస్వామి (ప్రజమనిషి) వానిరెడ్డి నీతాదేవి (మట్టిమనిషి) కో.క (చదువు) లత (తులసివీనం) యద్దీనపూడి (బంగారు కలలు) గోపీచంద్ (అసమర్థుని జీవితయాత్ర) కొమ్మూరి వేణుగోపాల్ (అలోచనలు ఒక యజ్ఞం) కొసల్యం శాంతినికేతన్, దేవరకొండ బాల గంగాధర్ తిలక్ (అమృతం కురిసిన రాత్రి) మొదలగు ఎందరో రచయితల స్ఫూర్తే ఇప్పుడు అమె గొప్ప రచయితగా ఉంది. "రచయితలకు ఒక సామాజిక బాధ్యత ఉన్నదని నేను స్రుసిస్తున్నాను.రచయిత సమాజిక మేలు చేయకపోయినా ఫర్వాలేదు. రచనల ద్వారా కీడు మాత్రం చేయకూడదని భావిస్తున్నాను. అదే అచరణలో పెడుతున్నానని" రచయిత తనకు కవితా హృదయం ఉందని అర్థమౌతుంది.ఆ భాద్యతతోనే అమె స్త్రీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఇతివృత్తాలుగా స్వీకరించి ఎన్నో రచనలు చేశారు. వాటి ద్వారానే పరిష్కార మార్గాలను కూడా సూచించారు.

భారతీయ పురుషాదిక్య సమాజంలో స్త్రీలను రెండవ తరగతి పౌరులుగా చూడబడతారు. ఇంటా బయట వారు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇలాంటి ఏన్నో స్త్రీ సమస్యలను చక్కగా వివరించారు. నా అన్న వారిని కోల్పోయి సమాజంలో ఓంటరిగా బ్రతుకుతున్న స్త్రీల సమస్యలు వర్ణనా తీతం. అలాంటి ఓ ఓంటరిమైన శ్రావణి (కంచే చేనుమేస్తే) కథలో రచయిత్రి ఎంతో చక్కగా వివరించింది. ఒక కారు ప్రమాదంలో శ్రావణి తల్లిదండ్రులు చనిపోయారు. అక్క ఆస్ట్రేలియాలో స్థిరపడింది. ఒక కారు ప్రమాదంతో శ్రావణికి కష్టాలు ఎదురయ్యాయి. సమాజంలో ఓంటరి ఆడపిల్ల పరిస్థితి ఎంత దారుణంగా వుంటుందో మనకు తెలుసు. దాదాపుగా శ్రావణి కూడా అలాంటి సమస్యలను ఎదుర్కొంది. ఎన్నో అవమానాలను చవిచూసింది. నీడ కల్పించారు. ఆమె సమస్యలకు ఓ పరిష్కారం లంబించిందని సంతోషపడింది.తనకు ఒక కుటుంబం అండ ఆధారం చెరదీసిన నాగభూషణంతో పాటు ఈ సమాజానికి

కూడా బుద్ధి చెప్పిన గోప్ప ధైర్య వంతురాలు శ్రావణి తన జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎంతో ధైర్యంగా ఎదుర్కోని ధైర్యవంతురాలు శ్రావణి కాబట్టి సమస్యలు మనకు ఎదురవుతుంటాయి. కాని ఆధైర్యపడకూడదు. ఆత్మహత్యల వైపు ప్రెరేపితం కాకుండా ధైర్యంగా ఎదుర్కొన గలగాలి అని బుజువు చేసింది శ్రావణి.

నేటి కాలంలో స్త్రీలకు సమస్యలు, ఇంటా, బయటే కాదు ఏ రూపంలోన్తేనా ఎదురవుతూనే ఉన్నాయి. భర్త, అత్తమామలు, ఆడపడుచులవల్లే కాదు తోబుట్టువుల వల్లే కావచ్చు లేదా చవతి తల్లి వల్ల కావచ్చును. స్త్రీకి సమస్యలు పరిపాటి అయ్యాయి చిన్నతనంలోని తల్లీని కొల్పోయిన అమాయకురాలైన అపర్ణ (అపర్ణ)కు సవతి తల్లీ నీలవేణి రూపంలో నరక కూపంలో చిక్కుకుంది అపర్ణ ఉదయం లేచిన దగ్గర నుండి గొడ్డుచాకిరి చేస్తుంది. ఇంట్లో అన్నీ పనులు చేసిన తల్లీ ఏదో విధంగా హింసిస్తూనే వుంటుంది. అమెను స్కూల్‌కి పంపించడ కుండ అమెకు ఎన్నోరకాలైన సమస్యలను సృష్టించి ఆ పసిపిల్లను శారీరకంగా హింసిస్తుంది. అయినా అపర్ణ స్కూల్‌కి వెళ్ళడం మానలేదు స్కూల్ మాన్పించి బాల్య వివాహం చేయ్యాలని అమెకు దురాశేపుట్టింది ఆ పెళ్ళి ద్వారా ఎదురు కాట్నం తీసుకోవటానికి సిద్ధపడింది నీలవేణి. సవతి తల్లీ ఇంత కర్కషంగా వుంటుందని నిరూపించింది. ఇంటిల్లాపాది పనులు చేయించేది. కడుపు నిండా అన్నం కూడా పెట్టెది కాదు. నిత్యం నరకం చూపించింది. కనీసం అవిటి పిల్ల అనే జాలి కూడా లేకుండా ఎంతో దారుణంగా ప్రవర్తించింది. ఎంతో చక్కగా చదువుకునే పిల్లలకు పెళ్ళి చేయ్యాలనే నీచమైన అలోచనలు చేసి భర్త కృష్ణమూర్తి చావుకి కారణమైంది. అపర్ణను తీవ్రంగా చిత్రహింసలు పెట్టి ఇంటిలో నుండి గెంటివేసింది. అమెను అనాదను చేసింది. అపర్ణ గురువు గారు కృష్ణ ప్రసాద్ గారి సహాయంతో బాగా కష్టపడి చదివింది. చివరకు ఒక పెద్ద డాక్టరు అయ్యింది. అపర్ణ తన సమస్యలన్నింటిని పరిష్కరించుకుని జీవితంలో స్థిరపడింది. చివరకు ఎవ్వరీ చేత ఇంట్లో నుండి గెంటి వేయబడిందో ఆ సవిత తల్లి నీలవేణికి భయంకరమైన రోగం వచ్చి ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు తన తల్లీ ప్రాణాలను కాపాడింది డా॥అపర్ణ ఒక స్త్రీగా బాల్యం నుండి ఎన్నో సమస్యలను ధైర్యంగా ఏదుర్కోని జీవితంలో నిలద్రోక్కుకుని ఏందరో నిరుపేదలకు ఉచిత వైద్య సేవలను అందించడమే కాకుండా తనును చిత్రహింసలు పెట్టిన సవతి తల్లీని కూడా రక్షించి పునర్ జన్మను ప్రసాదించిన మహోన్నతమైన వ్యక్తి అపర్ణ.

ఆడ పిల్లల పట్ల సమాజం వివక్షతను చూపించడం సహాజం కాని పద్మ జీవితంలో తన కన్న తండ్రి నారాయణ రావు (మీ బిడ్డనే కద నాన్నా) కన్న కూతురు పట్ల వివక్షతన చూపించడం ఎంతో దురదృష్టకరమైన విషయం. పద్మ బాగా కష్టపడి చదవి చిన్న వయస్సులోనే ఉద్యోగం సంపాందించింది. కాని తండ్రి నారాయణ రావుకి అంతగా అనందాన్ని ఇవ్వలేకపోయింది. కాని తన కోడకు సునీల్‌కి ఉద్యోగం వచ్చినప్పుడు తండ్రి ఎంతో ఆనందించాడు. ప్రతి చిన్న విషయంలో కూతురిని హేళన చేయడం. మనస్సు బాధపడే విధంగా మాట్లాడం జరుగుతుంది. కారణం కోడకు మీద ఉన్న అభిమానం అంతే కాకుండా పుత్రుడు అంటే పున్నామ నరకం నుండి తప్పిస్తాడనే నమ్మకం అమె పట్ల వివక్షతకు కారణం కాని చివరి దశలో కోడుకు -కోడలు నారాయణరావును ఆదరించకుండా ఇంట్లో నుండి గెంటి వేసినప్పుడు కూతురు పద్మ కన్న తండ్రిని కడుపులో పెట్టుకుని చూసుకుంది పద్మ... పద్మకు తన తండ్రి నుండి ఎన్నో అవమానకరమైన సంఘటనలు జరిగినప్పటికీ ఏప్పుడూ ఆ ధైర్యపడిలేదు. ధైర్యంగా ఎదుర్కొని తన తండ్రి కళ్ళు తేరిపించిన మంచి ఆదర్శ పాత్ర పద్మ.

స్త్రీలకు ఎంతో పట్టుదల ఓర్పు ఎక్కువ జీవితంలో ఎన్నో సమస్యలు వస్తాయి. సమస్యలకు కుంగిపోకుండా

తన జీవిత ఆశయంపై దృష్టిని కేంద్రీకరించి అనుకున్నది సాధించేవరకూ ఎంతో ఓర్పుతో నేర్పుతో సాదిస్తారు. వైదేహి (కల నిజమైన వేళ) కూడా తన చిన్న తనం నుండి కుటుంబ, ఆర్థిక సమస్యలతో ఎన్నో కష్టాలు పడింది. పేదరింకం అమెను శాపంగామారింది. తను డాక్టరు అవ్వాలని ప్రగాఢంగా కొరుకుంది. కాని విధిలేని పరిస్థితు లలో పెళ్ళి చేసుకుంది అంతటితో జీవితం ముగ పోయిందని నిరాశపడలేదు. కలలుకనండి. వాటిని సాకారం చేసుకొండి "అన్న డా॥ అబ్దుల్ కలాం గారి సూర్తిని నమ్మింది. తాను సాధించలేనిది తన కూతరు ద్వారా తాను అనుకున్నది సాధించుకుంది వైదేహి.

పెబ్బిలి హైమావతిగారు తన కథా సాహిత్యం ద్వారా ఎన్నో ఆదర్శ వంతమైనపాత్రలను సృష్టించి ముఖ్యంగా స్త్రీలు ఇంటా బయటా వారు ఎదుర్కొనే సమస్యలు వాటికి పరిష్కార మార్గాలను చూపించారు వాటిలో మహిత (ఓ రాజశేఖరం కథ), సంగీత (చేజారితే తిరిగిరానిది జీవితం), మాధురి (తప్పెవరిదీ) లాస్య (మదిలోని మోహనరాగం) గాయిత్రి (ఆత్మవిశ్వాసం జతగా), సరళ (మీ బిడ్డగా పుట్టాలని) ఇలా ఎన్నో ఆద్భుతమైన కథలలో స్త్రీ యొక్క గోప్పతనాన్ని, ఆమె ఔనత్యాన్ని ఎంతో ఆద్భుతంగా చిత్రించింది రచయిత్రి ఆ పాత్రలే సమాజానికి ఎంతో ఆదర్శం.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 5(2), May 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

వేమన తిరువళ్ళువర్ : తులనాత్మక పరిశీలన

– డా॥. సిహెచ్. సావిత్రి, తమిళ విశ్వ విద్యాలయం, తంజావూరు.

Abtruct :

Ethical texts have a special place in the history of Indian literature. Moral texts have appeared in those languages with the intention that people should adapt their way of life to the path of righteousness. The main purpose of this research paper is to compare the Vemana in Telugu and Thiruvalluvar in Tamil. This paper describes the authors of these two books, the period of the book, the structure of the book, the methods used to teach morality, and the semantic similarities between the two books.

Key Words : నీతి గ్రంథా Ethical Text, పద్ధతులు - Techniques, గ్రంథ విశిష్టత - speciality of the Book, గ్రంథ నిర్మాణం - structure of the Book, నీతి భోధనలు - moral teaching, అంతర్ నిర్మాణం - Internal structure, బాహ్య నిర్మాణం - external structure,

భారతీయ సాహిత్య చరిత్రలో నీతి గ్రంథాలకు ప్రత్యేక స్థానం ఉన్నది. ప్రజలు నీతి మార్గంలో తమ జీవన విధానాన్ని మలచుకోవాలనే ఉద్దేశంతో ఆ యా భాషల్లో నీతి గ్రంథాలు వెలువడ్డాయి. తెలుగులో వేమనచే రచింపబడ్డ వేమన శతకాన్ని, తమిళంలో తిరువళ్ళువరుచే రచింపబడ్డ తిరుక్కురళును తులనాత్మకంగా పరిశీలించడం ఈ పరిశోధనా పత్ర ముఖ్య ఉద్దేశం. ఈ రెండు గ్రంథాల గ్రంథకర్తల పరిచయం, గ్రంథ కాలం, గ్రంథ నిర్మాణం, నీతి భోధనకు పాటించిన పద్ధతులు, రెండు గ్రంథాల్లోని అర్థ బేధా సాదృశ్యాలు వంటి అంశాల్ని ఈ పత్రం వివరిస్తుంది.

గ్రంథ కర్తల పరిచయం :

వేమన సుమారు 1652 - 1730 మధ్య కాలంలో జీవించాడు. ఈయన కొండవీటి రెడ్డి రాజ వంశానికి చెందిన వారని, గండికోట దుర్గాధిపతులలో సంబంధం కలిగిన వారని అంటారు. సి.పి.బ్రౌన్ చెప్పిన ప్రకారం ఇతను జంగమ కులానికి చెందిన శివకవి. ఇంకొక పరిశోధన ప్రకారం కడప మండలలోని ఒక చిన్న పల్లెలో మధ్య తరగతి కులస్థులకు జన్మించారని అంటారు1. ఈయన ప్రజాకవి, సంఘ సంస్కర్త. వానకు తడవని వారు, ఒక్క వేమన పద్యం కూడా రాని తెలుగువారు ఉండరని లోకోక్తి. వేమన పద్యాలు వందల సంవత్సరాల వరకు గ్రంథస్థం కాకుండా కేవలం సామాన్యుల నోటనే నిలిచి ఉండేవి. 1731లో ఫాదర్ లేగాక్ తొలిసారిగా వేమన పద్యాలు సేకరించాడని పరిశోధకుల భావన. 1816లో ఒక ఫ్రెంచి మిషనరీ తర్వాత సి.పి.బ్రౌన్ ఎన్నో వేమన పద్యాలు సేకరించారు. తాను వేమనను కనుకొన్నానని బ్రౌన్ దొర సాధికారికంగా ప్రకటించుకున్నారు. అతను 600 పద్యాలను సేకరించి వాటిని లాటిన్, ఆంగ్ల భాషల్లోకి అనువదించారు. బ్రౌన్ ద్వారా వేమన పద్యాలు 1839లో పుస్తక రూపంలో తొలిసారి వెలుగులోకి వచ్చాయి. అలాగే హెన్రీ బ్లూ చాంస్ 1897, విలియం హెూవర్ట్ కాంబెల్ 1910, జి.యు. పోవ్, సి.ఈ.గోవర్ వంటి ఆంగ్ల సాహితివేత్తలు వేమనను లోక కవిగా కీర్తించారు.

తిరుక్కురళును రాసిన గొప్పవ్యక్తి తిరువళ్ళువర్. ఈయన కవి, తాత్వికుడు. ఈయన కృతికి దశనామాలు ఉన్నట్లే, ఆయనకు కూడా దశనామాలు కలగడం విశేషం. పెరునావలర్, (మహా పండితుడు), నాయనార్ (పూజ నీయుడు), దెయ్యప్పులవర్ (దైవాంశ శంభూతుడైన కవి) వంటివి. వళ్ళువర్ అనే మాటకు విభిన్నార్థాలు ఉన్నాయి. ఆది ద్రావిడులలో పురోహిత వృత్తిని అవలంబించిన వారికి వళ్ళువులనే వ్యవహార నామం ఉంది. శకునాలు ఆధా

రంగా చేసుకొని భవిష్యత్తుని ఊహించి చెప్పేవారికి వళ్ళువులని వ్యవహరిస్తారు. ప్రాచీనకాలంలో గజా రూఢులై నాగరా మొగిస్తూ రాజాజ్ఞల్ని తెలియజేసేవారిని వళ్ళువులనేవారు. మరి ఈ వళ్ళువర్ ఏ వర్గానికి చెందిన వాడో చెప్పలేము. కొందరి దృష్టిలో ఆయన శైవుడు జైన మతావలంబకుడని కొందరి నమ్మకం. ఆయన కాలం గురించి కూడా భిన్నాభిప్రాయాలు లేకపోలేదు. మదరాసు మైలాపూర్లో ఆయన జన్మించినట్లు కొందరు చెప్పగా, మధురలో ప్రభవించినట్లు కొందరు చెబుతారు. మైలాపూర్లో ఆయన పేరుతో ఒక చిన్న గుడి ఉండడం పేర్కొనదగిన విషయం. ఏది ఎలా ఉన్నా, వళ్ళువర్ అతి ప్రాచీనుడని, క్రీస్తుశకం తొలి మూడు శతాబ్దులలో ఆయన జీవించి వుండవచ్చునని చెప్పవచ్చు (రాధా కృష్ణ శర్మ,చల్లా).

ప్రపంచంలోనే అత్యధికంగా అనువదింపబడ్డ గ్రంథాల పట్టికలో తిరుక్కురళు మూడవస్థానాన్ని అలంకరించుకొన్నది. ఇప్పటిదాకా ఈ గ్రంథం 107 భాషల్లో అనువదింపబడింది. ఈ గ్రంథాన్ని ప్రాచ్య పాశ్చత్య భాషలవారు తమ తమ భాషల్లోకి అనువదించుకున్నారు. ఆంగ్లం, ఫ్రెంచి, లాటిన్, జర్మన్, రష్యన్, జపనీస్, మొదలైన భాషల్లోకే కాకుండా సంస్కృతం, తెలుగు, కన్నడం, మలయాళం, వంటి ప్రాచ్య భాషల్లోనూ అనువదించడం జరిగింది.

యఫ్. డబ్ల్యూ, ఎల్లిస్, డబ్యూ. హే. డ్రూ, రెవరెండ్ జి.యు.పోప్, వి.వి.యన్. అయ్యర్, రాజాజీ మొదలైనవారు కురళుని ఆంగ్లంలోకి అనువదించారు. శ్రీయుతులు కనువర్తి వెంకటరామ విద్యానందనాథుడు, చొక్కమ్ నరసింహులు నాయుడు, గరిమెళ్ళ సత్య నారాయణ, ముదికంటి జగన్నాథశాస్త్రి, పూతలపట్టు శ్రీరాములు రెడ్డి, శొంఠి శ్రీపతి శాస్త్రి, చల్లా లక్ష్మినారాయణ శాస్త్రి, చే.రామాలింగాచార్య, సాధన వీరాస్వామి నాయుడు, యామిజాల పద్మనాభస్వామి, అన్నే బుచ్చి బాబు, దూతవారి జగన్నాథం, ఆరుద్ర, చల్లా రాధాకృష్ణ శర్మ, జయప్రకాశ్ మొదలైనవారు పూర్తిగానో లేక కొన్ని అధ్యాయాలనో తెలుగు చేశారు. తెలుగు అనువాదకుల్లో చాలమంది తమిళ మూలం నుంచే అనువదించడం పేర్కొనదగిన అంశం. (రాధా కృష్ణ శర్మ, చల్లా)

గ్రంథ విశిష్టత :

వేమన పద్యాలలో ఎక్కువగా లోక నీతులు, సామాజిక చైతన్యానికి సంబధించినవి ఉంటాయి. అతను స్పృశించని అంశమంటూ లేదు. సమాజంలోని అన్నీ సమస్యలు, భిన్న కోణాల్లోంచి దర్శించి, ఆ చర్య, వైశిష్ట్యాన్ని, వేమన తమ పద్యాలలో ప్రదర్శించారు. కుటుంబ వ్యవహారంలోని లోటుపాట్లు, మతం పేరిట జరుగనున్న దోపిడీలు, విగ్రహారాధనను నిరసించడం, కుహనా గురువులు, దొంగ సన్యాసులు ఒకటేమిటి కనిపించిన ప్రతి సామాజిక అవ్యవస్థితం మీద వేమన కలం ఝుళిపించాడు. ఈ పద్యాలకు బహుళ ప్రచారం లభించడానికి కారణాలు చాలా ఉన్నాయి. సామాన్య నీతులను ప్రజల హృదయాల్లో హత్తుకొనేటట్లు వారికి పరిచయమైన భాషల్లో స్పష్టమైన రీతిలో సూటిగా, తేటగా శక్తివంతంగా వ్యక్తీకరించడం, సామాన్యులైనవారిలో తనను ఒకనిగా భావించుకొని నీతి ఉపదేశం చేయడం వేమన నీతులలోని ప్రధాన గుణం. సునిశితమైన హాస్య, వ్యంగ్య, అధిక్షేప, చమత్కృతులలో కల్పించి, నవ్వించి ఎదుటివారి లోపాలను, తన లోపాలను, గుర్తెరిగి ఉపదేశించిన రీతిని గమనించేటట్లు చేసే శైలిని ఆయన ప్రదర్శించారు. సామాన్యులు మనోజ్ఞులు అయిన ఉపమాన దృష్టాంతాలతో సూక్తి ప్రాయంగా నీతులను బోధించారు.

గ్రంథ నిర్మాణం :

ఏ గ్రంథానికైనా బాహ్య నిర్మాణం, అంతర్ నిర్మాణ మనేది ఉంటుంది. వేమన, తిరుక్కురళులోను ఈ నిర్మాణ విధానాన్ని చూడవచ్చు.

వేమన శతకం బాహ్య నిర్మాణం :

1. శతకం అంటే వంద. వేమన శతకం 100 పద్యాలతో కూడినది.

2. నాలుగు పాదాలు గలది
3. ఆట వేలాది అనే పద్య నిర్మాణంలో కూర్చబడింది
4. అన్నీ పద్యాలలోనూ చివరి పాదం ఒకేలా ఉంటుంది. దీనిని మకుటం అని అంటారు.
5. ఇందులో ఎటువంటి విభాగాలు లేవు
6. పద్యాల్లో చెప్పబడ్డ అంశాల్ని బట్టి, వ్యాఖ్యాల్ని బట్టి కొన్ని అంశాలుగా పరిగణించవచ్చు. వాటిని క్రింది పట్టికలో తెలుసుకుందాం.

సంఖ్య	అంశం	పద్య సంఖ్య	మొత్తం
1	మంచి వస్తువు	1 - 2	2
2	చిత్త శుద్ధి	3 - 4	2
3	సజ్జనుడు	5 - 6	2
4	అల్పుడు - సజ్జనుడు	7 - 9	3
5	పిరికివాడు	10	1
6	గుణము	11	1
7	గుణవంతుడు - గుణహీనుడు	12 - 15	4
8	కుత్సితుడు	16 - 17	2
9	హీనుడు	18 - 19	2
10	అల్పుడు	20 - 23	4
11	ఖలుడు	24 - 28	5
12	నిలువ దగని చోటు	29	1
13	తామసము	30	1
14	కోపము	31	1
15	స్థాన బలిమి	32 - 43	2
16	కలిమి	35 - 50	16
17	ప్రపంచం	51 - 100	50
	మొత్తం	**100**	

తిరుక్కురళ్

తిరుక్కురళ్ మూడు విభాగాలు. వాటి వివరణ క్రింది పట్టికలో -

తిరుక్కురళ్													
ధర్మ భాగం					అర్థ భాగం							కామ భాగం	
అంశం	ముదుమాట	కుటుంబం	సన్యాసం	విధి	రాజకీయం	మంత్రిత్వం	దుర్గము	ధనార్జన	సైన్యం	స్నేహం	పౌరసత్వం	ప్రేమత్వం	శీలత్వం
అధ్యాయాలు	1 - 4	5 – 24	25-37	38	39-63	64 – 74	75	76	77-78	79 - 95	96-108 -	109 - 115	116 - 133
కురళులు	40	200	130	10	250	110	10	10	20	170	130	**70**	180

- ■ ద్విపద
- ■ మొదటి పాదంలో నాలుగు పదాలు, రెండవ పాదంలో మూడు పదాలు
- ■ ఒక్కొక్క అధ్యాయంలోనూ పదేసి కురళులు

అంతర్ నిర్మాణం :

- ♦ వేమనా పద్యాలు ఒక్కొకటి ఒక్కొక్క విషయాన్ని తెలియజేసే విధంగా ఉంటుంది
- ♦ ఈయన నీతిని బోధించే విధానంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా, ప్రశ్నార్థకంగా, పోలికతో, బోధించే విధంగా ఇలా కొన్ని పద్ధతులు కనబడుతున్నాయి.
- ♦ తిరుక్కురళ్ ఒక్కొక్క అధ్యాయంలోను పదేసి ద్విపదలు ఉన్నాయి
- ♦ వాటిలో విషయాన్ని చాలా నయంగాను, సున్నితంగానూ చెప్పే రీతిలో ఉంటుంది
- ♦ తొమ్మిది, పదవ కురళులో చెప్పదలచిన విషయాన్ని కొంచెం కటువుగా, బలవంతం పెట్టె విధంగానూ ఉంటుంది (తిరునావుక్కరసు.క.త. పుట:110)
- ♦ ఉదాహరణకు అవివేకం (పేదమై) అన్న అధ్యాయంలో తిరువళ్ళువర్ అనుసరించిన పద్ధతులు -
- ■ మొదటి రెండు కురళులో 'అవివేకం' అన్న దానికి నిర్వచనం తెలిపారు
- ■ మూడు,నాలుగు కురళులో 'అవివేకం' యొక్క ప్రత్యేక రకాల్ని

- ఐదు, ఆరు కురళులో 'అవివేకం' వలన కలుగు ప్రయోజనాలు
- ఏడు, ఎనిమిది కురళులో అవివేకి యొక్క ధన ప్రయోజనాన్ని
- తొమ్మిదో కురళులో అవివేకి ప్రవర్తన
- పదవ కురళులో పండితుల మధ్య అవివేకి

ఈ విధంగా ఒక్కొక్క అధ్యాయంలోనూ విషయాన్ని వివరించినట్లుగా ఉంటుంది.

అర్థ సామ్యం :

వేమన వళ్ళువర్ ఇద్దరు కూడా వారు జీవించిన సమాజానికి తగ్గట్లుగా నీతిని బోధించినను, వారి ఇరువురి మధ్య అర్థ సామ్యం కనబడుతుంది. వాటిలో కొన్ని -

అంశం	వేమన శతకం	తిరుక్కురళ్
స్థల నిర్ణయం	1. నీళ్ళలోన మొసలి నిగిడి ఏనుగు దీయు బయట కుక్కచేత భంగవడును స్థానబలిమి గాని తన బలిమి కాదయా 2. నీళ్ళలోన ఓడ నిగిడి తిన్నగా ప్రాకు బయట మూరడైన పారలేదు నెలవు తప్పుచోట నేర్పరి కొరగాడు	1. గెలుచును మొసలి నీళుల నున్న బీ దాని గెలుచు అన్యములు నీళుల లేని యెడల (495) 2. ఆయుధహస్తుల నణచిన హస్తి మాయు, వంకమున గో మాయువు వలన (500)
సహచరిణి	1. ఆపదైన వేళ అరసి బంధుల జూడు భయముపేళ చూడు బంటుతనము పేదవేళ చూడు పెండ్లాము గుణము 2. ఆలిమాటలు విని యన్న దమ్ముల బాసి వేరే పోవువాడు వెర్రివాడుకుక్కతోక బట్టి గోదావరి ఈదునా	1. కనగా చెర యగునో వనితాకు రక్ష, తనదు శీలమ్మెపో తనకాగు రక్ష (57) 2. సతీ శీలవతి కానీ పతి చనునే మృగ పతి రీతి, నిందించువారి దేవతల లోకమున
విద్య	1. హీనుడెన్ని విద్యలను నేర్చిన గాని ఘనుడు గాడు హీన జనుడే కానీ పరిమళములు మోయు ఖరము తా గజమౌనే 2. విద్యాలేనివాడు విద్యాధికుల చెంత నుండినంత పండితుండు కాడు కొలని హంసలకడ కొక్కెర యున్నట్లు	1. కడు పఠింపక ప్రసంగము చేయ సభను, గడులు గీయని పలకను ఆడినట్లు (401) 2. కలవారి ముందు పేదలవోలే, చదువ రుల ముందు లేనివారు నిలబడుదురు (395)


అంశం	వేమన శతకం	తిరుక్కురళ్
వ్యర్థ సంపద	1. ధనము కూడబెట్టి దానంబు సేయక తాను తినక లెస్స దాచుకొనగ తేనెటీగ గూర్చి తెరువరికియ్యదా	1. ధనహీనులకు సాయ మొనరింప నతని ధన, మొంటిమై వృద్ధ వనితయౌ పడుచు (1007) 2. నచ్చని వాని ధనము పల్లె నడుమ పిచ్చి చెట్టొకటి పండ్లిచ్చిన కరణి (1008)

లోకంలో చాలా మందికి ఎక్కువ సంపద ఉండాలి అనే ఆశ ఉంటుంది. ఇలా చేర్చిపెట్టిన సంపదను కొందరు మాత్రమే మంచి కార్యాలకు ఖర్చు చేస్తారు. కొందరు సంపద అధికమైన కొద్ది పీనాసి తనం కూడా అధికమవుతుంది. చివరికి వారి అవసరాలకు కూడ ఖర్చు పెట్టుకోకుండా ఉంటారు. అట్టివారిని లోభి, పిసినారి అని సమాజం అంటుంది. ఇలా కూడా బెట్టిన ధనాన్ని ఎవరికి ఇవ్వక, తాను ఖర్చు పెట్టుకొనక ఉన్న లోభిని గురించి ఇరు భాషా కవులు తమ గ్రంథాల్లో చెప్పి యున్నారు. ఉదాహరణకు, వేమన,

తాను కూడబెట్టి ధర్మంబు చేయక
తాను తినక లెస్స దాచుకొనక
తేనెటీగ కుర్చీ తెరువరి కియ్యదా?
విశ్వధాభిరామ వినర వేమా!

తేనెటీగలు తాను చేర్చి పెట్టిన తేనెను బాటిసారులకు దారబోసినట్లు, లోభి తాను చేర్చి పెట్టిన ధనమును తాను ప్రయోగించక, ఇతరులకు ఇవ్వక చనిపోవడం జరుగుతుంది అని వేమన లోభి మనస్తత్వాన్ని తేనెటీగలతో పోల్చి చక్కగా చెప్పాడు.

తిరుళ్ళువర్ పైన పట్టికలో తెలిపిన దారిద్రులకు ధన సహాయము చేయని ధనము, ఒంటరి జీవితము గడిపి మహా సుందరి వృద్ధురాలైనట్లుండును (1007), ఇతరులకు సహాయపడని కారణమున, ఎవరికిని నచ్చని వాని ధనము ఊరి మధ్యనున్న విష వృక్షము (పిచ్చి చెట్టు) పండినట్లుగా ఉంటుంది(1008) కురళులు ఉదాహరణలు. లోభి మనస్తత్వాన్ని తెలియ పరచడంలో ఇద్దరు కూడా ఏకాభిప్రాయం కలిగిన వారుగా ఉన్నారు. అయినా ఉపమానాల్లో ఇద్దరిలో కూడా బేధం కనబడుతుంది.



పైన చెప్పినటువంటి ఉపమానాలు ద్వారా తిరువళ్ళువరుకు పెళ్ళి అయి, వాసుకి అనే భార్య కూడా ఉంది. వళ్ళువర్ కుటుంబ జీవితంలో ఉన్నప్పుడు ఆయన చుట్టూ బందువులు ఉండి ఉంటారు. ఆ బందువుల్లో ఏదో ఒక అమ్మాయి పెళ్లి కాకుండా ఒంటరి బ్రతుకు బ్రతికి వుండవచ్చు. అలా జీవిస్తున్న అమ్మాయిని కనిపెట్టి, దాని ఒంటరి జీవితాన్ని వళ్ళువర్ లోభికి ఉపమానంగా వాడివుండవచ్చు. ఇలానే పైనున్న పద్యాలు.

రెండవ కురళులో ఊరు మధ్యలో పండిన విష ఫలం అని ఉపమానాన్ని ప్రయోగించాడు వళ్ళువర్. దీనికి కారణం, ఇండకు మునుము చెప్పినట్లుగానే వళ్ళువర్

కుటుంబం అనే సమూహంలో ఉన్నాడు. పలు కుటుంబాలు చేరితే ఊరవుతుంది. ఆ ఊరికి నడుమ మంచి విషయాలు ఉంటే అవి ఆ ఊరి ప్రజలకు పనికి వస్తుంది. చెడ్డ విషయాలు ఉంటే అది ఎవరికి ప్రయోజన పడదు. అందుకే విష వృక్షాన్ని వళ్ళువర్ ఊరి నడుమ తెచ్చి పెట్టి, దానితో లోభి దగ్గరున్న ధనంతో పోల్చి చెప్పాడు.

పై విధంగా తెలుగు తమిళ గ్రంథ కర్తలు ఇరువురు కూడా సమకాలికులు కాకపోయినా, గ్రంథ నిర్మాణంలో తేడాలున్నా, నీతిని బోధించే విధానంలో చాలా వరకు ఒకేలాంటి పద్ధతుల్ని ప్రయోగించారనే చెప్పాలి. ఇరువురి పద్యాల్లో అర్థరీత్యా చాలావరకు సామ్యం కనబడిన, వాడబడ్డ ఉపమానాల్లో బేధాలు కనబడుతున్నాయి. చివరిగ, తమిళులు ప్రపంచమంతట తిరువళ్ళువరును వ్యాపింపచేసినట్లుగ, మన తెలుగువారు కూడా వేమనను విశ్వ వ్యాప్తం చేయాలన్నది ఆకాంక్ష.

ఉపయుక్త గ్రంథాలు :

1. రాధాకృష్ణ శర్మ. చల్లా(1989) : లక్ష్మీ నారాయణ గ్రంథమాలా ప్రచురణ
2. శాస్త్రి.ద్వా.నా.(2001): విశాలాంధ్ర ప్రచురణ, హైదరాబాదు
3. వెంకట శేషకవి.అనుముల (1983): వేమన శతకము వ్యాఖ్య, బాల సరస్వతి బుక్ డిపో, చెన్నై
4. శివశంకరన్.వ (2014): తిరుక్కురళ్ తని పొరుళ్, పొదికై ప్రచురణ, 6వ ఎడిషన్
5. తిరుమలై. మ.(2014): ఒప్పిలక్కియమ్(తులనాత్మక సాహిత్యం), చెల్లప్పా ప్రచురణ, మదురై
6. కార్తీకేయన్.ఆ.(2005): అగరం ప్రచురణ, తంజావూర్

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 5(2), May 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

విడదల సాంబశివరావు – భక్తి కవిత్వోద్యమం

– **టి. డేవిడ్‌రాజు,** తెలుగు విభాగం, పరిశోధక విద్యార్థి, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు.

సమకాలీన తెలుగు సాహిత్యాభివృద్ధికి విశిష్టకృషి చేస్తున్న తెలుగు సాహితీవేత్తలలో విడదల సాంబశివరావు ఒకరు.నవల, కథ, కవిత్వం, నాటకం మొదలగు తెలుగు సాహితీ ప్రక్రియలలో విశేష కృషి చేస్తున్న వీరు సదా చిరస్మరణీయులు. ప్రస్తుత సమాజంలో వున్న సమస్యలను పరిష్కరించటానికి సాహితీరంగం ద్వారా విడదల వారు తమ వంతు బాధ్యతను ఎంతో సక్రమంగా నిర్వరిస్తూనే ఉన్నారు. ఒకవైపు సాహితీసేవ మరోవైపు సామాజిక, రాజకీయ సేవలో తలమునకలై వున్నారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ప్రతినిత్యం మన చుట్టూ జరుగుతున్న ఏదో ఒక సమస్యను ఇతివృత్తంగా స్వీకరించి ఎన్నో అద్భుతమైన రచనలు చేశారు. వారు ఎంచుకున్న ఇతివృత్తాలు, మలచిన పాత్రలు ఆయనకు ఎలేని కీర్తిప్రతిష్టలు తీసుకొచ్చి ఓ మంచి రచయితగా నిల బెట్టాయి. ముఖ్యంగా విడదల వారు భక్తి కవిత్వం ద్వారా ఎంతో మధురమైన కవిత్వం వ్రాశాడు. వీరి కవిత్వం భక్తులకు - భగవంతునికి అనుసంధానంగా వ్యవహరించ బడింది. విడదల వారు స్వయాన శ్రీశ్రీశ్రీ భగవాన్ పుట్టపర్తి సత్యసాయి బాబా భక్తుడు కావడం వల్ల ఆయన బాబా భక్తిలో పూర్తిగా నిమగ్నమై ఎన్నో అద్భుతమైన కవిత్వాలు వ్రాశాడు. ''శైవభక్తితత్వం'' తెలుగు సాహిత్యంలో మొట్టమొదటి భక్తి కవిత్వోద్యమం. ఇది ఆంధ్రప్రదేశ్‌లో ఇక్ష్వాకుల కాలం నుంచి ప్రారంభమైంది. ఆ తరువాత ఎందరో సాహితీవేత్తలు భక్తితత్వాన్ని ప్రబోధిస్తూ వచ్చారు. మధ్యయుగ కాలంలో శంకరాచార్య, మధ్వాచార్య, కెఫీరు, మీరాబాయ్ గురనానక్, చైతన్య వాసుదేవ్ మొదలగువారు భక్తితత్వాన్ని ప్రబోధించారు. ఆ తరువాత కాలంలో సాహితీవేత్తలు ఎన్నో అద్భుతమైన భక్వి కవిత్వాలు వ్రాశారు. వారిలో శ్రీనాథుడు, దూర్జటి, తెనాలి రామలింగం, నన్నచోళుడు మొదలగువారు కలరు. ఆధునిక కాలంలో అద్భుమైన కవిత్వాలు వ్రాశారు. వారిలో డా॥. సి.నా.రె., శ్రీశ్రీ, విశ్వనాథ సత్యనారాయణ, వెంకటపార్వతీశ కవులు, నాయని, పింగళి, ఇంద్రగంటి మొదలగువారు. ఈ తరం నేటి మేటి రచయిత విడదల సాంబశివరావు.

ప్రముఖ సాహితీవేత్త, రంగస్థల, బుల్లితెర, వెండితెర నటులు, సామాజిక సేవాతత్పరులు శ్రీ విడదల సాంబశివరావు గారు గుంటూరు జిల్లా (ప్రస్తుతం పల్నాడు జిల్లా) చిలకలూరిపేట పురపాలక సంఘ పరిధిలోని శివారు గ్రామమైన పురుషోత్తమపట్నంలో విడదల రాములు, సీతమ్మ దంపతులకు జనవరి 22, 1952 సంవత్సరంలో జన్మించాడు. వీరిది పెద్ద వ్యవసాయ ఉమ్మడి కుటుంబం. పెద్దనాన్నలు, పెద్దమ్మ, బాబాయి, పిన్ని, మేనత్తలు మొదలగు వారందరూ కలసి ఒకే ప్రాంగణంలో గృహాలు నిర్మించుకుని ఎంతో అన్యోన్యంగా జీవిస్తున్నారు. బంధాలు, అనుబంధాలు, ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు మేళవించిన ఉమ్మడి కుటుంబాలు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు అత్యంత విలువనిచ్చే స్వచ్ఛమైన తెలుగు ఆదర్శ ఉమ్మడి కుటుంబం. వీరి కుటుంబానికి ఆ ప్రాంతంలో ఎంతో విశిష్టతను కలిగి ఉంది. గొప్ప విశేషమేమిటంటే ఇప్పటికీ విడదల వారు నివసిస్తున్న వీధికి ''విడదల నరసింహం వీధి'' అని అతని తాత గారి పేరుమీద మున్సిపల్ రికార్డులలో నమోదు కావడం.. ప్రజలంతా అదే పేరుతో పిలవడం విడదల వారి కుటుంబం గొప్పతనం. అంతుకుమించి విడదల సాంబశివరావు గారి కోడలు 'విడదల రజని' గారు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేయడంతో వారి కుటుంబానికి రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది.

విడదల సాంబశివరావు గారు పురుషోత్తమపట్నంలోని ప్రభుత్వ హిందూ ఎలిమెంటరీ స్కూల్‌లో ఒకటి నుండి ఐదవ తరగతి వరకు చదువుకున్నారు. తన ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తిచేసిన తరువాత చిలకలూరిపేట ఆర్.వి.ఎస్.సి.వి.ఎస్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో 12వ తరగతి (ఇంటర్మీడియట్) వరకు చదువుకున్నారు. ఇంటర్ పూర్తి అయిన తరువాత 1969-72 సంవత్సరంలో తెనాలిలోని వి.యస్.ఆర్. కాలేజిలో బిఎస్సీని పూర్తి చేశారు. 1974లో కోటేశ్వరమ్మ గారితో వివాహం వారి అన్యోన్య దాంపత్యానికి గుర్తుగా వారికి ముగ్గురు పిల్లలు. పెద్ద కుమారుడు విడదల కమలేంద్ర, రెండవ కుమారుడు అభినవసాయి, కూతురు సాయిధనలక్ష్మీ నిహారిక.

విడదల సాంబశివరావు గారు సైన్స్ విద్యార్థి అయినప్పటికీ ఆయన విద్యార్థి దశ నుంచీ తెలుగు సాహిత్యంపై మక్కువ పెంచుకున్నారు. ప్రాథమిక విద్య నుంచే ఆయన క్రమము తప్పకుండా గ్రంథాలయమునకు వెళ్ళి అనేక తెలుగు సాహిత్య పుస్తకాలు చదివే అలవాటు ఉంది. ఆయన హైస్కూల్ స్థాయి నుంచే కథలు, నవలలు చదవడం అలవాటు చేసుకున్నాడు. అదే అలవాటు కాలేజిలో కూడా కొనసాగింది. ఈ కారణంగానే విడదల వారికి తెలుగు భాషపై, తెలుగు సాహిత్యంపై పట్టు సాధించగలిగాడు. ఫలితంగా ఆయన ఓ గొప్ప సాహితీవేత్తగా నిలబెట్టింది. ఆయన కథలు, నవల, కవిత్వం వ్రాయడం ప్రారంభించాడు. అదేవిధంగా నాటకాలు వ్రాసి ఆయనే కాలేజి వార్షికోత్సవాలలో నటించి గొప్ప రంగస్థల నటుడిగా బంగారు నంది అవార్డు పొందారు. శ్రీ విడదల వారి సాహిత్యంలో ఇతివృత్తాలన్నీ కేవలం ఊహా జనితాలు కావు. ప్రతి మధ్యతరగతి కుటుంబంలో జరిగే చిన్నచిన్న సంఘటనలే ఆయన ప్రధాన ఇతివృత్తాలు చేసుకుని ప్రతి సామాన్యుడి హృదయానికి హద్దుకునే అద్భుతమైన పాత్రలను సృష్టించారు. ఆయన సృష్టించిన పాత్రల ద్వారానే ఆయన ఉద్దేశ్యాలను చక్కగా వ్యక్తపరిచారు. విడదల వరికి చిన్నతనం నుంచీ భక్తి, ఆధ్యాత్మిక చింతన ఎక్కువ. చిన్నతనంలో వారి కుటుంబ ఇష్టదైవం కోటప్పకొండపై కొలువైయున్న శ్రీత్రికోటేశ్వరస్వామి. విడదల వారు పుట్టక మునుపు వారి తల్లి సీతమ్మ గారికి పదిమంది బిడ్డలు పుట్టి చనిపోయారు. ఇక విడదల వారు కడుపులో ఉండగా తల్లి సీతమ్మ గారు తన ఇష్టమైన తన ఇష్ట దైవంను మొక్కుకున్నారు. కడుపులో బిడ్డ మగపిల్లవాడుగా పుడితే సాంబశివుడని పేరు పెట్టుకుంటానని ఆ బిడ్డకు ఎలాంటి ఆపదలు లేకుండా చూడమని ఆ స్వామిని ప్రార్థించింది. ఆమె ప్రార్థనను ఆలకించిన స్వామి ఆమె ప్రార్థనను ఆలకించి విడదల వారికి జన్మనిచ్చాడు.ఆ విధంగా విడదల వారి కుటుంబం మొదటినుంచీ ఆధ్యాత్మిక చింతన గల కుటుంబం.

విడదల సాంబశివరావు గారి వ్యక్తిగత జీవితంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నాడు. ఆయన తన మానసిక ప్రశాంతం కోసం శ్రీశ్రీశ్రీ భగవాన్ సత్యసాయి భక్తుడిగా మారిపోయాడు. నిత్యం ఆయన భక్తి పరవశంలో మునిగి తేలిపోయాడు. నిత్యం బాబా గారి ఆధ్యాత్మిక చింతనలోనే ఆయన శేష జీవితం ఎక్కువగా గడుపుతున్నారు. పుట్టపర్తి సాయి గొప్పతనాన్ని, ఆయన చేసిన అద్భుత కార్యాలను ప్రపంచం దశదిశలా తెలియపరచటానికి విడదల వారు కంకణం కట్టుకున్నాడు. బాబా సేవా కార్యక్రమాలు, వారి అద్భుత క్రియలను వర్ణిస్తూ విడదల సాంబశివరావు గారు ఎన్నో మంచి కవిత్వాలు వ్రాశారు. బాబాపై వ్రాసిన కవిత్వాలన్నింటినీ 'మౌన వేదన' అనే కవితా సంపుటిని విడదల నిహారిక ఫౌండేషన్ ద్వారా ప్రచురితమైంది. విడదల వారి స్వామి వారిపై ఉన్న భక్తితో ఎన్నో అద్భుతమైన కవితలు వ్రాశాడు. కవితా ఇతివృత్తాలను మనం లోతుగా పరిశీలించినట్లయితే స్వామి వారి మీద వారికున్న నమ్మకం, విశ్వాసం, ఆధ్యాత్మిక చింతన భక్తి పారాయణత్వం మనకు స్పష్టంగా తెలుస్తుంది. ఆధ్యాత్మిక చింతనే మనిషి మోక్షమార్గానికి దారి చూపిస్తుందని

ప్రగాఢంగా నమ్మాడు విడదల వారు. సమాజంలో అమాయకులైన ఆడపిల్లల మీద జరిగే మానభంగాలు, హత్యలపై విరిగి నలిగిన హృదయంతో విడదల వారు స్వామి వారిపై భారం వేసి స్త్రీలను, పసిపిల్లలను రక్షించ మని స్వామి వారిని వేడుకుంటూ విడదల వారు రచించిన కవిత్వం ఎంతో ప్రశంసనీయమైంది.

కవులు సహజంగా తన ఇష్టదైవంను స్మరణ చేసుకుంటారు. ప్రస్తుత సమాజంలో జరిగే అన్యాయాలు, అక్రమాలను, సమస్యలను విన్నవిస్తూ వాటికి పరిష్కార మార్గాలను ప్రసాదించమని ప్రార్థిస్తారు. ఇలాంటి భక్తి రంజికమైన కవిత్వం ద్వారా రచయిత శ్రీశ్రీశ్రీ భగవాన్‌కి విన్నపించాడు. ఆ విన్నపాలు..

మళ్ళీ జన్మించు ప్రభూ...

"భగవాన్..
నువ్వు సృష్టించిన ఈ ప్రపంచం
దూరదృష్టం ఈ జాతిని వెక్కిరించింది
రాజధాని హస్తినాపురం నడిబొడ్డున
అబలపై కీచక సంతతి చేసిన
మానవ మృగాలపై చాచిక రాక్షసక్రీడ
మా గుండెలను పిండి చేసి కన్నీరు కార్పించింది
ఓ అమ్మలాంటి అతివను
చిదిమి ఛిద్రం చేశారే...
అవేళ...
విశ్వమానవాళి కన్నీరు కార్చింది
మానవజాతి యావత్తూ నీ ఉనికిని ప్రశ్నిస్తోంది
ప్రభూ! మళ్ళీ జన్మించు
ఈ రాక్షసజాతిని సంహరింప కౌసల్య తనయుడై
మరోసారి అవతరించు..
సత్యసాయీశ్వరుడు ప్రేమసాయిగా జనియించి
మనిషితనం అంతరించిన మానజాతిలో
ప్రేమ బీజాలను నాటి
పరమాత్మ ఉనికిని ప్రపంచానికి చాటు ప్రభూ...
అంతరించి పోతున్న విలువలను కాపాడు.."

ఢిల్లీలో నిర్భయపై జరిగిన హత్యాచారం గురించి తెలుసుకుని మనస్సు అంతా హతావితలమై శ్రీశ్రీశ్రీ భగవాన్ సత్యసాయికి విడదల వారి ప్రేమగా ప్రార్థిస్తున్నాడు.

భగవాన్....

నీవు సృష్టించిన ఈ మనుష్యులు మానవమృగాలై ఆడపిల్లల మానప్రాణాలను సర్వనాశనం చేస్తున్న ఈ రాక్షసుల పైశాచిక క్రీడ మా గుండెలను పిండేసింది. హృదయం కన్నీరు కారుస్తుంది. కామంతో కళ్ళు మూసుకుపోయి.. మధమెక్కి కన్నూ మిన్నూ తెలియ కుండా ఆడపిల్లల మానాలను సర్వనాశనం చేస్తున్న ఈ రాక్షసజాతిని సంహరించి భూమి మీద ప్రశాంతతను నెలకొల్పటానికి మళ్ళీ అవతరించు భగవాన్.. అని ప్రార్థిస్తున్నారు. ఆవేదనతో.. ఇలాంటి పాపాత్ములను సంహరించి మానవజాతిలో ప్రేమ భీజాలను నాటి పరమాత్ముని ఉనికిని ప్రపంచానికి సాటి చెప్పమని సత్యసాయీశ్వరుని ప్రార్థిస్తున్నాడు రచయిత విడదల వారు.

అలజడి

"మనిషి పుట్టుక అలజడి
మనిషి మరణం అలజడి
పచ్చని ప్రకృత్తిలో అలజడి
గలగల పారే నదులలో అలజడి
అంతుచిక్కని సముద్ర ఆగాధాలలో అలజడి
యాంత్రికనగర జీవనంలో రొడీమూకల అలజడి
బడుగు జీవితాల్లో పేదరికం అలజడి
కోటీశ్వరులకు మానసిక ప్రశాంతత కరువైన అలజడి
కన్నబిడ్డల ఆదరణ కరువైన తల్లుల అలజడి
కుప్పతొట్టిలో వదిలేసిన పసిబిడ్డల హృదయంలో అలజడి
మనిషి మనసుకు ప్రశాంతతను కల్పించి
మానవ జీవితానికి సంతృప్తిని ప్రసాదించి
మహోన్నతమైన గమ్యానికి చేర్చేనాథుడు

శ్రీసత్యసాయి నాథుడు కొలువైవున్న
ప్రశాంత నిలయమే..."

ఈ భూమి మీద పుట్టిన కొంతమంది వ్యక్తులు పూర్తిగా స్వార్థపరులై అందరి వాటికై అర్రులు చాసి మానసిక ప్రశాంతతను కోల్పోయారు. ప్రతినిత్యం నిరాశ నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇలాంటి స్వార్థపరులకు పుట్టపర్తిలోనే సాధ్యం అని విడదల వారి ఉద్దేశ్యం.

మనిషి చావుపుట్టుకలలో అలజడి, నదీజలాల్లో సముద్ర భూగర్భంలో అలజడి.. పేదరికంలో పూటగడవని పేదవారికి అలజడి.. శ్రీమంతులకు మానసిక ప్రశాంతత లేక అలజడి ప్రతి మనిషిలో.. ప్రతి ప్రాంతంలో అలజడి అలజడి.. దారితప్పిన యువతీ యువకుల్లో అలజడి.. అని కవి హృదయం ఘోషిస్తుంది.

భగవాన్ ఉవాచ

"కనుల ముందే ప్రపంచం కదలిపోతుంది
మహోన్నత శిఖరాగ్రం నుంచి క్రిందకు జారి
భయంకరమైన హోరుగాలిలో కొట్టుకుపోతూ
ఉవ్వెత్తున లేచే సాగరకెరటాల భీభత్సానికి
కాకవికలమైన నడి సముద్రంలో చిక్కుకుపోయింది
మిన్నంటిన అహాకారాలు -రోదనలు.. వేదనలు
కోరితెచ్చుకున్న ముప్పునుంచి
కాపాడంటూ ప్రార్థనలు..
శూన్యం నుంచి చిద్విలాసంగా చూస్తున్న భగవాన్ !
ముప్పు నీముంగిట వాలే వరకు ఏం చేస్తున్నావు
నీ చుట్టూ విషయవలయాన్ని సృష్టించుకొని
అదే స్వర్గమని భ్రమించి, అహంకరించి
జీవితాన్ని నిర్లక్ష్యం కక్ష్యలో కప్పెట్టావు
ఓ మనిషి
నీ హృదయం దైవమందిరం - నీవు ఆత్మ స్వరూపడవు
నీ పక్కవాడి మదిగదిలో దైవం కొలువై వున్నాడు
ప్రకృతి సమస్తం ప్రభువు కొలువు దీరి వున్న ఆలయం
అందరి క్షేమం కోరుకున్న వేళ
అంతటా అన్నివేళలా మంచిని అభిలషించిన వేళ
మనిషి మనస్సుకు హాయిని కలిగిస్తాయి
తెలుసుకో మానవుడా !
ఇది భగవాన్ ఉవాచ !"

భూమి మీద మానవుడు చేస్తున్న ఘోరమైన కార్యక్రమాలకు సమాజం తుఫాను సృష్టించిన భీవత్సంలా అతలాకుతలమైపోతుంది. కనుల ముందే ప్రపంచం వినాశనమైపోతుంది. ఉవ్వెత్తున ఎగిసి పడే సముద్ర కెరటాల భీభత్సానికి కాకవికలమై నడిసముద్రంలో చిక్కుకుపోయిన సంధంలా ఉంది. ప్రస్తుత సమాజ పోకడలు. మానవజాతి సమూలంగా నాశనం కాకముందే పరిస్థితిని అర్థం చేసుకుని మానవజాతిని మేల్కొల్పి నిన్ను నీవు కాపాడుకోవాలి. నీలో స్వార్థం విడనాడాలి. అన్ని వేళలా మంచిని అభిలషించిన వేళ ఉపద్రవాలు కూడా గాలి తెమ్మెరలై మనిషి మనస్సుకు హాయిని కలిగిస్తాయి అని భగవాన్ ఉవాచను అర్థం చేసుకుని ప్రవర్తిస్తే ప్రశాంత జీవితం మన కళ్ళముందుంటుది.

మహాశక్తి మౌనం వహించిన వేళ

"సృష్టికి ఆదిమూలం నీవు
అమృతనాన్ని అణువణువునా అంతరించుకున్నది నీవు
ప్రేమకు సహనానికి ప్రతిరూపం నీవు
జాలి, కరుణ సహజ భూషణాలు నీవు
నీ బిడ్డలే నీ హృదయాన్ని గాయం చేస్తున్నారు
నీ గుండెల్లో గునాపాలు దించుతున్నారు
కామంతో కళ్ళు మూసుకుపోయిన రాక్షస జాతిలా
మానవజాతి జన్మస్థానమైన నీ అతర్భాగాన్ని
దోచుకుంటున్నారు.. రాకాసి మూకలా విజృంభించి
రోదిస్తున్నావు.. ఆపన్నహస్తం కోసం
జననీ.. ఎంతకాలమిలా...?
నీపూర్వవైభవాన్ని మననం చేసుకో
జనకంటకుడు నరకాసురుణ్ణి సంహరించిన
ఆదిపరాశక్తి దుర్గామాతవు నీవు

కామాంధుడు రావణబ్రహ్మ మరణ కారకురాలివి
సాధ్వీమణి శ్రీరామపత్ని సీతవు నీవు
పరస్త్రీ వ్యామోహపరుడు కీచకుని వధకు సాక్షీభూతురాలవు
ధర్మరాజు సహోదరులు సతీమణీ ద్రౌపదివి నీవు
నిస్సాహాయురాలిననే విషయాన్ని విస్మరించు
ఆసహాయురాలిననే వాస్తవాన్ని గ్రహించు
మహిళాశక్తిని ఏకం చేసి..
మహాశక్తి స్వరూపిణివై...
దుర్మాందుల, కామాంధులను
నిర్జించు.. నిర్మూలించు..
నేటి మహిళ వై...”

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని సంస్కరించుకుని స్త్రీమూర్తి ఆదిపరాశక్తి దుర్గమ్మకు వ్రాసిన కవిత్వం.

సృష్టికి ఆదిమూలమైన స్త్రీని కిరాతకంగా మానభంగం చేసి అత్యంత దారుణంగా కామాంధులు చంపేస్తున్నారు. అలాంటి సందర్భంలో రచయిత విడదల వారు స్త్రీ ఆదిపరాశక్తిలా అవతరించి స్త్రీని మానభంగం చేసి పైశాచిక ఆనందం పొందుతున్న ఈ రాక్షస జాతిని కామాంధులను సంహరించమని కవి ఉద్దేశ్యంను తెలియపర్చుతున్నాడు.

స్త్రీలో అమ్మతనాన్ని దోచేస్తున్న కామాంధుల పట్ల విజృంబించు తల్లీ.. ఆదిలక్ష్మీ స్వరూపిణి సత్యభామలా.. జనకంటకుడు నరకాసురుణ్ణి వధించినట్లు.. ఆదిపరాశక్తి దుర్గామాతలా మహిషాసురుణ్ణి సంహరించినట్లు.. సాధ్వీమణి సీతమ్మను.. కామాంధుడు రావణబ్రహ్మను సంహరించినట్లు

స్త్రీ మహాశక్తి స్వరూపిణివై కామాంధులను సంహరించమని.. రచయిత స్త్రీ గొప్పతనాన్ని దుర్గామాతతో పోల్చి అద్భుతంగా వర్ణించాడు.

విడదల సాంబశివారవు గారి భక్తి కవిత్వోద్యమము సామాజిక శ్రేయస్సు దృష్ట్యా రచించబడింది. సమాజంలో జరిగే అవినీతి అక్రమాలు, చిన్నపిల్లలు, స్త్రీలపై జరిగే ఘోరమైన అగాయిత్యాలను చూసి కవి హృదయం తట్టుకోలేకపోయింది. ఒక రచయితగా సమాజాన్ని సంస్కరించవలసిన బాధ్యత తనపై ఉంది. కాబట్టి తను ఏమి చేయలని నిస్సాహాయస్థితిలో ఉన్నాడు. కావున ఇలాంటి ఆకృత్యాలను తుద ముట్టించాలంటే భూమి మీద అవతరించాలని విడదల సాంబశివరావు గారి భక్తితత్వం ప్రబోధిస్తుంది.

ఆధార గ్రంథాలు :

1. తెలుగులో కవిత్వోద్యమాలు - డా॥. ద్వా.నా.శాస్త్రి.
2. ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు - ప్రయోగములు - డా॥. సి.నారాయణరెడ్డి
3. ఆంధ్రసాహిత్య చరిత్ర - పింగళి లక్ష్మీకాంతం
4. బసవ పురాణం - పాల్కురికి సోమనాథ కవి
5. ఆంధ్రసాహిత్య చరిత్ర - ప్రొ॥. వెలమల సిమ్మన్న
6. మౌన వేదన - విడదల సాంబశివరావు

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 5(2), May 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జాషువా కవిత్వం – దళితుల సమస్యలు

– డా॥. ఏతొన్ ఖోసింఖోన్, సహాయాచార్యులు, తెలుగుశాఖ, ఆధునిక భారతీయ భాషావిభాగము,
అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయము, అలీఘర్, ఉత్తరప్రదేశ్.

భువన హితము కోరు జాషువా కవితా కళాశక్తి. దళిత కవిత్వానికి పునాది. యదార్థ వ్యధార్తగాథల గని. స్వానుభవము నుండి సముత్పన్నమైన సత్యకవితా వధూటి. స్వపరభేదాలు చూపక నిస్సందేహంగా నిర్భయంగా స్రవించే వాగరి. ఇందలి దళితుల సమస్యలను పరిశీలించుట ప్రస్తుతం. దుర్భరగర్భ దారిద్ర్యం, అంటరానితనం, కులమతద్వేషాలు, అసమానతలు సామాజిక నిరాదరణ, బానిసత్వం ప్రభృతి సమస్యలు ఇందు ప్రదర్శితము.

స్వప్న కథ, అనాధ, గబ్బిలము, ఖండకావ్యాలలో పేదరికం, క్షుద్బాధ అస్పృశ్యతాజాడ్యం అభివర్ణితం. మగడు మరణించగా జోలెపట్టి వీధులపాలైన బాలెంత విషాధగాధయే "అనాథ"కావ్యం.జాలిగుండెతో జాషువా-

ఎవడారగించు నమృత భోజనంబున
గలిసెనోయీ లేమగంజి బువ్వ
ఎవడు వాసము సేయు శృంగారసౌధాన
మునిగెనో యిన్నారి పూరిగుడిసె
ఎవని దేహము మీది ధవళాంబరములలో
నొదిగెనో యిన్నాతి ముదుకపంచె
ఎవడు దేహము సేర్చు మృదుతల్పములలోన
నక్కెనోయీ యమ్మ కుక్కి పడక
వసుధపై నున్న భోగ సర్వస్వమునకు
స్వామిత వహించి మనుజుండు ప్రభవమందు
నెవడపహరించెనే మయ్యెనీమె సుఖము।
కలుషమెఱుగని దీని కొడుకుల సుఖము.....

అని దోపిడీదారులను నిలదీసి అనాథ జీవితం గురించి అడుగుచున్నాడు. అమృత భోజనంబున - గంజిబువ్వ; శృంగారసౌధాన - పూరిగుడిసె; ధవళాంబరములలో - ముదుకపంచె; మృదుతల్పముల లోన- కుక్కిపడక అనే పదబంధాలలో జాషువా బతుకుల లోని వ్యత్యాసాలను ప్రస్ఫుటం చేశారు. కూడు, గూడు, గుడ్డ, పడక వంటి కనీస వసతులు లేని బతుకులు ఒక ప్రక్క సర్వాంగ సుందర సౌధాలలో సర్వభోగాలతో నిండిన జీవితాలు మరోవైపు ఎందుకని గుండె ధైర్యంతో గుళ్ళం జాషువా ప్రశ్నిస్తున్నారు.

అరుంధతీ సుతుని గూర్చి కవి..

"చిక్కిన కాసుచేఁదనివిఁజెందునమాయెకుఁడెల్ల కష్టముల్
బొక్కెడు బువ్వతో మరచిపోవు క్షుధానల దగ్ధమూర్తి న
ల్దిక్కులుఁగల్గు లోకమున దిక్కరియున్న యరుంధతీ సుతుం
డొక్కడు జన్మమెత్తె భరతోర్వరకుం గడకొట్టు బిడ్డడై.
అని హృదయస్పందన కలుగు విధాన విలిఖించెను.

కడకొట్టు బిడ్డడు, తనివి చెందునమాయకుడు, క్షుధానల దగ్ధమూర్తి, అరుంధతీ సుతుడు కులవ్యవస్థకు, దారిద్ర్యానికి, ఆకలి చిచ్చునకు, అసహాయస్థితికి, అవమానాలకు ప్రతినిధి.

ముప్పు చేకూర్చి వాని కులమున్ కబళించి దేహాన్ని పిప్పి చేసిన ఈ భరతవీరుని కాళ్ళు కందకుండా చెప్పులు కుట్టి బతుకుతున్నాడు గాని ఎప్పుడు ఎదురు తిరుగు లేదు. వాని సేవకు భరతభూమి అప్పు బడ్డది సుమా, అని దళితుని పీడనను ఆవేదనను, కాయకష్టాన్ని, పరోపకారాన్ని ప్రతిబింబింప జేసారు.

పుట్టుకతో తల్లిదండ్రులను పోగొట్టుకొని కష్టాల నోర్చి పరోపకారార్థం తన శరీరాన్ని సమర్పించిన స్త్రీ విషాదగాథ 'స్వప్నకథ'. ఆమె అడుక్కుంటూ కూడ ఒక ముసలివానిని, బ్రాహ్మణ విధవను పోషించింది. దాని ద్వారా కవి ఆమె

పేదరికాన్నే కాక పరోపకార పరాయణతను సహితం ప్రవచించారు. అస్పృశ్యతా జాడ్యం అన్నివైపులా విస్తరిస్తున్న సంఘమది. 'అంటరానితనపు అడుసులో బొరలాడు పేదవారము అండే లేదు మాకు' అని కవి తమదైన్యస్థితిని వెల్లడించారు. అస్పృశ్యతా జాడ్యానికి ఔషధమే లేదని ఆవేదనను అభివ్యక్తీకరిస్తారు.

వాని తలమీద పులిమిన అంటరానితనమనే పంకిలాన్ని గగనగంగ కూడ కడిగి కరుణింపలేదు. వాని నైవేద్యమున నంటుపడిన నాడు మూడుమూర్తులకు కూడ కూడులేదు. మానవ నిర్మిత అమానుష నియమాల వలన మూఢాచారాలను రూపుమాపటానికి దేవతలు సహితం అసమర్థులయ్యారు. పాముకు పాలు, చీమకు పంచదారమేపు కొనుచున్న కర్మభూమిని జనించు ప్రాక్తనంబయిన ధర్మదేవతకు కూడ ఈ అంటరాని వాడున్న చోట ఉలికిపడే జబ్బు కలదు అని వాక్కుచ్చుట వలన కవి హృదయ పరితాపం ప్రజ్వలించుచున్నట్లుంది.

మానవసేవయే మాధవసేవ అనేది మరచి పశువులను సేవిస్తూ పరమాత్మ సేవగా భావించారు. పశువుల కన్నా మానవులను అథమలుగా తలంచారు. పసరమున కన్న హీనుఁడ భాగ్యుడైన యైదవ కులస్థుడెవరమ్మా? అని పంచముని గూర్చి భరతభూమిని ప్రశ్నిస్తూ -

వేద చతుష్టయంబు ప్రభవించిన వ్యాసుని దివ్య వాణిలో
మాదిగ లుందురా ? రుధిరమాంసములుం గల యంటరాని వా
రాదిమ వాసులక్కటకటా! తలపోసిన నల్లగుండెలో
సూదులు మోసులెత్తునుగృశోదరి ! యెట్లు సహించు కొందువో!

అని జాషువా జాలిగుండెలు జాలువారే విధంగా పాషాణ హృదయాలు సహితం ప్రసలించే విధంగా పండిత ప్రకాండులు పర్యాలోచించే విధంగా పదజాలాన్ని ప్రవహింప జేస్తూ పద్యరచన గావించారు. 'గుండెలో సూదులు మోసు లెత్తటం' కవి హృదయార్తిని కళ్ళకు కట్టినట్లు కథనం సాగించటానికి సమర్థవంతమైన కవన కళాశక్తి ఇది.

ఆదిమవాసులు, రుధిర మాంసములు గలవారు అంటరాని వారయ్యారు. ఇది అన్యాయాలకు, అధర్మాలకు, అక్రమాలకు, అవినీతులకు పరాకాష్ఠ, చెమటోడ్చి ప్రపంచానికే భోజనం పెట్టేవాడు. అంటరాని వాడెట్లౌతాడు.

దళితులను అనాదరించటం, అవమానించటం, అధమాధమంగా చూడటం, అంటరానివారుగా చూడటం వంటి జాడ్యాలు సంఘంలో సమ్మిశ్రితమై సమధికమవుతున్నాయి. జాషువా సహితం సాంఘిక జాడ్య బాధితుడే.

వినుకొండ సభలో జాషువా ప్రవేశించటాన్ని పరికించిన పండితబ్రువులు "ఈ నిమ్నజుడభాగ్యుడు సభలోనికి ఎట్టుజొరబడె"నని లేచి వెళ్ళిపోయారట. కాకినాడ సాహిత్య సభలో జాషువా కుర్చీదూరంగా వేసి "ఇప్పుడు జాషువా తమ పంచమస్వరాన్ని వినిపిస్తారు" అని అవహేళన చేసారు. ఒక వైష్ణవ పూజారి బ్రాహ్మణులు తక్క ఇతరజాతులవారు కైతలల్లరాదు. అది నేరం అని బుధులు చెప్పుచున్నారని కించపరిచాడు. ఒకసారి జాషువా రైలులో ప్రయాణిస్తుండగా ఒక పండితుని కోరిక మేరకు కవిత్వం వినిపించగా అభినందించిన ఆ పండితుడే కులం తెలిసికొని అయ్యోయ్యో వాణి అంటుబడ్డది అని లేచిపోయాడు. ఇట్టి, అవమాన పరంపరను పరిగణించ కుండా పద్యపరంపరను పౌరుషంగా ప్రజ్ఞాపాటవాలతో ప్రవచించెను. కుజన కృత్రిమ కులానికి కుశలత్వానికి సంబంధం కుదరదని నిరూపించిన జాషువాకృతకృత్యుడు.

కులవ్యాధి బాధభరిస్తూ తాను పుట్టుబానిస అని గుర్తించి, బిడ్డలను కని వారిని కూడ ఈ అఖాతములో తోయడమెందుకని, తనకు భార్య ఎందుకని కులము లేనివాడు బ్రహ్మచర్య దీక్ష జరుపసాగాడు. విందు భుజించి పొమ్మని ఆహ్వానించే అర్హత కూడా తనకు లేదని గబ్బిలానికి కవి తన వేదనను విదితపరుస్తాడు. బహు కులాలలతో నిండింది. పనికిమాలిన సంఘం. పొందు

లకు, పొత్తులకు సమ్మతించదు. భారతంలో దైవతం కాని పదార్థం, వర్ణం కన్న పిశాచం, సత్కులం కన్న మహాకళ, పంచముని కన్న నీచపు పశువు కన్పించలేదు. ఇండియాలో అంటరానితనమనే వ్రణం ఉంది. కృష్ణుడుగాని, క్రీస్తుగాని మాలమాదిగలను కలుపలేరు. మాల క్రీస్తు కన్న మాదిగ క్రీస్తు గొప్ప వాడనేవారు. అసలు మాల మాదిగలకు మతమనేది ఉందా అని జాతిద్వేషం జరిపేవారున్నారు. మాల మాదిగలిద్దరు క్రైస్తవులే. సోదరత గిట్టుబాటు కాలేదు. దేవుడు ఒక్కడే దేవళాలు రెండు. దేశము ఒక్కటే తెగలు రెండు. మతము ఒక్కటే అంటారు కాని కులం దగ్గర కుమ్ములాడుకుంటారు.

వైదిక సాహిత్యంలో చతుర్వర్ణాలు దర్శితం. కాని ఈ పంచముడెవడని హృదయవిదారకంగా జాషువా ప్రశ్నిస్తున్నారు. పరిశీలించాల్సిన పద్యమిది.

ముసలివాడైన బ్రహ్మకు బుట్టినారు
నలువురు కుమారులనుట విన్నాము గాని
పసరమున కన్న హీనుఁడ భాగ్యుడైన
యైదవ కులస్థుఁడెవరమ్మా! సవిత్రి!

ఏతత్ ప్రశ్నాపవి బాధాభరిత హృదయమేఘం నుండి దూసుకొని వస్తుంది. మనస్సున్న మానవుల్ని నిలదీసి నిలువునా చీలుస్తుంది. భక్తి ప్రపత్తులతో, ప్రేమాభిమానాలతో, దయాదాక్షిణ్యాలతో పాములకు, పశువులకు పలుప్రాణులకు క్షీరాది పానీయదానాలు, ఫలాహార ప్రభృతులు ప్రదానాలు ప్రదక్షిణలు, పూజలు, పురస్కారాలు చేస్తున్న భరత ప్రజలు ఆదివాసులైన తోటి మనుషులను నీచాతి నీచంగా చూస్తూ తూలనాడుతూ, అపహసిస్తూ, అవమానిస్తూ, పీడిస్తూ, బాధిస్తూ, చావ బాదుతూ అసురానందం కంటే అధమాధమానందాన్ని అనుభవిస్తున్నారు.

దళితుల సమస్యల్లో ప్రధానం కులం. నిజానికిది సర్వజనసమస్య. ఎందుకంటే దేహంలో ఏ అంగానికి బాధ కలిగినా మిగతా దేహం సుఖంగా ఉండదు. అందుకే సజ్జనులు సర్వజనసుఖాన్ని అభిలషించారు. సంపూర్ణంగా కులం నాశనం అయితే సంఘం సుఖంగా వుంటుంది. చతుర్ముఖ బ్రహ్మ చతురవయావాల ద్వారా చతుర్వర్ణాలు జనించటం విదితం. కాని పశువుకన్న హీనుడైన ఈ పంచముడెవడని సవిత్రిని అడిగే ప్రశ్నాభూకంపం కులం కోట గోడల్ని ఒక్క ఊపు ఊపింది.

పరమ సత్యమేమంటే ప్రజలందరు స్రష్టసంతతే. మనువు సంతానం మానవులు. ఇష్టమున్నా లేకున్నా, అవునన్నా కాదన్నా ఎవరేమన్నా నరులందరు ఏకోదర సంభవులే. ఇస్లాంధర్మం ప్రకారం ఆదంహవ్వాలమిథునం సర్వజన సంభవమూలం. క్రైస్తవము నందు సహితం ఆదాము ఈవ్ మిథునేమే ఉక్తం. చతురంగాల ద్వారా జనించినా సర్వజనులు స్రష్ట సృష్టియే కదా. అందుకే వివేకానందుడు చికాగోలో జరిగిన సర్వమత సమావేశంలో Brothers and Sisters (సోదర సోదరీమణులు) అనే సత్యసంబోధనతో అందరికి కనువిప్పు కలిగించారు. గురజాడ కూడ అందరూ అన్నదమ్ములా మెలగాలని కోరుకొంటారు. జాషువా సహితం "ఎల్లజాతులవారలే కోదరుల యట్లు ముద్దు ముద్దుగ పొంది పొసగుచోటును" కొత్త లోకంలో కోరుకొన్నారు. విశ్వధర్మం, విశ్వమతం, విశ్వ సౌభ్రాతం, విశ్వప్రేమ, విశ్వసమతను వాంఛించిన విశ్వనరుడు జాషువాజి.

అంతస్సూచికలు :

1. అనాథ - పద్యం - 60 - గుర్రం జాషువా
2. గబ్బిలం - పద్యం -1 - గుర్రం జాషువా
3. ఖండకావ్యం - 2 పంచముడు - గుర్రం జాషువా
4. ఖండకావ్యం - పంచముడు - గుర్రం జాషువా

★

BHAVAVEENA
Vol. 19, Issue. 5(2), May 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

శ్రీ శ్రీ కవిత్వంలో అభ్యుదయ దృక్పథం

– పడాల జగన్నాథరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, గవర్నమెంటు డిగ్రీ కాలేజ్, ఖైరతాబాద్.

ప్రగతి పథంలో నడుచుటకుత్సహించిన సాహిత్యాన్ని అభ్యుదయ సాహిత్యమని, అభ్యుదయమనే పదాన్ని శ్రీశ్రీ తొలిసారిగా వాడారు. 1928లో 'ప్రభవ' అనే కావ్యాన్ని సంప్రదాయ పద్ధతిలో రాసి ప్రచురించారు శ్రీశ్రీ. "1950లో మహాప్రస్థానం మొదటిసారిగా ప్రచురితమైంది. ఇది ఆయన్ని మహాకవిని చేసింది.తరువాత మరో ప్రపంచం, ఖడ్గసృష్టి అనే కవితా సంకలనాలను వెలువరించారాయన. చరమరాత్రి పేరుతో కథల సంపుటి, రేడియో నాటకాలనూ రచించారు శ్రీశ్రీ. వరం వరం, అమ్మ, మేమే, త్రీఛీర్స్ ఫర్ వన్‌మెన్, మానవుడి పాట్లు, సొధామిని (పురిపండా గేయాలకు ఆంగ్లానువాదం) గురజాడ, మూడు యాభైలు, వ్యాలు, రివ్యూలు, లెనిన్ రెక్క విప్పిన రివల్యూషన్, వ్యాసక్రీడలు, మరో మూడు యాభైలు, చీనాయానం, సిప్రాలి, శ్రీశ్రీవ్యాసాలు, అనంతం (ఆత్మ కథ) వంటివి గ్రంథాలను వెలువరించి సాహిత్యంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకొని, ఎవరూ చేరలేనంత ఎత్తులకు ఆయన ఎదిగారు. ఇక ఆయన రాసిన సినిమా పాటలు కూడా ఎంతో జనాదరణ పొందాయి. విప్లకవిగా, సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించినవాడిగా, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయిత సంఘం స్థాపక అధ్యక్షుడిగా, సినిమా పాటల రచయితగా, హేతువాది మరియు నాస్తికుడిగా పేరు పొందిన మహాకవి శ్రీశ్రీ జూన్ 15, 1983న కన్నుమూశారు. ఇండియా రాష్ట్రపతి కావడం కాన్న అరసం సంస్థకు అధ్యక్షుడు కావడం తనకు మహదానందకరమని శ్రీశ్రీ చెప్పారు.

తెలుగు కవిత్వాన్ని మలుపు తిప్పిన మహాకవి. అభ్యుదయ కవిత్వానికి ఆద్యుడు శ్రీశ్రీ. ఆధునిక కవిత్వానికి వేదం లాంటి మహాప్రస్థానం రచించి మానవాభ్యుదయాన్ని ఆకాంక్షించిన మహాకవి. ఆకాశ మార్గంలో పయనిస్తున్న జగన్నాథ రథచక్రాలను భూమికి దింపిన దార్శనిక కవి. పద్యాన్ని విడిచి వచన పద్యాన్ని గేయ కవితను అందుకొని ఎన్నో కొత్త భావాలను ప్రవేశ పెట్టి ప్రజలను ఆలోచింపజేస్తున్న క్రాంతిమూర్తి. మార్క్సీయ సిద్ధాంతాలతో ప్రభావితుడై అదే భావధారతో ఉత్తేజమైన రచనలు వెలిగించిన విప్లవమూర్తి.

అభ్యుదయ రచయితల సంఘం 1936లో ఏర్పడింది. ఈ సంస్థ సభ్యులైన కవులు, సృష్టించిన కవిత్వం 'అభ్యుదయ కవిత్వం' గా ప్రచారమైంది. "అభ్యుదయం" అనే మాటకు "శుభం", "మంగళం" అని నైఘంటి కార్థాలు ఉన్నాయి. ఈ మాటకు పురోగమ నము, ప్రగతి అనే కొత్త అర్థాలు కూడా ఉన్నాయి. ప్రోగ్రెస్ అనే ఆంగ్ల పదానికి సమానార్థముగా అభ్యుదయం అనే పదం మనం వాడుతున్నాం.

భావకవిత్వము పై తిరుగుబాటుగా, సామాజిక చైతన్యమే ఉద్దేశముగా, మార్క్సువాదము ఆత్మస్థానీయంగా, వస్తు ప్రాధాన్యం, వాస్తవిక దృక్పథం, మానవతావాదం, ప్రగతిశీలమైన మార్పు మొదలైన ప్రధాన లక్షణాలతో తెలుగులో "అభ్యుదయ సాహిత్యము" అవతరించింది. భావకవిత్వానికి వ్యతిరేకంగా శ్రామికవర్గ చైతన్యానికి, సరికొత్త కవితారీతికి, పునాది వేశారు. శ్రీశ్రీ గారు 'ప్రగతి' అనే అర్థంలో అభ్యుదయం అదేపదాన్ని మొట్టమొదటి సారిగా ప్రయోగించి 'అభ్యుదయ' పదానికి కొత్త అర్థం చెప్పారు.

"నేడే
ఈనాడే
జనమంతా బలివితర్థి
నరజాతికి పరివర్తన
నవజీవన శుభ సమయం- అభ్యుదయం"

1935లో శ్రీశ్రీ రచించిన "మరో ప్రపంచం" గీతంతో అభ్యుదయ కవిత్వం ప్రారంభమైంది.

"కనబడలేదా మరో ప్రపంచపు
అగ్ని కిరీటపు ధగధగలు
ఎర్రబావుటా నిగనిగలు
హొమజ్వాలల భుగభుగలు"

ఈ కవితలో శ్రీశ్రీ సామ్యావాద సమాజం కోసం ప్రజలు విప్లవించాలని ఎలుగెత్తి చాటారు. తాను ఆవిష్కరించే నవ్యసమాజం ఏరకంగా ఉంటుందో శ్రీశ్రీకి ముందే తెలుసు, అందరి కంటే ముందుగానే శ్రీశ్రీ ఆధగధగ లను, అనిగనిగలను, భుగభుగలను దర్శించగలిగారు. కవికున్న పరికరాలు కేవలం మాటలే, వాటిని ప్రయోగించే హస్తవాసి, వాటమూ, నేర్పూ పనితనము కవి అనే వాడికే తెలియాలి.

ఈ ప్రయోగాలు బట్టి 'మహాకవి శ్రీశ్రీ కవిగా ప్రాసక్రీడల్లోనే కాదు, వ్యాసక్రీడల్లోనూ వ్యాసుడంతటి వాడు అనిచెప్పడంలో అతిశయోక్తి లేదు.

అమెరికన్ కవయిత్రి 'ఎమిలీ డికెన్‌సన్" కవిత్వంలో పద ప్రాధాన్యం గురించి ఇలా అన్నారు -

"We must be careful as what we say
No bird resumes its eggs"

అంటూ పదాల పట్టు గురించి చెప్పారు. ఆమే మరో సందర్భంలో "A word dropped careless on a page may stimulate an eye when holded in perpetual seam the wrinkled author lie" -అంత ప్రభావమూ మాటలకుంది. కవిత్వంలో ఎంత గొప్ప భావన అయినా మాట మీద ఆధార పడవల్సింది. అటువంటి మాటల మంత్రవేత్త శ్రీశ్రీ. నా మట్టుకు కవిత్వం ఒక ఎడతెగని అన్వేషణ. నా జీవితం కూడా అంతే. కవిత్వంలో జీవితాన్నీ, జీవితంలో కవిత్వాన్నీ వెదుక్కుంటూ ఉంటాను. అన్న శ్రీశ్రీ మాటలు విశిష్టమైనవి.

వచనం నడుస్తుంది. కవిత్వం పరిగెడుతుంది. వచనం చేత పరిగెత్తించి దాన్ని కవిత్వం చెయ్యవచ్చును. అప్పుడు వచనంలోవలె, లేదా గణితశాస్త్రంలోవలె అన్ని మెట్లుమీదా అడుగు వెయ్యనక్కరలేదు. ఒకానొక కాలానికి, స్థలానికి సంబంధించిన దృశ్యం నుండి వెంటనే ఇంకొక స్థలకాలం దృశ్యానికి గంతువేసి ఒప్పించుతుంది కవిత్వం అని శ్రీశ్రీ కవిత్వాన్ని ఉదహరించారు.

"అనాదిగా సాగుతుంది అనంత సంగ్రామం
అనాథుడికి. ఆగర్భ శ్రీనాథుడికి మధ్య" -

అన్నవర్గ చైతన్యాన్ని దాశరథి కవిత్వం వ్యక్తపరిచింది. వర్గ సంఘర్షణ తప్పదని మార్క్స్ చెప్పిన విషయమిది.

"అందరం కలిసి చేసిన
అందమైన వస్తు సముదాయమంతా
ఎవ్వడో ఒక్కడే వచ్చి ఎత్తుకు పోతూ ఉంటే
అన్యాయం ! అన్యాయం ! అని మేమంటే
అనుభవించాలి మీఖర్మం అంటాడు".

"వాడు" అన్న శీర్షికలో శ్రీశ్రీ రాసిన కవిత సమాజంలోని వర్గచైతన్యానికి ప్రతీక. సమాజంలోని ఆర్తిని ఆవేదనను తమ రచనల ద్వారా ఎత్తిచూపాలి. నిజమైన సాహిత్యం కాలంలోని సగటు ప్రజల సాధకబాధల్ని వారి జీవన స్థితిగతుల్ని దృశ్యమానం చేయాలి. అభివృద్ధి క్రమంలో ఎవరు ఎక్కడ ఉన్నారో, అందుకు కారణాలు ఏమిటో కథలూ కవిత్వమూ చర్చించాలి. అటువంటి రచనలు కలకాలం నిలిచి ఉండటమే కాక తరువాత కాలంలోని ప్రజలకు పరిశోధకులకు వారధిగా నిలుస్తాయి. జీవితంలోనూ కవిత్వంలోనూ సంప్రదాయ వాదానికీ, విప్లవ వాదానికీ మధ్య ఎడతెగని పోరాటం ఎప్పుడూ సాగిపోతూనే ఉంటుంది. నిన్నటి విప్లవవాది నేటి సంప్రదాయవాదిగా ఘనీభవించడం కూడా మనం కూడా శ్రీశ్రీని చూస్తూ ఉన్నాం.!

ఏ కవికైనా సరే అతని చుట్టూ ఒక సమాజం, ఆ సమాజానికొక చరిత్రా, ఆ చరిత్రకొక పరిణామం వుంటాయి. సామాజిక చరిత్రక పరిణామగమనంలో కవి యొక్క సాహిత్య స్థానం నిర్ణీతమవుతుంది. కవి ప్రగతిశీలి,

ప్రతిభాశాలీ అయితే ఈ గమనాన్ని అతడు మరింత వేగవంతం చేస్తాడు. ఈ లక్షణం శ్రీశ్రీలో కనిపిస్తుంది. ఏ కవియొక్క ఆవిర్భావం వల్ల ఈ ప్రపంచం యింకో అడుగు ముందుకు వేసిందో ఆ కవే మహాకవి. సామ్యవాదం అనేది ఒక తత్వం. ఒక దర్శనం. ఒక జీవిత విధానం. నా కవిత్వాన్ని పూర్తిగా దానికే అంకితం చేశాను. సామాజిక ప్రయోజనాన్ని సాధించలేని కవిత్వానికి నేను విలువ ఇవ్వలేను. రచన అనేది ఒక కరదీపిక, అది ఎప్పుడూ వెలుగుతూ ఉండేట్లు చూడాలి. దాని కాంతిని అది నలువైపులకు ప్రసరిస్తూ ఉండాలి.

దేశంలో అశాంతి తాండవమాడుతోంది. మా కలాన్ని ఆయుధంగా చేయాలని అశయం. ఆ కలంతో, ఆ ఆయుధంతో పోరాడాలని ఆశయం. కాని ఎవరితరపున పోరాడాలి ?లేని వారితరపున అందుకనే కమిట్(బద్ధులు) కావాలి. లేనివారి భవిష్యత్తు కోసం కమిట్ కావాలి అంటూ శ్రీశ్రీ అధికార పార్టీలతో పోరాడారు. చరిత్ర నిర్మాతలు ప్రజలు. చరిత్ర అంటే చారిత్రక సంఘటనల ఉటంకింపు మాత్రమే కాదు. అఘటనల మధ్య ఉండే కార్యకారణాల సంబంధాల వివరలు, విశ్లేషలు అంటాడు ప్రసిద్ధ చరిత్ర కారుడు ఈ హెచ్.కార్. మానవజాతి చరిత్రలో వర్గ పోరాటాల చరిత్రనంటూ విశ్లేషిస్తున్న దృక్పథాన్ని చారిత్రక భౌతికవాదం, అంటున్నాం. పీడించే వర్గమొకటి. పీడనకు గురయ్యే వర్గమొకటి కొనసాగుతున్న శత్రువర్గ సమాజంలో సంఘర్షణ అనివార్యం. ఈ సంఘర్షణ పర్యవసానంగా సమాజం అనేక పరిణామాలకు లోనవుతూంటుంది.

"నరజాతి సమస్తం
పరపీడన పరాయణత్వం
రణరక్త ప్రవాహసిక్తం
దండ్రులను కాల్చుకు తినడం"గా

అభివర్ణించిన అభ్యుదయకవి శ్రీశ్రీ. అందుకే కవిత్వం ఒక అల్కెమి. దాని రహస్యం కవికే తెలుసు / కాళిదాసు తెలుసు / పెద్దన్నకి తెలులు / కృష్ణశాస్త్రికి తెలుసు/ శ్రీశ్రీకి తెలుసు' అని తిలక్ అన్నారు.

"రణరంగంకానిచోటు భూ
స్థలమంతా వెదికిన దొరకదు
గతమంతా తడిసెరక్తమున
కాకుండే - కన్నీళ్ళతో" - అని విశ్లేషించాడు.

నైలునది నాగరికతలో - సామాన్యుని జీవనమెట్టిది. తాజ్ మహల్ నిర్మాణానికి - రాళ్ళెత్తిన కూలీలెవ్వరు? - అని ప్రశ్నించిన అభ్యుదయ కవిత్వం

ఒక వ్యక్తిని మరొక వ్యక్తి
ఒక జాతిని వేరొక జాతి
పీడించే సాంఘిక ధర్మం
ఇంకానా ? ఇకపై సాగదు

అంటూ ఖచ్చితంగా ప్రకటించింది. ఆధునిక కవిత్వం గతాన్ని భవిష్యత్తును దర్శింపచేసేది. వర్త మానంలో రాయబడేది, త్రికరణ సుద్ధిగా చేసేది కాబట్టి త్రికాలాల లోనూ వర్తిస్తుంది. పదార్థం నిరంతరం చలనంలో ఉం టుంది. కనుక నిత్యపరిణామశీలమై ఉంటుంది. ఈ మార్పుకు ఒక చారిత్రక క్రమం ఉంటుంది. మార్పుకు కారణమైనది భౌతిక శక్తులు కనుక దాన్ని గతితార్కిక భౌతికవాదం' అంటారు. నిరంతరం విరుద్ధ శక్తుల మధ్య ఘర్షణ కొనసాగుతూ, ఐక్యత ఉంటుందన్న మార్క్సిజం ఆలోచనా విధానాన్ని గతితార్కిక భౌతికవాదం' అంటున్నాం.

ఇతరేతర శక్తులు లేస్తే
పడిపోయెను పేకమేడలై
పరస్పరం సంఘర్షించిన
శక్తులలో చరిత్ర పుట్టెను.

అని ఆ దేశ చరిత్రలలో విశ్లేషించాడు. ఈ సంఘర్షణలే గుణాత్మక పరిణామాలకు దారి తీస్తాయని .. విశ్వాసం. కమ్యునిష్టు మానిఫెస్టోలోని "The history of all hitherto existing society ishe history of class struggle' అన్న మౌలిక సూత్రాన్ని పరస్పరం సంఘర్షించిన శక్తులలో చరిత్ర పుట్టెను అన్న నిరంతర సత్య ప్రకటనగా అఘోషించాడు. 'దేశభక్తి గీతం రాసి జాతీయంగా

గురజాడ అప్పారావుగారు ఎంతటి అభ్యున్నతిని అర్థించారో అంతటి ఔన్నత్యాన్ని దేశచరిత్రలు గీతం రచించి శ్రీశ్రీ సముపార్థించుకున్నాడు. ఈ విధంగా అభ్యుదయ ధోరణిలో సాగిన కవిత్వంలో మార్క్సిజంలోని పరస్పర సంఘర్షణ, విరోధవైరుధ్యాలు, గుణాత్మక పరిణామాలు శ్రీశ్రీ రాసిన విడి విడి గేయాలలో ఒక్కొక్క సారి కనిపిస్తే, ఈ మూడు కలిసి ఒకేసారి, ఒకే గేయంగా కూడా కనిపించవచ్చు. కవికి ఒక ప్రత్యేకత ఉన్నది. అతడు సమాజంలో అందరిలాగే ఒకడైనా అందరికంటే ప్రత్యేకమైనవాడు కవి మాత్రమే. అందరూ అనుభూతి పొందు తారు, కానీ అనుభూతిని వర్ణించి ప్రదర్శించ గలగడమే అతని ప్రత్యేకత.

"సకలదేశ కార్మికులారా ! ఏకం కండని ప్రభోదించిన మార్క్యాజం ప్రాపంచిక దృక్పథాన్ని ఆదర్శంగా స్వీకరించిన అభ్యుదయకవులు ప్రగాఢమైన దేశభక్తితో పాటు తమ కవిత్వంలో విశాలమైన అంతర్జాతీయ దృక్పథాన్ని ప్రదర్శించారు.

"చీనాలో రిక్షావాలా
చెక్ దేశపు గనిపనిపి
ఐర్లండున ఓడ కళాసి
అణగారిన ఆర్తులందరూ
హాటన్ టాట్, జూలూ, నీగ్రో
ఖండాంతర నానా జాతులు

చారిత్రక యదార్థ తత్వాన్ని ఒక గొంతుక" తో చాటిస్తారనీ, దీర్ఘశ్రుతిలో తీవ్రధ్వనిలో విప్లవశంఖం వినిపిస్తారని సూచించాడు. పైన వివరించిన కవిత్వాన్ని దృష్టిలో పెట్టుకొని కత్తివంటి కలంపట్టిన విప్లవ పథ నిర్దేశకుడు శ్రీశ్రీ.

తెలుగు కవితను అభ్యుదయపథంలో ముందుకు నడిపి, ప్రజల మనసులలో సంతకం చేసిన మహాకవి శ్రీశ్రీ.'ఆధునికులలో నవ్యుడు శ్రీశ్రీ' 1910లో ఆంధ్ర కవిత్వంలో ఆధునికత్వంతో పాటు శ్రీశ్రీ అవతరించాడు. మన శ్రీశ్రీ ప్రపంచకవి కాడు, మరో ప్రపంచ కవి. తెలుగు సాహిత్యాన్ని విప్లవపూరితం చేసి, కవితకు నవతకు నారుపోసి, నీరుపోసి ఈ యుగాన్ని తన యుగంగా చేసుకొన& ద్రష్టగా శ్రీశ్రీని అభివర్ణించవచ్చు. శ్రీశ్రీ ఒక కవి మాత్రమే కాదు. ఒక ఉద్యమం. ఇరవయ్యవ శతాబ్ధి ద్వితీయార్ధంలో శ్రీశ్రీకి ఉన్నంతమంది అభిమానులు ఆయన మార్గాన్ని అనుసరించిన వారు మరే కవికి లేరనడం అతిశయోక్తికాదు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 5(2), May 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

వి.ఆర్.విద్యార్థి కవిత్వంలో జీవన వైవిధ్యాలు

- కే. సుధ, యస్.ఎ., తెలుగు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ఎర్రాపహాడ్, కామారెడ్డి.

ప్రాచీన, ఆధునిక ప్రతిభావంతులైన కవులకు తమసొంత గొంతు తప్పని సరిగా ఉంటుంది. తిలక్, శేషేంద్ర, సినారె వంటి ప్రతిభావంతులైన ఆధునిక కవులు ఆధునిక కవిత్వ ప్రపంచంపై తనదైన ప్రత్యేక ముద్ర వేశారు. సమకాలీన మానవ జీవితాన్ని వీరి రచనలో దర్శించవచ్చు. సమాజానికి వ్యక్తే కేంద్ర బిందువు. కనుక వ్యక్తిలో చైతన్య స్ఫూర్తిని నింపవలసిన అవసరం ఉన్నప్పుడు కవి అభివ్యక్తి మాత్రమే ఆ పనిని సమర్థ వంతంగా చేయగలదు. దాని వల్లనే సమాజంలో సమూలమైన మార్పును తీసుకురాగలిగే శక్తి కేవలం కవిత్వానికే ఉందని సత్యం స్థిరపడుతుంది. ఈ కోణంలో నుండి వి.ఆర్ విద్యార్థి కవిత్వాన్ని దర్శిస్తే తన అభివ్యక్తి చైతన్యం ఎంత గొప్పస్థాయిలో ఉందో తెలుస్తుంది. విద్యార్థి తనదైన గొంతుతో పలికించిన కవిత్వంలో మనం సమకాలీన సమాజాన్ని సమాజంలో కనిపించే అసమాతల్ని, అపసవ్య విషయాల్ని ఆయన రచనల్లో అడుగడుగునా చూడగలం.

భిన్నమైన, విలక్షణమైన, విన్నూతమైన, వైవిధ్య భరితమైన కవితా కుసుమాలను ప్రపంచానికి అందించిన అచ్చమైన కవి వి.ఆర్.విద్యార్థి. వీరి ప్రతి కవితా హృదయాన్ని హత్తుకునే విధంగా ఉంటుంది. వీరి కవిత్వం స్పందించే హృదయం ఉన్న ప్రతీ వ్యక్తికి నూతన ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని, ఉత్తేజాన్ని కలిగిస్తుంది. జీవిత విధానాన్ని, జీవిత సరళిని మార్చుకోవాలని అన్పిస్తుంది. ఆనందంగా బతకాలని అన్పిస్తుంది.

అదేవిధంగా సమాజంలో వచ్చే ఒడిదుడుకులను ఎదుర్కోవాలన్పిస్తుంది. ప్రపంచం పరిమితమైంది కాదు. అపరిమితమైన ప్రపంచానికి అవధులు లేవని చెప్పాలని మనను ఆరాటపడుతుంది. వ్యక్తుల మధ్య ఉన్న సంబంధాలు, వారి జీవన విధానం, ప్రకృతి, అంత ర్మథనం, మానవీయత, సాత్వికత, వాస్తవికత, బావుకత, తదితరాంశాలను లోతుగా అధ్యయనం చేసి బాధ్యతా యుతంగా, సామాజిక స్పృహతో తన కవిత్వాన్ని సామాజిక శ్రేయస్సును కోరుతూ సమాజానికి అందించిన కవి వి.ఆర్.విద్యార్థి. ఆయన పూర్తి పేరు వేలూరి రాములు విద్యార్థి ('విద్యార్థి' అనేది కలం పేరు)

కవి తన ఆలోచనలను అక్షర బద్ధం చేసేటపుడు తాను చెప్పదలచుకున్న విషయం పాఠకుని హృదయాన్ని స్పృశించాలన్న తీవ్ర తపనతో తనలోవున్న సర్వశక్తుల్ని కవిత్వంగా మలచి చెప్పే విధానాన్నే మనం అభివ్యక్తి అంటాము. ఇదే అతనిని ఉత్తమ కవిగా నిలబెడుతుంది. అభివ్యక్తి విషయంలో కవులను అంచనా వేస్తే ఇది అందరి కవులకు సాధ్యం కాదు. చెప్పే విధానంలో అభివ్యక్తి విశిష్టతను బట్టి అంచనా వేసి అది ప్రథమ శ్రేణి కవిత్వంలో నిలుస్తుందా లేదా అని చెప్పవచ్చు. ఇతివృత్తం ఏదైనా సమకాలీన విషయాన్ని ఆయా సందర్భాల్ని తన అక్షరాల్తో బొమ్మ కట్టించి చదువరి హృదయాల్లో చిరస్థాయిగా పాదుకు పోయేట్టు చేస్తాడు. అంతేకాదు బుద్ధిజీవులు గనుక ఆ దిశగా ఆలోచించి పరిష్కారాలకై అన్వేషించే విధంగా వ్యక్తీకరిస్తాడు. ఆ వ్యక్తీకరణనే అభివ్యక్తిగా భావిస్తే విద్యార్థి కవిత్వంలో ఆ అభివ్యక్తి విశిష్టమైన తన రచనలను గొప్పగా వెలిగిస్తు న్నాయి. సుదీర్ఘమైన తన జీవనయానంలో తాను చూచిన, అనుభవించిన ఆలోచించిన అన్ని విషయాల్లోని మంచి చెడ్డలను, మానవ సంవేదనలను దాదాపు తన అన్ని కవితా సంకలనాల్లోనూ కవిత్వ రూపంలో విశ్లేషించి మనకు అందించారు. విశ్వవ్యాప్తమైన సంగతులను మన హృదయాల్లో తన అభివ్యక్తి కారణంగా పదిల పరిచిన కవి విద్యార్థి.

విద్యార్థి విశ్వం చూసిన కవి. విశ్వాన్ని మనకు చూపించిన కవి. ఈ ప్రపంచపు అన్ని పార్శ్వాలను స్పృశించిన మహా ప్రవక్తవలె సమాజానికి బోధిస్తాడు. విద్యార్థి అన్ని కవితా సంకలనాలలో చక్కటి వ్యక్తీకరణ విధానం కనిపిస్తుంది. దాన్నే ఆయన అభివ్యక్తి వైశిష్ట్యంగా మనం చెప్పుకోవచ్చు. సమాజాన్ని చిత్రీకరించటం, రాజకీయార్థిక, సాంస్కృతిక సంబంధాలలోని జీవితాన్ని వాస్తవికతా దృక్పథం నుండి చూపించడం జీవితంలోని పీడిత తాడిత వర్గాల పట్ల కేవలం సానుభూతితోనే కాకుండా ఆచరణ సాధ్యంగా వినియోగించుకొని సమకాలీన వ్యక్తి జీవితాన్ని సమగ్రంగా తన కవితల్లో వ్యక్తం చేశారు. 1945లో జన్మించిన విద్యార్థి తన 16వ యేట జిడ్డు కృష్ణమూర్తి ఆలోచనా ధోరణికి ఆకర్షితులై 1970 జనవరిలో జిడ్డు కృష్ణమూర్తితో ఇంటర్వూ తీసుకొని జీవితపు అనేక మౌలికకాంశాలపై తన సందేహాల్ని తీర్చుకొన్నాడు. అప్పుడే ఆయన కవిత్వరచనకు పునాది వేసుకున్నారు. ఆత్మ విచారణ లాంటి తాత్విక విషయాలను ఆయన ద్వారా తెలుసుకున్నారు.

ఆధునిక తెలుగు వచనకవితారంగంలో తనదైన విశిష్ట శైలిలో కవిత్వాన్ని పండించి తెలుగు కవిత్వ ప్రేమికులకు అందిస్తున్నారు. వి.ఆర్.విద్యార్థి. మానవుల మధ్య పగలు, ద్వేషాలు, ప్రేమలూ, ఆర్ధతలు, పోరాటాలూ, త్యాగాలు, రకరకాల జీవన వైరుధ్యాల్ని కవిత్వం కాన్వాస్ పైకి ఎక్కించిన కవి శ్రీ వి.ఆర్.విద్యార్థి అనుభూతుల్ని గాఢమైన అభివ్యకితో పొంగులెత్తించిన కవితా సంకలనం ఘర్మ సముద్రం. తల్లిలో ఆత్మీయత, తండ్రి పరిరక్షణ బాధ్యత కలిస్తే కవి హృదయం కోటానుకోట్ల అలల సంక్షోభాల్నించి మనిషి భావాన్ని కాపాడేవాడు కవి. అది నిజమైన స్పందన. అందుకే విద్యార్థిగారు మానవ సమాజాన్ని పీడిస్తున్న దళారి వ్యవస్థను నిరసిస్తూ రమ్మన్నాడు. సమాజంలోని సామాన్యుడు చిందించే ఘర్మజలానికి ఖరీదు కట్టే షరాబులు లేరన్న శ్రీశ్రీ భావానికి గొప్ప పొడిగింపు ఈ ఘర్మసముద్రం.

అన్ని దేశాల సంస్కృతీ చిహ్నాల నిర్మాణాల వెనక ఘర్మజీవుల శ్రమ ఎంత ఉందో అంచనా వేశాడు. అదొక మహాసముద్రమంత ఉందని గుర్తించాడు. దాని లోతు తెలియలేమని భావించాడు. దానికి సరిహద్దుల్లేవన్నాడు. విద్యార్థి కవితాశక్తి నినదించిన మంచి కవితల్లో ఈ 'ఘర్మసముద్రం' ఒకటి.

ఒక కొత్త ప్రదేశాన్ని చూసినపుడు, ఆ ప్రదేశంలోని వింతలు, విశేషాలు చూడడం ఒక ఎత్తు. చూసిన ప్రతీ ప్రాంత విశేషాలను కవిత్వ రూపంలో వెలువరించడం మరో ఎత్తు. స్పందించిన హృదయలోతులనుండి బయటికి వచ్చిన భావాలు స్థిరంగా ఉంటాయి. ఆ భావాల ప్రతిరూపమే "మంచు మైదానం." మంచు మైదానాన్ని చూడడం కవికి కొత్త కాదు. భారతీయ సంస్కృతికి భిన్నమైన సంస్కృతి ఉన్న దేశంలోని వింతలు, విశేషాలు చెప్పడం వల్ల అక్కడి ప్రాంత ప్రజల జీవన సరళి మనకు తెలుస్తుంది.

కాలానుగుణంగా సమాజంలో మార్పులు రావడం సహజం. ఆ మార్పులు మనం ఉపయోగించే ప్రతి టెక్నాలజీలో వస్తాయి. అదే విధంగా కవుల మనసుల్లోనుండి తాను అనుభవించిన జీవిత పాఠాలకు అనుగుణం మార్పులొస్తాయి. ఆ మార్పులు నిత్య నూతనంగా ఉంటాయి. కవి విద్యార్థి కవిత్వంలో కూడా తాను ఉద్యోగం చేసే సమయంలో ఉన్న పరిస్థితులకు అనుగుణమైన అంశాలు తన పిల్లలు ఉద్యోగం చేసే సమయంలో ఉన్న ఆధునిక అంశాలు కనిపిస్తాయి. విద్యార్థి గారు మంచు మైదానంలో ఉద్యోగం చేశారు. అలాగే వారి పిల్లలూ మంచు మైదానంలోనే ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ రెండు కాలల్లో వచ్చిన కవిత్వాన్ని తులనాత్మకంగా పరిశీలిస్తే చాలా తేడాలున్నాయి. విద్యార్థిగారు ఉద్యోగం చేసే సమయంలో దేశం శత్రువుల బారిన పడకుండా కాపాడి, భారతీయ పౌరునిగా తన విధిని నిర్వర్తించారు. "తరతరాలకూ తీరని సమస్యలకు/ తిరుగులేని పరిష్కారం/ నూతన వ్యవస్థ ఆవిష్కారం"

"నియంతల నిలకడ కోసం/ దళారుల రక్షణ కోసం/ కిరాయి మూకల అరాచకం" అంటూ దేశాన్ని సంరక్షించే ప్రయత్నం చేశారు. కవిత్వంలో కవికి తన చుట్టూ ఉండే ప్రకృతి, సామాజిక జీవన విధానం మాత్రమే కన్పిస్తుంది. సహృదయులకు అందించే కవిత్వమూ అదే. కాని, దేశ సరిహద్దుల్లో ఉన్న జీవన విధానం, ఇతర దేశాలనుండి మన దేశానికి కలిగే నష్టం అక్కడ ప్రత్యక్షంగా చూసి అనుభవించిన వారికే తెలుస్తుంది. కవి "అలలు", "పలకరింత" కవితా సంపుటాల్లో అనేక అంశాలు దేశ సరిహద్దు ప్రాంతానికి చెందినవి చూస్తాం. దేశ సరిహద్దు స్థితిగతుల్ని అంచనా వేసుకుంటాం. కొత్త అంశాలను కవిత్వంలో చెప్పి నూతనత్వాన్ని సృష్టించారు విద్యార్థి.

యుద్ధం- శాంతి, తుపాకి-శాంతి, విమాన విలాపం, ఎవరు బాధ్యులు, ఏ యుద్ధం ఎవరికోసం, మేఘాలయాలో నజాతీయులు.. తపన, సైనికుడి ఉత్తరం, పిల్లలే నయం తదితర కవితల్లో దేశ సరిహద్దు ప్రాంతాల్లోని వాస్తవికాంశాలు చూస్తాం. అందుకే "అలలు" కవితా సంపుటిలో ఇదొక "నూతన క్షితిజం" అని ఏల్చూరి సుబ్రహ్మణ్యం ప్రస్తుతించారు. "వ్యక్తి సమాజ ప్రయోజనం కోసం సమాజం వ్యక్తి ప్రయోజనం కోసం నిరంతరాయంగా పోరాటం జరుపుతున్నప్పుడు జీవితపు వివిధ ఆకృతులు, రీతులు మానవునితో, మానవుని ప్రత్యక్ష అవశ్యకతలు ఆదర్శాలతో, భావనలతో ముడిపడి ఒక స్పర్శాన్ని సిద్ధింపజేసుకుంటాయి. ఇదొక నూతన క్షితిజం. "ఆర్ద నయనాలు" చూస్తున్న ఆ నూతన క్షితిజం నిరాశకు, నిస్పృహకూ తావు లేనిది. ముందుకు వెనుకకు జరుగుతూ రంపంలా అడ్డుగోడలను నరుక్కుంటూ ముందుకి సాగడమే దాని పని. ఆ పని కవి విద్యార్థిగారి కవిత్వం ద్వారా వెల్లడయింది.

వర్తమాన భవిష్యత్ కాలాల్లో జరిగిపోయిన, జరుగుతున్న జరుగబోయే అనేక సమాజపరమైన అంశాలను తన నెత్తిపై వేసుకొని, అందరినీ సంఘటిత పరుస్తూ కవిత్వం రాస్తున్న కవి విద్యార్థి కవిత్వం వైవిధ్య భరితమైందని చెప్పవచ్చును.

ఆలోచనామృతాన్ని, జీవనానందాన్ని, కమ్మనైన కవిత్వం ద్వారా కల్పించిన, వినిపించిన, చదివించిన ఘనత కవి విద్యార్థిది. నేను కవిత్వంలోని కొన్ని అంశాలనే కొన్ని పార్శ్వాల్లోనే పరిశీలించాను. ఇంకా పరిశోధిస్తే 1960 నుండి 2010 సంవత్సరం వరకు కవి ఆలోచనా సరళిలో వచ్చిన మార్పులు, భాషా మార్పులు, పదబంధాలు, ఛందస్సు, వచన కవిత్వ పోకడలు, అభ్యుదయ కవిత్వం, నేడు ప్రాంతీయ పోరాటాల్లో భాగంగా వస్తున్న అస్తిత్వ కవిత్వం, ఆదాన ప్రదానాలు (borrowing words) తదితరాంశాలు ఎన్నో విద్యార్థిగారి కవిత్వంలో వున్న స్థూల అంశాలు.

ప్రకృతిని ఆరాధించే భావుకునిగా, ఊహా ప్రేయసిని వర్ణిస్తూ అంతర్మధనం చెందే అంతర్ముఖునిగా, అభ్యుదయ కవిగా, విప్లవకవిగా, మానవీయ కవిగా రకరకాలుగా విద్యార్థి గారిని వారి కవిత్వంతో చూస్తాం. సామాజిక శ్రేయస్సును ఆశిస్తూ వెలువడిన కవిత్వం స్థిరంగా ఉంటుందని విద్యార్థిగారన్న మాటలు. ఆ మాటలను కవిత్వ రూపంలోకి వెలువరిస్తూ సుస్థిరమైన, శ్రేయఃకరమైన, బాధ్యతతో కూడిన సమాజాన్ని నిర్మిస్తున్నారు. విభిన్న వాతావరణాల్లో సైనికుడిగా దేశరక్షణకై సరిహద్దుల్లో వున్నా ఉద్యోగాన్ని, కవిత్వాన్ని, ఫిలాసఫీని, ఇంగ్లీష్ లిటరేచర్‌ని, స్నేహాన్ని మానసికంగా పెన వేసుకున్నరు.

విద్యార్థికి యుద్ధం ఇష్టం ఉండదు- కానీ యుద్ధనీతి కావాలంటరు. ఉద్యమాలు ఇష్టముండవు కానీ ఉద్యమ కారుల్ని ప్రేమిస్తరు. విద్యార్థి గారు నిత్యం నల్గుర్ని ప్రేమిస్తున్నవాడు. నల్గురికై తపిస్తున్నవాడు. తన గురించి కాకుండా ఇతరుల గురించి ఇతరులకు పరిచయం, ప్రచారం చేస్తున్నవాడు లౌక్యం నేర్వని, అనవసరపు రాజీపడని, కేవలం 'తనలాగ తాను' నిలబడే సైనిక కవి ఆయన. కవిత్వాన్ని సీరియస్‌గా రాస్తున్న కవి విద్యార్థి

పేరు- ఖచ్చితంగా కవులు, సాహిత్యా భిమానులందరికి తెలవాలి. విద్యార్థి కవితల్లో ప్రాపంచికమైనవి, విశ్వజనీన మైనవి చాలా ఉన్నాయి. వాటి నుండి కొన్నింటినైనా ఈ సందర్భంగా పరిశీలించాల్సి ఉంది. విద్యార్థిగారికి కవితలు రాయడం వృత్తికాదు. కేవలం ప్రవృత్తి మాత్రమే. విద్యార్థి సహజ కవి. ఎవరి ప్రభావం లేకుండానే వికసించిన ఒక "ప్రకృతి పువ్వు"

వీరు వాయుసేనలో సేవలందిస్తూ 1965 ఇండో-పాక్ యుద్ధం మరియు 1971 బాంగ్లాదేశ్ యుద్ధాలలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. 1956లో మొదటిసారిగా తన అనుభవాలను కవిత్వంగా వెలువరించారు.

అలలు (1987)
పలకరింత (1996)
ఘర్మ సముద్రం (2004)
మంచు మైదానం (2005)
ఖండాంతర కవిత్వం (2007)

అస్మా కాలమ్స్ (2010) మొదలైన కవితా సంపుటాలు ఆవిష్కరించారు.

ఇవ్వాళ సమాజాన్ని పీడిస్తున్న ఉగ్రవాద భూతాన్ని గూర్చిన ఆలోచనలు కవిని ఎంతో అలజడికి గురిచేశాయి. ఆయన కేవలం క్రమశిక్షణ గల సైనికుడే కాదు, హృదయం ఉన్న మనిషి అందుకే సమాజంలో ఉగ్రవాదులకున్న కమిట్ మెంట్ ప్రజలకు ఎందుకు లేదని "పైచేయి" శీర్షికతో రచించిన కవితలో ప్రశ్నించాడు.

బాంబులు విష సంస్కృతికి చిహ్నాలు. దేశాల్ని కబళించాలన్న సామ్రాజ్యవాదాలకు చిహ్నాలు. మానవ నాగరికత విధ్వంసానికి చిహ్నాలు. మానవ జాతుల మధ్య అనేక కారణాలవల్ల యుద్ధాలు సంభవిస్తున్నాయి. వాటన్నింటినీ కవి అసహ్యించుకుంటున్నాడు. నియంతల అంతరంగాల్లో గూడుకట్టుకున్న యుద్ధాన్ని ప్రశ్నిస్తున్నాడు. ప్రజాస్వామ్యవాదులు దాన్ని ఎదిరించాలన్నాడు. తాత్సారం పనికిరాదన్నాడు. శాంతికాముకుల నిరాసక్తతను ఎత్తి చూపుతూ మానవునిదే పైచేయి కావాలని వాంఛించాడు.

కవిని అతని కవిత్వంలోనే కల్సుకోండి" అని కోరుకుంటున్న వి.ఆర్.విద్యార్థి పూర్వ రచనల లాగే ఈ 'ఘర్మసముద్రం' ఒక విశేషసంపుటిగా నేటి సాహిత్యంలో స్థానం సంపాదించుకుంటుంది. సమాజ గమనవేగాన్ని, నాగరికతా ధోరణులను, బలహీనపడుతున్న మానవ సంబంధాలను తనదైన శైలిలో కవిత్వీకరించి నిబద్ధత కలిగిన పాఠకులను కలవరపరిచిన కవి వి.ఆర్.విద్యార్థి. తేలిక పదాలతో, పదచిత్రాలతో పాఠకున్ని కట్టిపడేసే వి.ఆర్.విద్యార్థి కవితల్లో గొప్పకవి, ఓ తాత్వికుడూ ఉన్నాడు. పలకరింత సంపుటిలోని 'మాకోసం' 'సంజీవని' కవితల్లో వృత్తి మీద మక్కువను ఈ కవి ఎంత అందంగా వర్ణించాడో మాటల్లో చెప్పలేము. "డ్యూటీని ప్రాణం కంటే మిన్నగా ఆయుధాన్ని భార్య కంటే ఎక్కువగా భావించే వాళ్ళం" (మీ కోసం కవిత) అనే పాదమే అందుకు మచ్చుతునక. ఈ ప్రకృతి అంటే ఈ కవికి వల్లమాలిన అభిమానం. అందుకే చెట్టు, పుట్టా, గుట్ట, కట్ట, చంద్రుడు, నక్షత్రాలు, కొండలు, కోనలు దేన్ని వదలలేదు. "మంచు మైదానం", "ఖండాంతర" కవితా సంపుటాల్లో ఎక్కువ భాగం కవితలు ప్రకృతి మాతకు నీరాజనాలు ఇచ్చినవే ! అలలు, పలకరింత, ఘర్మ సముద్రం, మంచు మైదానం, ఖండాంతర ఈ ఐదు కవితా సంపుటాల్లోని కవిత్వంలో ప్రకృతి, ప్రేమ, కరుణ, విశ్వ సౌభ్రాతృత్వం, తాత్వికత నిండివుంది.

కవిత్వం ద్వారా సమాజ హితం కోరుతూ సన్నిహితమైనట్లే మానవ సమాజంలోని బంధాలకు విలువనిస్తూ స్నేహపూర్వక చిరునవ్వు పలకరింతల అందరి మన్ననలను పొందుచున్నారు. ఎలాంటి భేషజాలకు తావు లేకుండ మిత్రమండలి ద్వార ఎందరికో కవితాస్ఫూర్తి కల్గిస్తూ ఉత్తేజపర్చుతున్నారు. చిన్న, పెద్ద తరతమ భేదం లేకుండ వెన్నుతట్టి లేపుతారు. ఉద్యోగరీత్యా ఎదురైన ఎన్నో అనుభవాలకు అక్షరరూపం ఇస్తే జీవితానుభవసారం వల్ల అందరిలో మమేకమైపోతారు. ఆయన జీవన సాధ్వి 'రత్నమాల' గారు పేరుకు తగినట్టుగా ఆ నిరంతర

విద్యార్థికి రత్నమాలగా కంఠమునేగాక జీవితాన్నే అలరించి నది. ఆమె ఓర్పు, నేర్పుతో 'అలలు'గా మొదలై 'పలకరింత'గా మారి 'ఘర్మసముద్రం'లో చేరి 'మంచు మైదానం'ల మీదుగా పయనించి 'ఖండాంతరాలు' దాటి 'దిగంతా'ల్ని అందుకోవడం కోసం ఆరాటపడుతున్న వి.ఆర్ విద్యార్థి రచనలు నిండా మానవత ఉట్టిపడు తుంది. విద్యార్థి కవిత్వంలో జీవన వైరుధ్యాలను వివరించడమే ఈ వ్యాస ఉద్దేశ్యం.

ఆధార గ్రంథాలు :

1. ఆధునిక తెలుగు కవిత్వం స్వరూప స్వభావాలు', 2012. నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభల ప్రచురణ.
2. అరుణ కుమారి, డి. ఆధునిక తెలుగు కవిత్వంలో మానవతావాదం-విభిన్నధోరణులు (1989)
3. విద్యార్థి రచనలు: అలలు, పలకరింత, ఘర్మ సముద్రం, మంచుమైదానం, ఖండాంతర కవిత్వం.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 5(2), May 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలంగాణ కథా ప్రక్రియ – నాడు నేడు సామాజిక చిత్రణ

– పి. సంతోషకుమార్, పరిశోధక విద్యార్థి, తెలుగు.

తెలుగు సాహిత్యంలో ఈనాడు కథా ప్రక్రియకి మంచి గుర్తింపు, గౌరవం వచ్చింది. చాలా మంది తెలంగాణ రచయితలు కథాసంకలనాలు వెలువరిస్తున్నారు. వివిధ దిన, వార, మాస పత్రికలు కూడా కథాసాహిత్యానికి సముచిత స్థానం కల్పిస్తున్నాయి. ప్రతి రచయితకు కథ రచించడానికి ఒక సాహిత్య నేపథ్యముంటుంది. ప్రాంతం, ప్రాంతీయత తెలుగు కథకి ఇవాళ కొత్త అంశాలు కావు. తెలుగు కథ పుట్టినప్పటినించీ 'ప్రాంతం' ఆ కథకి పునాది. ప్రాంతం నేపథ్యం లేకుండా తెలుగు కథ ఏనాడూ లేదు. కాని, ప్రాంతాన్ని వొక దృక్పథాంశంగా తీసుకోవడం గత మూడు దశాబ్దాలుగా తెలుగు కథా నిర్మాణంలో, కథా సాహిత్య విమర్శలో కనిపిస్తున్న మార్పు. అయితే, ప్రాంతీయ వాదం అనే భావనకి ఇంతకు ముందే తెలుగు సాహిత్య, సామాజిక రంగాలలో వొకచట్రం నిర్మితమయి వుంది కాబట్టి, ఆ పదానికి బదులు 'స్థానికత' అని కొంత విస్తృతార్థంలో వుపయోగించాల్సిన అవసరం వుంది. ''ప్రాంతీయ అసమానత అనే అంశమే ఈ కొత్త శతాబ్ది ప్రయాణానికి కేంద్రబిందువు అయినప్పటికీ, తెలుగు కథ ఆ పరిమితిని దాటి, 'స్థానికత'ని బలంగా తీర్చిదిద్ది, ప్రపంచీకరణని సవాలు చేయబోతుంది. ఆ ప్రాంతంలో వుండే ఇతర అసమానతల్ని కూడా సమంగా చూడక తప్పదు. తెలంగాణలో దళిత స్త్రీవాదులు, ముస్లిం రచయితల కథల్లో ఈ కొత్త అసమానతల కోణాలు మనం చూడవచ్చు.

ఇక్కడి స్థానిక సమస్యల సమాహారాన్ని పాఠకుని కళ్ళకు కట్టిస్తున్నాయి. ఇతర ప్రాంతాల కథల స్థానికతకు, తెలంగాణా కథ స్థానికతకు ప్రధానమైన భేదం కూడా ఇదే. నేల విడిచి సాము చెయ్యని కథ తెలంగాణా కథ. అంటే కాల్పనికత కన్నా వాస్తవికతకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడమే తెలంగాణా కథలోని స్థానికత. ఇది నాటి నుంచి నేటిదాకా కొనసాగుతున్న ధోరణిగా గుర్తించవచ్చు. సంక్షోభాలు, దుఃఖాలు, పేదరికం, అమాయకత్వం, అవిద్య, వివక్ష, నిజాయితీ, పీడన వంటి ఎన్నో పార్శ్వాలు ఈ వందేళ్ళ తెలంగాణా కథలో చోటు చేసుకోవడం పరిశీలిస్తే ఈ కథల్లో స్థానికతను మనం అంచనా వెయ్యవచ్చు.

తెలంగాణకు సుదీర్ఘ కాలం నుంచే కథా సంస్కృతి ఉంది. 'బృహత్కథ' కాలం నుంచే తెలంగాణ సాంతం 'కథా నిలయం'గా విలసిల్లింది. శాతవాహనుల ఆస్థానానికి చెందిన గుణాఢ్యుడు రచించినది 'బృహత్కథ'. ఇది భారతీయ కథా సాహిత్యానికే కాదు, యావత్ప్రపంచ కథా సాహిత్యానికీ తలమానికమైంది. గోవర్ధనుడు, బాణుడు, కాళిదాసు వంటి సంస్కృత పండితులు తమ తమ కావ్యాలలో బృహత్కథను, గుణాఢ్యుడిని ప్రస్తుతించగా, కథా వర్గానికి బృహత్కథే ఉదాహరణ అని దండి వ్యాఖ్యానించారు. సమగ్రాంధ్ర సాహిత్యంలో ఆరుద్ర గుణాఢ్యుని గూర్చి ప్రస్థావిస్తూ- 'ప్రపంచ కథానికలకి ఆద్యబ్రహ్మ అనదగ్గ గుణాఢ్యుడు, ఆంధ్రుడు కావడం, తెలుగు వారందరికీ గర్వకారణం' అని అభివర్ణించారు. గుణాఢ్యుడు ఆంధ్రుడే అయినా శాతవాహనుల పరిపాలనంతా నేటి కరీంనగర్ పరిసర ప్రాంతంలోనే జరిగినట్లు చరిత్ర ఆధారాలున్నాయి. కావున మొదటగా గుణాఢ్యుడు తెలంగాణీయుడన్న విషయాన్ని గుర్తించాలి. ప్రసిద్ధ చరిత్రకారులు స్వర్గీయ బి.ఎన్.శాస్త్రి గారు చాలాకాలం క్రితమే ఈ విషయాన్ని నిర్ధారించారు.

బృహత్కథ పునాదిగా అనేక కథలు సాహిత్యంలో చోటు చేసుకొన్నాయి. కథా సరిత్సాగరం, భేతాళ పంచవింశతి, సింహాసన ద్వాత్రింశిక, శుక సప్తతి, పంచతంత్రం, హితోప

దేశం వంటి కథా గ్రంథాలు రచించబడ్డాయి. అనాదిగా వస్తున్న వేద సాహిత్యంలో, ఉపనిషద్గ్రంథాలలో, అష్టాదశ పురాణాలలో, ఇతిహాస కావ్యాలలో కథ అనేది ఏదో ఒక రూపంలో ఉంటూ వచ్చింది. రమారమి ఇదే సమయంలో భారతీయ సాహిత్యంలో జైన కథలు, బౌద్ధ జాతక కథలు ఆవిర్భవించాయి. ఇదంతా కథకు పూర్వ చరిత్ర కాగా, ఆధునిక సాహిత్యంలో కథ వచన ప్రక్రియగా ఒక ప్రత్యేకమైన రూపాన్ని ధరించి, సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకొంది. ఇరవయ్యో శతాబ్దిలో ఆరంభమైన కథా ప్రక్రియ నేడు వందేళ్ళ పండుగను జరుపు కొంటుంది. కాని తెలంగాణ కథకు వందేళ్ళ కంటే పూర్వపు చరిత్రే ఉందని ప్రముఖ తెలంగాణ రచయిత్రి డా॥.ముదిగంటి సుజాతారెడ్డి స్పష్టం చేశారు.

"1956కి పూర్వం తెలంగాణాలో ఇరవై మందికి పైగా మహిళాకథకులు తమ కథా రచనలు వెలువరించారన్న విషయం తెలుస్తుంది. కాని అవి అందుబాటులో లేకపోవడం వల్ల వారికి సంబంధించిన సమాచారం పొందువరచలేక పోయాను. అందులో కోరాడ భూషణమ్మ, భారతమ్మ, శిరుగూరి రత్నమ్మ, పి.సరళాదేవి, ఎ.పి.సీతాదేవి, భారతీ రత్నకాంబ, విజయలక్ష్మి తదితరులు ముఖ్యులు, శిరుగూరి రత్నమ్మ 'వినాశకాలే విపరీతబుద్ధి' వంటి కథల్ని రచించారు. పి.సరళాదేవి విజయనగరం ప్రాంతానికి చెందినవారు కాని ఒక దశాబ్ద కాలం పాటు మన తెలంగాణాలో ఉండి 'ఎదురు చూస్తున్న ముహూర్తం, కుంకుమరేఖలు' వంటి కథా సంపుటాలను వెలువరించారు. భారతీ రత్నకాంబ ఆంధ్ర మహిళా సభలకు అధ్యక్షత వహించి స్త్రీ చైతన్యం కోసం పాటుపడ్డారు. వందేళ్ళ తెలంగాణ తెలుగు కథా చరిత్రలో తొలి తరం తెలంగాణా మహిళా కథకుల కథలు ఖచ్చితంగా నిలుస్తాయని తెలుగు సాహితీ లోకం ఆశిస్తుంది.

తెలంగాణ కథకులు మొదటినుంచి కథలు రాసి ఊర్కోలేదు. సమాజ వికాసం కోసం కృషి చేసారు. వాళ్ల జీవితాలు, సాహిత్యం వేరు కాదు. అనేక రకాల అననుకూలతల నడుమ తెలంగాణ కథ అట్టడుగు వర్గాల నుంచే వికసించింది. తొలి మలి తరాల్లో గణనీయమైన కథలు వచ్చినా భూస్వాముల దోపిడిని పీడనను ఎదుర్కొనే కథలే ఎక్కువ వచ్చాయి. నైజాం రాష్ట్రంలో పీడనకు సంస్కరణకు మించిన కథా వస్తువులు రచయిత లను ప్రభావితం చేయలేకపోయాయి. అందుకే తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చి నైజాం పీడన పోయే వరకు వలస జీవితాల చిత్రణ జరగలేదు. తర్వాత దశకంలో వలస చిత్రీకరణ జరిగినా చాలా తక్కువ కథలు వచ్చాయనే చెప్పాలి. పారిశ్రామికీకరణ కార్మికుల వలస కథలు 80 ప్రాంతంలో మొదలయ్యాయి. వలసలు రెండు రకాలుగా సాగాయి. బతుకుదెరువు కొరకు ఒక రకమైతే సంపాదన కోసం మరో రకం. కథా సాహిత్యంలో ఎక్కువగా బతుకు దెరువు కోసం వెళ్ళిన వలసలనే చిత్రించడం జరిగింది.

తెలంగాణ కథ ఎప్పుడూ నేలవిడిచి సాము చెయ్యలేదు. యదార్థాలను చిత్రించింది. గ్రాంథిక భాష నుంచి సరళ గ్రాంథికం, వ్యవహారికం, తర్వాత ప్రజల భాషలోకి తెలంగాణ కథ మలుపు తిరిగింది. 1948 నుండి 1956 వరకు అంటే ఎనిమిది సంవత్సరాలు. 1956లో ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగింది. ఈ ఎనిమిది సంవత్స రాల్లో ముఖ్యంగా మధ్యతరగతి జీవితం నుంచి ఎక్కువ కథలు వచ్చాయి. జి.రాములు, గూడూరి సీతారాం, జి.సురమౌళి, దాశరథి, హీరాలాల్ మోరియా, కందుకూరి లింగరాజు, వట్టికోట ఆళ్వారుస్వామి, పొట్లపల్లి రామారావు లాంటి రచయితలు మధ్యతరగతి జీవితాల్లోంచి ఎదిగి కథలు రాసారు. యుగాంతం తర్వాత వలసల్లో చెప్పుకోదగిన కథలు రంగడు, మారాజు, లచ్చి కథలు. ఇవి గూడూరి సీతారాం రాసిన కథలు. తెలంగాణ భాషలో, యాసలో, నానుడులతో రాసిన నికార్సయిన కథలు ఇవి.

గూడూరు సీతారాం రాసిన 'మారాజు', 'రంగడు' రెండు కథలు వలసల్లో వైవిధ్యమైనవే. మారాజు కథలో

ఊరి నుంచి బొంబాయి వెళ్లి పట్టణాల్లో మార్పును చూస్తే రంగడు కథలో బిలాయ్‌నుంచి వచ్చి ఊరిలో మార్పులను చూస్తాము. అటు పట్టణాలు ఎలా మారిపోతున్నాయి. ఇటు పల్లెలు ఎలా మార్పు చెందుతున్నాయి. రెండింటి మధ్య మధ్య తరగతి జీవితాలు ఎలా అతలాకుతలమై పోతున్నాయి. చిత్రించిన కథలు ఇవి. రంగడు కథ 1954లో వస్తే మారాజు కథ 1957లో వచ్చింది. ఇదే సంవత్సరం ఇదే రచయిత మరో కథ 'లచ్చి' కూడా వలస, కార్మిక నేపథ్యంలోంచి వచ్చినదే. వ్యవసాయం దెబ్బతిన్నాక వ్యవసాయ ఆధారిత వృత్తులన్నీ దెబ్బతిన్నాయి. ముఖ్యంగా సంచార జాతులకు ఉపాధి కరువైపోయింది. వారు కార్మికులుగా పట్టణాల్లోకి వెళ్లారు. పల్లెనుండి పట్నం పోయిన వ్యక్తి ముందుగా, ఆధారపడేది తనకాళ్ల మీదనే. ముందుగా అతడికి దొరికే పని రిక్షా తొక్కడమే! ఆ రిక్షా కుటుంబంలో ఎలా చిచ్చు పెట్టింది, ఊరిగాని ఊరిలో వారి జీవన విధానం ఎలాంటి మార్పులకు లోనయింది ఈ కథలో చూడవచ్చు. ఈ కాలంలోనే ఆళ్వారుస్వామి గాని సీతారాం గాని గొప్ప శిల్ప నైపుణ్యతను ప్రదర్శించారు.

1956-70 ప్రాంతంలో తెలంగాణలో చాలా మార్పు లొచ్చాయి. ఆంధ్రప్రదేశ్ అవతరణతో ఉద్యోగాలు కోల్పోయినవారు, వృత్తి కార్మికులు, రైతులు, భూ నిర్వాసితులు వలస వెళ్ళారు. గ్రామాల్లో భూస్వాములు వేళ్లూనుకోవడంతో వెట్టి చాకిరి పెరిగింది. గోదావరి నదీ తీరం వెంట బొగ్గు గనులు బయటపడి బొగ్గు ఆధారిత పరిశ్రమలు పెరిగాయి. దాంతో కార్మిక వలసలు పెరిగాయి. యాజమాన్యపు దోపిడి పెరిగింది. భూ పోరాటాలు మొదలయ్యాయి. తెలంగాణ భాష మీద సాహిత్యం మీద వివక్షత పెరిగింది. వృత్తి కార్మికులు, భూస్వాముల ఆగడాలకు తట్టుకోలేని వారు బొంబాయి, బీవండి, షోలాపూర్‌కు, భూనిర్వాసితులు మైనింగ్ ఏరియాలకు, రైతులు, కూలీలు గల్ఫ్ దేశాలకు వలస వెళ్లారు. 1962లో డా॥సి.నారాయణరెడ్డి రాసిన 'బొంబాయి పోయిండు నా కొడుకు ఏడ ఉన్నాడో, ఏం తిన్నాడో' పాట నేత కార్మికుల వలసను తెలుపుతుంది.

ఈ మధ్యకాలంలో హీరాలాల్ మోరియా, రామలింగం, తాడిగిరి పోతరాజు, బోయ జంగయ్య, యశోదారెడ్డి, మాదిరెడ్డి సులోచన, దాశరథి రంగాచార్య, గంగుల నరసింహారెడ్డి, చావా శివకోటి మొదలైన వారంతా కథలు రాసారు. ఈ కథల్లో దొరల పీడన, ప్రతిఘటన, గ్రామీణ జీవితాల చిత్రణ ఉంది. ఈ కాలంలో జరిగిన వలసల మీద కథలు 1980 తర్వాత గాని రచయితలు చిత్రించలేదు. అలా చిత్రించిన కథలను కూడా వేళ్ల మీద లెక్కించవచ్చు. అప్పుడు వచ్చిన మొట్టమొదటి పాలమూరు వలస కథ బి.ఎస్.రాములు 'తిరుగుబాటు' కథ. తెలంగాణలో ఉద్యమం వివిధ సమాయాల్లో వివిధ రూపాల్ని తీసుకుంది. నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటంగా స్వాతంత్ర్యానికి ముందూ ఆ తరువాత కాలంలో సాగింది. తెలంగాణపై వలస వాదుల పెత్తనానికి వ్యతిరేకంగా 1968-72 ప్రాంతంలో తెలంగాణ ఉద్యమంగా సాగింది. తర్వాత దశలో నక్సలైటు ఉద్యమం ఊపిరి పోసుకుంది. 1975 నుండి 1985 వరకు ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమం తెలంగాణ కథకు కొత్త ఊపిరినిచ్చింది. ఉద్యమకథలు సింగరేణి కార్మిక కథలు విరివిగా వచ్చాయి.

1980-84 కాలంలో సింగరేణిలో కార్మికోద్యమాలు జరిగాయి. 1982లో సమ్మె రెండు నెలలపాటు జరిగింది. ఈ పరిణామాలను కార్మిక రచయితగా ఎదిగిన రఘోత్తమ రెడ్డి ఇల్లు (1991) కథలో చూడవచ్చు. 1981లోనే పులుగు శ్రీనివాస్ కార్మికుల గురించి 'బోనస్' అనే కథను రాసాడు. యాజమాన్యపు మోసాలను పట్టి ఇచ్చిన కథ ఇది. తర్వాత పులుగు శ్రీనివాస్ ఆరు కార్మిక కథలు రాసాడు. ఈ కథల్లో కంపెనీ కార్మికుల వ్యథలు మనకు కళ్లకు కట్టినట్లు కనిపిస్తాయి. సింగరేణి కార్మికుల జీవితాల్ని, ఊపందుకున్న కార్మిక ఉద్యమాల్ని బొగ్గుపొరల్లో (1983) నల్లకలువలు (1986) కథల్లో చూడవచ్చు. ఇవన్నీ పొట్టచేతబట్టుకుని వలసవెళ్లిన కార్మికుల జీవితాలే.

తెలంగాణలో అతి దయనీయంగా సాగిన రెండు వలసలు తర్వాత తరం రచయితలను అమితంగా ప్రభావితం చేసాయి. ఒకటి చేనేత కార్మికుల వలసలు. రెండవది అరబ్బు దేశాల వలసలు. అరబ్బు దేశాల వలస చిత్రణ 1990 తర్వాత మొదలైతే నేత కార్మికుల కథల చిత్రణ 1980 తర్వాత మొదలయింది. ఇందులో చెప్పుకోదగ్గ నేత కార్మికుల కథ జూకంటి జగన్నాథం 'వలస'. నేతకార్మికుల వలస పడుగు పేకలు నుంచి పవర్‌లూం కంపెనీల వరకు మూడు దశలుగా సాగింది. ఊరి నుంచి డివిజన్ కేంద్రానికి అక్కడి నుంచి బొంబాయి బీవండీలకు మారిన వైనాన్ని చిత్రించిన మూడు తరాల కథ ఇది. నేత కార్మికుల మీద కథలకంటే ఎక్కువ కవిత్వం వచ్చింది. నేత కార్మికుల జీవితాలను తర్వాత కాలంలో ప్రతిబింబించింది కొక్కుల భాస్కర్ కథ 'తెగిన పోగు'. బొంబాయి వలసల మీద కాలువ మల్లయ్య నిరీక్షణ, ఎదురు చూపు, వారసత్వం కథలు రాశారు. బి.ఎస్.రాములు వరుసలు, పంజరం, వారసత్వం కథల్లోనూ బతుకుపోరు నవలలో అక్కడక్కడా వలస జీవితాలను చిత్రించాడు. బొంబాయి వలసల మీద అంబల్ల జనార్ధన్ 'బొంబాయి కథలు', కార్మిక వలసలు, భూ నిర్వాసితుల మీద పి.చంద్ 'భూ నిర్వాసితులు' కథలను వెలువరించారు.

1950-70 మధ్యలో భూస్వాముల పీడన దొర గడీల పెత్తనం, సామాన్యప్రజల పాట్లు, భానిసత్వం, ఎట్టి మొదలైనవి తరువాత కాలం రచయితలకు కథా వస్తువై ఉత్తేజాన్ని నింపాయి. విరసం ఏర్పాటు, విప్లవోద్యమాలు ఇచ్చిన స్ఫూర్తి వారితో మంచి కథలను రాయించింది. బి.ఎస్.రాములు, అల్లం రాజయ్య, రఘోత్తమరెడ్డి, బోయజంగయ్య, కాలువ మల్లయ్య, సదానంద్ శారద, పి.చంద్, ఆడెపు లక్ష్మీపతి మొదలగు రచయితల కథల్లో ఈ వలస జీవితం మనకు కనిపిస్తుంది. తెలంగాణ కథకు ఒక మహిళ ఆద్యురాలని చెప్పుకుంటున్నా మధ్య తరగతి జీవితాల్లోంచి తెలంగాణలో మహిళలు రచయితలుగా ఎదగలేదు. స్త్రీవాదం, దళిత బహుజనవాదం విస్తరించి మూలాలు వెతుక్కున్న 90వ దశకం తర్వాత కూడా తెలంగాణలో ఆశించినంతగా రచయిత్రులు రాలేదు. ఆ లోటు కొంత ఇప్పుడు తీరుతుంది. వలసల వల్ల ఎక్కువ నలిగిపోయింది స్త్రీలే కాబట్టి ఆ కోనంలోంచి ఎన్నో కథలు రావలసింది. యశోదారెడ్డి కథల్లో రేఖామాత్రంగా సృజించినా పూర్తిగా వలస జీవితాన్ని చెప్పిన కథ గూడూరు అమరావతి 'గూడు నిట్టాడు'. భర్తలు బొంబాయి వెళ్తే భార్యల అగచాట్లు, బలహీన క్షణంలో తప్పుదారి పట్టి ఇంకొకరితో ఇంట్లోంచి వెళ్ళిపోవడం ఆ కుటుంబాల్లో వచ్చిన మార్పును చిత్రించింది ఈ కథ. నిజామాబాద్ జిల్లాకు చెందిన అంబల్ల జనార్ధన్ తన అనుభవాల ఆధారంగా బొంబాయి వలస జీవితాలను కథలుగా చిత్రించాడు.

1960-70 ప్రాంతంలోనే గల్ఫ్ వలసలు మొదలైనా తెలుగు కథలో 1985 తర్వాత తెలంగాణ కథలో 1990 తర్వాత వాటి చిత్రణ కనిపిస్తుంది. 1985లో చక్రవేణు 'కువైట్ సావిత్రమ్మ' కథ వచ్చింది. ఈ కథలో సావిత్రి కువైట్ వెళ్ళి రావడం, ఆమెను చూసి మిగిలినవారు కూడా కువైట్ వెళ్లానుకోవడం, ఆమె తన అగచాట్లు, కష్టాలను వారితో చెప్పుకోవడం మొదలైన అంశాలతో పాటు మొత్తం మీద మారుతున్న సామాజిక స్థితిగతులు, బడుగు వర్గాల బతుకుల్ని చిత్రించింది.

ఉమ్మడి రాష్ట్రంలో ఏ ప్రాంతంలో జరగనంతగా వలసలు తెలంగాణలో అదీ ఉత్తర తెలంగాణలోనే ఎక్కువగా జరిగాయి. ఇక్కడి పల్లెల్లో ఇంటికొకరు గల్ఫ్‌లోనే ఉంటారు. 1990 తర్వాత ఏర్పడ్డ కరువు, పాలకుల పక్షపాత వైఖరి ఈ వలసల్ని మరింత పెంచింది. 2000 సంవత్సరం వరకు ఒక్కొక్కపల్లెలో శవాన్ని మోయడానికి క్కూడా యువకులు దొరకని దుస్థితి వచ్చింది. ఉవ్వెత్తున ఎగిసిన విప్లవోద్యమం ఆగిపోవడం, గ్రామాల్లో పోలీసుల దమనకాండ, పల్లెలమీద రాజ్యం డేగకన్ను ఇత్యాది కారణాలతో యువకులు కనిపించ కుండా పోయారు.

ఈ సామాజిక చరిత్ర చిత్రణ తెలంగాణలోని అన్ని జిల్లాలోంచి కథలుగా వచ్చినా ఎక్కువ కథలు వచ్చింది కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లోంచే. అందునా కరీంనగర్ జిల్లాలోంచే వలసల మీద ఎక్కువ కథలు వచ్చాయి. మెదక్ నుండి ఐతా చంద్రయ్య వలస జీవితాలను సృజిస్తూ కథలు రాస్తే నిజామాబాద్ నుండి అంబల్ల జనార్ధన్ కథా సంకలనం తెచ్చారు. కరీంనగర్ జిల్లాలో మొదటిసారిగా వలస చిత్రీకరణ కాలువ మల్లయ్య, కె.వి.నరేందర్, జూకంటి జగన్నాథం, బి.వి.ఎన్.స్వామి, పంజాల జగన్నాథం, బెజ్జారపు వినోద్‌కుమార్‌లు చేస్తే, 2000 తర్వాత వలస తీరుతెన్నులు, ఏజెంట్‌ల మోసాలు, గల్ఫ్ కార్మికుల జీవితాలు, వాళ్ల అప్పులు, వడ్డీలు మొదలైనవాటిని అన్ని కోణాల్లోంచి విస్తృతంగా రాసి 'ఎడారి మంటలు' నవలలను, 'వలసబతుకులు' కథా సంకలనాన్ని తెచ్చి పూర్తిస్థాయి సామాజిక చిత్రణ చేసిన ఘనత పెద్దింటి అశోక్ కుమార్‌కు దక్కుతుంది. మిగతా రచయితలు తమ తమ కథల్లో దుబాయి వలసను పాక్షికంగా చిత్రించినా, కాలువ మల్లయ్య 'మస్కట్ మల్లయ్య' కథ, జూకంటి జగన్నాథం 'యాతన' కథ పూర్తిగా వలస జీవితాన్ని చూపించిన కథలు. ఈ రెండు కథల్లో ఒక వైవిధ్యముంది. కాలువ మల్లయ్య మస్కట్ నుంచి వచ్చిన తర్వాత వ్యక్తిలో కలిగే మార్పు అతనికి పెరిగిన హోదా, గుర్తింపును కాలువ మల్లయ్య చిత్రిస్తే జగన్నాథం కథలో ఎడారుల మధ్య గొర్లను కాస్తూ ఒంటరిగా గొర్రెల్లో గొర్రె అయి బతుకుతున్న వ్యక్తి కథను ఆవిష్కరిస్తుంది. తర్వాత బెజ్జారపు వినోద్ రాసిన 'భూమి గాయం' మస్కట్ వెళ్దామని అప్పులు చేసిన రైతు జీవితాన్ని ఆవిష్కరిస్తుంది. వలసలు రైతు కూలి వర్గాల్లోనే కాకుండా ఉన్నత వర్గాల్లో కూడా ఉన్నాయని చెప్పిన బి.వి.ఎన్.స్వామి కథ 'వలస'. ధర్మపురి పూజారుల జీవితాన్ని, లోయర్ మానేర్ డ్యామ్‌లో మునిగిపోయిన ఊరి కథ పంజాల జగన్నాథం 'బాంధవ్యాలు' గ్రామ జీవితాన్ని చిత్రించి వలసల్లో కొత్త కోణాన్ని చూపాయి.

1960-70 ప్రాంతంలో గల్ఫ్ వలసలు, స్వాతంత్ర్యానికి పూర్వమే కార్మిక వలసలు మొదలైనప్పటికీ కార్మిక వలసలను, జీవితాలను సమగ్రంగా చిత్రించింది 80,90 దశకమైతే, గల్ఫ్ వలసలను చిత్రించింది మాత్రం 2000 తర్వాతనే, జాత శ్రీ అంతర్ముఖం, కె.వి.నరేందర్ ఎడారి దీపాలు, పెద్దింటి అశోక్‌కుమార్ ఘర్షణ, బంగారు వడ్డి, అమాయకుడు, మోసగాడు, దగా, తిరిగిరాని యవ్వనం కథలు వలసల జీవన చిత్రణ చేయడం కాకుండా వలసలకు సామాజిక నేపథ్యంత కారణాలను వెదికాయి. సంచార జీవుల వలసలను శిరంశెట్టి కాంతారావు హృద్యంగా కంచిమేకలు కథలో చెప్పి వారి జీవితాల్లోని సంక్షోభాన్ని చిత్రించారు. విప్లవోద్యమం తెలంగాణ పల్లెల కిచ్చిన మనోధైర్యం ఇంతా అంతా కాదు. పల్లె ప్రజలను పీడిస్తున్న దొరలు పట్టణాలకు వలస పోయారు. దొర పీడన తప్పి పల్లెలు ఊపిరి పీల్చుకుంటే పట్టణాలకు పారిపోయిన దొరలు భూస్వాములు పారి శ్రామిక వేత్తలుగా, వ్యాపారులుగా, రాజకీయ నాయకులుగా పట్టణాల్లో అప్పుడప్పుడే వస్తున్న అవకాశా లను అందిపుచ్చుకుని మరింత సంపాదన కూడబెట్టు కున్నారు. ఈ క్రమంలో విప్లవకారుల్ని సామాన్యజనం ఎంతగా భక్తిగా గుర్తుపెట్టుకున్నారో భూస్వాములు మరిచిపోకుండా అలాగే గుర్తుపెట్టుకున్నారు. పట్నం పారిపోయిన దొరల మనోగతాన్ని బి.ఎస్.రాములు తన కథల్లో వర్ణిస్తే పారిపోయిన దొరలు తిరిగి రావడం కె.వి.నరేందర్ దొర మళ్లీ వచ్చిండులో చెబుతాడు.

'అమాయకుడు'; కథలో, గల్ఫ్ వడ్డీలు ఎలా ఉంటాయి. వాళ్ల రెక్కల కష్టం ఎవరికి చేరుతుంది తెలిపే వైనం; 'బంగారు వడ్డీ' కథలో గల్ఫ్ ఏజంట్ల మోసాలు ఏ స్థాయిలో ఉంటాయి తెలిపే వైనాన్ని దగా, మోసగాడు కథల్లో, గల్ఫ్ వెళ్లిన తర్వాత వారి వారి జీవితాల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసకుంటాయి అన్న వైనాన్ని ఎండమావి కథల్లో పెద్దింటి అశోక్‌కుమార్ రాసారు. ఇన్ని

రోజుల గల్ఫ్ వలసల్లో ఇక్కడి పరిస్థితులు ఇక్కడి జీవన విధానాలే చిత్రించడం జరిగింది గాని ఈ వ్యక్తి గల్ఫ్ వెళ్లాక ఏం చేస్తున్నాడు? అక్కడి పరిస్థితులు ఎలా ఉన్నాయి? అక్కడ ఏం తింటున్నాడు...? అక్కడి ఆచార వ్యవహారాలు జీవనశైలి ఈ వ్యక్తి మీద ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తున్నాయి అనే సందేహాలను తీర్చే కథలు రాలేదు. వీటిని పాక్షికంగానైనా చిత్రించిన కథలు నా దృష్టికి వచ్చిన వాటిలో మూడే మూడున్నాయి. అవి జూకంటి జగన్నాథం 'యాతన' పెద్దింటి అశోక్‌కుమార్ 'ఎండమావి' కె.వి.నరేందర్ ఎడారి దీపాలు. ఇక నవలల విషయానికి వస్తే గల్ఫ్ జీవితాలను ఇటు ఊరిలో అటు దుబాయి ఎడారి గుట్టల్లో చిత్రించిన ఏకైక నవల పెద్దింటి అశోక్ కుమార్ 'ఎడారి మంటలు' నవల. 2000 నవంబర్ చతురలో వచ్చింది. తెలంగాణ తెలుగు కథ సమగ్రమైంది. ఒక స్వతంత్రమైన భాషా సాహిత్యంలో ఒక ప్రాంతంలో ఎన్ని వాదాలు, ధోరణులు, స్వరాలు విన్పిస్తాయో తెలంగాణ తెలుగు కథలో అన్ని వాదాలు, ధోరణులు, స్వరాలు ప్రతిఫలించాయి. కొన్ని వాదాలు, ధోరణులు, స్వరాలు తెలంగాణ 'కథ'లో సాహిత్యంలోనే పుట్టాయి, వికసిం చాయి. తెలంగాణ తెలుగు కథ ఒక సమగ్రతతో వ్యుత్పన్నతతో కన్పిస్తున్నది. స్వతంత్రత, మౌలికతలు తెలంగాణ కథలో వున్నాయి. 1901, 1902ల్లో అచ్చమాంబ రాసిన 'లలితా శారదలు, ధన త్రయోదశి' కథలు ఇప్పుడు దొరుకుతున్నాయి. ఆరంభ కథల్లో పరిణత శిల్పాన్ని ఆశించటం అత్యాశే అవుతుంది. అయినా అచ్చమాంబ కథలు సంఘ సంస్కరణ భావాలతో సరళ శైలిలో వున్నాయి. తెలంగాణ ఆడబిడ్డ అచ్చమాంబ తెలుగు కథకు ఆద్యురాలని చెప్పుకోవాలె.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 5(2), May 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ఇనాక్ రచనలు – మానవత, సామాజిక అభ్యుదయం

– ఐ. సృజన, పరిశోధక విద్యార్థిని

ఆచార్య కొలకలూరి ఇనాక్ ను, ఆయన సాహిత్యాన్ని మనం చూసినప్పుడు ఆయన సాహిత్య సృష్టి ఏనాడు సమాజానికి దూరంగా లేదు. ఆచార్య ఇనాక్ గారు ఏనాడు సమాజాన్ని విడిచి సాము చేయలేదు. ప్రజల సమస్యలకు దూరంగా ఉండలేదు. అపారమైన సామాజిక అవగాహన ఉన్న ఆచార్య కొలకలూరి ఇనాక్ తాను దర్శించిన మానవ ప్రపంచాన్ని వాళ్ల కష్ట సుఖాలను, సుఖ దుఖాలను మంచి చెడ్డలను అక్షరబద్ధం చేసి ప్రాణ ప్రతిష్ట చేశాడు.

సామాజికత జీవనం, వాస్తవికత లేని రచనలు ఉత్తమ రచనలు కాజాలవు. ఉత్తమ రచరనలో సామాజిక జీవనం, వాస్తవికత ఉండాలి. సమాజంలోని సమస్యలు, సంఘటనలు ప్రధానంగా మనకు కన్పించాలి. నేటి సమాజానికి దగ్గరగా కథలు ఉండాలి. నేటి సమాజానికి దగ్గరగా కథలు ఉండాలి. నేటి సామాజిక స్వరూపాన్ని మరి ముఖ్యంగా పీడిత, తాడిత వర్గాల వారి, మధ్య తరగతి వర్గాల కుటుంబాలకు సంబంధించిన వృత్తాలను తన కథానికలలో నిక్షిప్తం చేశారు ఇనాక్. వీరి రచనలలో సామాజిక జీవనం, వాస్తవికతలు మనకు కనిపిస్తాయి.

మానవతా వాదమొక విశ్వజనీన తత్వ్వం. ప్రపంచ సాహిత్యంలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఈ మానవతా దృక్పథం కనిపిస్తుంది. 'మానవత' అనే తాత్వికాంశం లేని సృజనాత్మక సాహిత్యం చాలా అరుదుగా ఉంటుంది. 'మానవతావాదాన్ని' ఆంగ్లంలోని ఎబఒిఅఱంఎ అనే పదానికి సమానార్థకంగా వాడుతున్నారు. ప్రపంచంలోని తాత్వికులు, కవులు మానవతా వాదాన్ని తాత్విక సిద్ధాంతంగా అంగీకరించడమే కాక మానవతావాదమొక విశ్వజనీన తత్వ్వంగా పరిగణించారు. ఏ కోణంలో నుండి చూసినా మానవతావాదం మానవ సంక్షేమాన్ని మాత్రమే కాకుండా మానవాభివృద్ధిని, మానవ పరిణామాన్ని కూడా ఆశిస్తుంది. మానవుడి అభ్యుదయ పథానికి అడ్డు తగిలిన ఇలాంటి సాంఘిక జడత్వాన్ని చూసి మానవుడి హక్కుల కోసం, విభేదాల నిర్మూలన కోసం మానవుడిని రక్షించడం కోసం ఎందరెందరూ కవులు కృషి చేశారు. వీరిలో ముఖ్యులు ఆచార్య కొలకలూరి ఇనాక్. అగ్రవర్ణాల వాళ్ళు జరిపిన, జరుపుతున్న అఘాయిత్యాలు, దీపిడిని బహిర్గతం చేస్తూ, దళితులలో సామాజిక చైతన్యాన్ని తెచ్చి వారందిరిని ఐక్యం చేశాడు. మానవులంతా సమానులేనని అందరికి సమాన అవకాశాలు ఉండాలని తన రచన ద్వారా దళితుల సమాజాభివృద్ధికి, దళితుల అభ్యున్నతికి, వారి ఆశయసాధన కోసం కలం పట్టిన ఆధునిక మానవతా వాది ఇనాక్.

కొలకలూరి ఇనాక్ సృజనాత్మక రచయిత, పరిశోధకుడు, విమర్శకుడు వీరి రచనల్లో ప్రక్రియా వైవిధ్యాన్ని కలిగివున్న వాస్తవాన్ని గ్రహించి కవిత్వం, నవల, కథ, నాటకం, విమర్శ ప్రక్రియాల్లో పంచ రచనలు కన్నీరు గొంతు (కవిత్వం), సర్కారుగడ్డి (నవల), ఊరబావి (కథలు), అభ్యుదయం (నాటిక), సూర్యుడు తలెత్తాడు (కథా సంపుటి) మొదలైన రచనలతో తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధ కవిగా పేరుగాంచాడు. ఆయన ఏ ప్రక్రియ చేపట్టినా సామాజిక అభ్యుదయం కన్పిస్తుంది. ప్రస్తుత ఈ వ్యాసంలో కన్నీటి గొంతు అనే కవితా సంపుటను విశ్లేషించడం జరిగినది.

విమర్శకుడుగా, కథకుడుగా, నవలాకారుడుగా, నాటకకర్తగా, కవిగా, గేయకర్తగా పరిశోధకుడుగా, రేడియో నాటికల రచయితగా, ఏకాంకికా రచయితగా, వ్యాసకర్తగా, ఉపన్యాసకుడుగా, పత్రికా రచయితగా, అనువాద కుడుగా, పీఠికా రచయితగా, సమీక్షకుడుగా, విద్యా వేత్తగా, అధ్యాపకుడుగా, పరిపాలనా దక్షుడుగా, దళిత

జనోద్ధరకుడుగా, మంచి వ్యక్తిగా, ఇలా ఎన్నో రంగాల్లో ప్రఖ్యాత గన్న ప్రతిభామూర్తులు ఆచార్య కొలకలూరి ఇనాక్. తెలుగు కవిత్వ ప్రస్థానంలో తనదైన వాణి, బాణి కలిగిన కవి ఆచార్య కొలకలూరి ఇనాక్ ఆయన విద్యార్థి దశ నుండే కవిత్వం వ్రాయడం మొదలుపెట్టి ఉత్తమ కవితా సంపుటాలను వెలువరించారు. ఒక్కొక్క రచనలో ఒక్కొక్క విశిష్టత ఉంది. చక్కటి కవితా శిల్పం ఉంది. మనోహరమైన శైలీ విన్యాసం ఉంది. వీటన్నిటితో 'ఇది ఇనాక్ కవిత' అని చెప్పదగిన ప్రత్యేకతను ఆయన కవిత్వం సంతరించుకుంది. ఆయనకు మంచి గురువుగా, మానవీయ విలువలున్న వ్యక్తిగా, సౌహార్ద్ర శీలిగా, సహృదయునిగా సాహితీ లోకంలో చక్కటి గుర్తింపు ఉంది. అలాంటి కవి మీద పరిశోధన చెయ్యాలనే నా కోరికను ఆయన కవితా సంపుటిలన్నిటిలో అంతర్లీనంగా మానవత తొణికసలాడుతూ ఉంటుంది. అందువల్ల ఆయన రచనల్లో మానవతావాదాన్ని శోధించి, దాని వైవిధ్యాన్ని, విశిష్టతను ఈ పరిశోధన చేపట్టాను.

రాయలసీమ ప్రాంత నేపథ్యాన్ని ఇతివృత్తంగా చేపట్టి, ఆ ప్రాంత మాండలికంలోనే కథలు, నవలలు, కవితలు రాస్తూ వచ్చారు. ముందుమాటల జోలికి పోకుండా తాను గ్రంథకర్తగా 42 పుస్తకాలు రచించారు ఇనాక్. ఇదో నూతన ఒరవడికి నాందిగా భావించవచ్చు. కథల పరంగా చూస్తే 'తలలేనోడు' మొదలుకొని 'కొలుపులు' వరకూ రాయలసీమ గ్రామీణ జీవితాల్ని అద్దం పట్టేవిగా నిలుస్తాయి. అక్కడి సాంస్కృతిక జీవనం, కులాధిపత్యం, బడుగుజీవుల వేదన పాఠకుల్ని ఆలోచింపజేస్తాయి. కథల్లో వర్ణనాత్మకమైన శిల్పంపాలు యెక్కువ. కథాగమనం నిదానంగా సాగుతూ, ఆయా పాత్రల తాలూకు స్వభావాల్ని మనముందు వుంచుతుంది. అన్ని కథల్లో కథకుడు పరకాయ ప్రవేశం చేసి ఆయా పాత్రల్ని పట్టిన గమనంతో ముందుకు నడిపిస్తాడు. వాటి కొసమెరుపులా గమ్మత్తుగానే వుంటాయి. ఇనాక్ కలం నుంచి జాలువారిన కథల్లో వ్యవస్థలో మార్పు రానంతకాలం కులరాక్షసి చావదని అంతర్లీనంగా వ్యథ చెందుతారు. అరుదైన మాండలిక కథకుల్లో ఇనాక్ ఒకరు.

కులవృత్తిదారులు, చేతివృత్తిదారుల కుటుంబాల జీవన స్థితిగతులను, వారి వృత్తులను, ఆయా పాత్రలని బొమ్మకట్టించారు. తన స్వగ్రామంలో బంధువును భూస్వాములు కొట్టి చంపిన సంఘటనకు చలించి 'ఉత్తరం' కథ సృష్టించిన ఈ రచయిత 'ఊరబావి' (1968), 'తల లేనోడు' (1969) తదితర కథలతో తెలుగు కథా సాహిత్యంలో ప్రభంజనం సృష్టించారు. దళిత రైతు కుటుంబం జీవన చిత్రీకరణతో 'సర్కారుగడ్డి' నవలలు వెలువరించారు. ఆచార్య ఇనాక్ కథల్లో వస్తు శిల్పాలు చెట్టాపట్టాలేసుకుని స్వేచ్ఛగా విహరిస్తాయి. భాష సహజ సుందరంగా, రమ్యాతిరమ్యంగా సేలయేటి ప్రవాహంలా అలవోకగా సాగిపోతుంది. వాక్యాలలో విరుపులు, పదాలలో మెరుపులు, భావాలలో చమక్కులు, పాఠకుల దృష్టిని ఇట్టే ఆకర్షిస్తాయి. దళిత సంస్కృతి, దళితుల జీవన విధానం, దోపిడీని, దురన్యాయాలను దళిత పోరాట జీవితాలను తన కథల్లో, నవలల్లో అద్భుతంగా చిత్రీకరణ చేసిన ఈ మహా రచయిత నేటి యువ రచయితలకు ఆదర్శం. కొలకలూరి ఇనాక్ (1-7-1939) పేరు వినని, ఆయన రచనలు కొన్నయినా చదవని, ఆధునిక సాహిత్యాభిమానులు ఉండరు. కథకుడుగా, నవలాకారుడుగా, సాహిత్య విమర్శకుడుగా, ఆచార్యుడుగా, పరిపాలనాదక్షుడుగా, వివిధ రంగాల్లో తన ప్రజ్ఞను నిరూపించుకున్న మేధావి ఇనాక్. గుంటూరు జిల్లా వేజెండ్లలో జన్మించి, సుదీర్ఘ కాలం అనంతపురంలో ఆచార్యుడుగా, ఆ తర్వాత తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా ఉద్యోగించి, ప్రస్తుతం హైదరాబాద్‌లో స్థిర నివాసం ఏర్పరచుకున్న ఇనాక్ ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన జన జీవనాన్ని మానవ జీవితాన్ని సంక్షోభమయం చేస్తున్న సమస్యల మౌలిక స్వరూపాన్ని, అన్నింటికీ మించి కులం పేరుతో సమాజం ఏర్పరిచిన అడ్డగోడల అసలు కథను,

క్షుణ్ణంగా అర్థం చేసుకుని అద్భుతమైన రీతిలో రచనల్లో ఆవిష్కరించగలిగిన సాహిత్య శిల్పి ఇనాక్. ఇక, ఆయన రచించిన గ్రంథాలు, పొందిన సాహితీ గౌరవాలు, అలంకరించిన గౌరవ పదవులు వీటి జాబితాను రాయడం ప్రారంభిస్తే అదే ఒక పెద్ద వ్యాసం అవుతుంది.

ఒకప్పుడు వచ్చిన వీరి 'ఊర బావి' కథల సంపుటి నుంచి ఈ మధ్య వచ్చిన 'కట్టడి' కథల సంపుటి వరకూ ఇనాక్ కథలు చదివిన వారికి.. ప్రజాస్వామ్యం పేరుతో, సమానత్వం పేరుతో, పదే పదే వినబడే అరిగిపోయిన గ్రామఫోను ప్లేట్లలాంటి ఉపన్యాసాలు ఎంత బూటకమో మనకు మరోసారి జ్ఞాపకం వస్తుంది. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని దశాబ్దాలు గడుస్తున్నా ఈ దేశంలో ఆర్థిక సమానత్వం మాట దేముడెరుగు సామాజిక సమానత్వం కూడా ఆశించిన రీతిలో లేదనే విషయం కూడా అవగతం అవుతుంది. వెనుకటి తరంలో శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి, కరుణకుమార, అడవి బాపిరాజు వంటి కథకులెందరో దళిత సమస్యకు ఇతివృత్తంలో ప్రాధాన్యతనిస్తూ చక్కటి కథలు రాశారు. గోపీచంద్ 'చెప్పులు కుట్టేవాడు' వంటి కథలు రాశాడు. అయితే వారు దళితులు పడే కష్టాలను హృదయ విదారకంగా చిత్రించడమూ, లేదా మతం మారడాన్ని పరిష్కారంగా తేల్చడమూ చేశారు. దళితులను చైతన్య వంతులుగా చేసి, వారిని ఎవరో ఉద్ధరించడం కాకుండా తమను తాము ఉద్ధరించకునే మార్గంలో కథను చెప్పిన రచయితలు ఇనాక్ ముందు చాలా అరుదుగా మాత్రమే కనబడతారు.

ఈ దిశలో వచ్చిన ఇనాక్ 'ఊరబావి' ఆ రోజుల్లో సాహితీ లోకంలో ఒక కొత్త కదలికను తీసుకొచ్చింది. ఆ తర్వాత, ఆ మార్గంలో పలువురు కథలు రాసేందుకు దోవ చూపింది. అంతేకాదు ఈ చైతన్యానికి ఒక దళితుడు చిదంబరం భార్య శ్రీకారం చుట్టడం మరొక కొత్త మలుపు. కరుణ కుమార 'క్రొత్త చెప్పులు' కథలో లాగా ఒక కుల అహంకారికి శిక్ష వేసే బాధ్యత భగవంతుడిదే అని చెప్పి చేతులు ముడుచుకుని కూర్చొమని చెప్పడు కథకుడు ఇనాక్. దళితుడిగా పుట్టి, పెరిగి, జీవిస్తూ ఏడు దశాబ్దాలుగా సమాజంలో పీడనకు గురైన జన సముదాయానికి విస్తారమైన సాహితీ సేవ చేస్తూ దళితుడుగా గుర్తింపు పొందినా ప్రతీ అణగారిన వ్యక్తికి, కుల మత ప్రాంతీయ భేదాల్లేని సాహితీ వ్యవసాయానికి తనదైన పరిధిలో తోడ్పాటునందిస్తూ ఒక జాషువా, ఒక బోయిభీమన్న, ఒక కొలకలూరి ఇనాక్ అని అనిపించుకొని ఆర్థిక సామాజిక 'కట్టడుల్ని' తెంచి, మానవీయ 'కొలువుల్ని' మకుటాయమానం చేస్తూ, 'కులవృత్తు' లేవైనా 'ఇదా జీవితం' అని నిస్పృహ చెందవలసిన అవసరం లేదనీ, 'అస్పృశ్య గంగ' అంటూ ఏదీ లేదనీ, 'ఇరులలో విరులు' 'ఆశాజ్యోతు' లనీ, 'ఊరబావు'లూ, 'ముని వాహనులూ', 'సౌందర్యవతులు', 'సమతలనీ', 'అనాథ' లెవరూ లేరనీ, వారు 'జ్యోతు'లేననీ, 'కులం-ధనానికి' 'దృష్టి' అవసరమనీ, 'ఎక్కడుంది ప్రశాంతి' అంటూ 'కీ' అందించి 'శూద్రకవి శుభమూర్తి వసు చరిత్ర వైశిష్ట్యానికీ' 'ఆధునిక సాహిత్య విమర్శ సూత్రాని'కీ 'తెలుగు వ్యాస పరిణామానికీ' గులాబి నవ్వింద'న్నా, 'నమత', 'భవానీ'లకు 'సాహిత్య దర్శిని' 'షరామామూలే' అయినా 'రెండు కళ్ళు మూడు కాళ్ళు' ఎవరివని ప్రశ్నించినా, 'త్రిద్రవ పతాకం 'Voice of silence' అని పలకరించినా, 'జానపదుల సాహిత్య విమర్శ' 'ఆదిఆంధ్రుడు'తో పోటీ పడ్డా, 'సర్కారుగడ్డి' 'అనంతజీవనాన్ని' చూసినా- ఏం రాసినా, ఎంత రాసినా తరగని గని! కరుణ రసాల ధుని! ఆవేశాలను జయించిన ధ్వని! అంటరానితనాన్ని త్రోసిరాజన్న దళిత సాహిత్య విపణీ! ఏదనీ - ఎంతనీ - ఏమనీ - ఎవరనీ-ఎలా అనీ -ఏమో అనీ -ఎంతైనా అనీ-ఎంతకైనా నిలువగలనని నిరూపించుకునీ, ఘనుడనీ అనిపించుకున్న దళిత సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్.

ఆచార్య ఇనాక్ సాహిత్యమంతా స్వయంగా జీవించిన, అనుభవించిన, చూసిన జీవితమే! జీవితాలే! సమాజ గత దౌర్బల్యాల పట్ల సానుభూతి, జీవుని వేదనలోని గాఢత

ఆచార్య ఇనాక్‌ని కవిగా, రచయితగా, నాటక కర్తగా, వ్యాస కర్తగా, కథకుడిగా, నవలాకారుడిగా, విమర్శకుడిగా, పరిశోధకుడిగా బముముఖీన ప్రతిభాశాలిగా నిలిపాయి. కుల మతాలకు అణగారిన ప్రతి వ్యక్తి తరపునా వకాల్తా పుచ్చుకుని సామితీ భిత్తికను జీవన వేదనామయ దృశ్యాలకు నిలయాలుగా నిలపగలిగిన ఘనత ఆచార్య ఇనాక్‌ది.

పరిణామశీలత సమాజ లక్షణం. పరిణామం దాని సహజ లక్షణం. సహజంగా పరిణమించే కాలగతిలో అసంబద్ధంగా సమాజంలో పాతుకుపోయిన అంశాలు ఎన్నో! 'కుల వ్యవస్థ' అందులో ఒకటి. దళిత కులంలో పుట్టి, అనుభవించిన వేదనా భరితమైన జీవితానికి, కులం పేరుతో చిద్రమవుతున్న మానవ సమూహాలను ప్రతిఫలిస్తూ, వివరిస్తూ రాసిన ఊరబావి, కట్టడి, కాకి, ఆకలి, పిండీకృతశాటి, పశ్చాద్భుమి, విఘ్ను వినాయకుడు, తలలేనోడు, అస్పృశ్యగంగ, విపర్యయం, కొలుపులు, గొడ్డ దొంగ, కులవృత్తి వంటి కథల్లో సమాజంలో ప్రజ్వలిస్తూనే ఉన్న అంటరాని సమస్య, దేవాలయ ప్రవేశ బహిష్కరణ, దళితులు పొందే అవమానాలు, భూమి సమస్య వల్ల కలిగే ఏక పక్ష నిర్ణయాలు, ఊరికి దూరంగా ఆవాసాలు, వృత్తుల ఆధారంగా బ్రతికే జీవుల బడబాగ్నుల వెతలు, అవిద్య వల్ల అభ్యుదయం లేని గుంపుగా మిగిలిపోయే దళితులు, దళితుల్లో మరింతగా అణచివేయబడుతున్న దళిత స్త్రీలు, రిజర్వేషన్ల ప్రతిఫలాలు సంపూర్ణంగా అందుకోగల స్థాయిలో లేని దళిత జీవులు, దళిత సంస్కృతి అంటరాని సంస్కృతిగా శతాబ్దాలుగా మిగిలి పోతూనే ఉన్న వైనం. దళితులపై సాగుతున్న ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయం వివక్షతో కూడిన దాడులు వివరిస్తూ ఈ అంశాల పట్ల అవగాహన, చైతన్యం కలిగిస్తూ ప్రతిఘటించవలసిన అవసరాన్ని తెలిపే రచనలు చేసిన ఆచార్య ఇనాక్ 'దళిత దృక్పథం' కలిగిన రచయిత. కేవలం కథా సాహిత్యంలోనే కాకుండా అనంత జీవనం, సర్కారుగడ్డి వంటి నవలల్లో కూడా ఈ పంథా ప్రతి ఫలిస్తుంది.

'స్త్రీ వాద దృక్పథం' కలిగిన రచయితగా ఆచార్య ఇనాక్ బలమైన స్త్రీ గొంతుకను తన కథలలోని స్త్రీ పాత్రల ద్వారా అందించారు. ఇనాక్ రచనల్లోని స్త్రీ పాత్రలు ఎక్కువగా దళిత, ఇతర తక్కువ కులాల స్త్రీ పాత్రలుగా ఉంటాయి. అగ్రవర్ణాల స్త్రీ పాత్రలు అక్కడక్కడ మాత్రమే కనబడతాయి. రచయిత దళిత స్త్రీ పాత్రలను సాహసోపేతమైన, చైతన్యవంతమైన పాత్రలుగా చిత్రిస్తాడు. దళిత స్త్రీ సగటు మగాడికి, దళిత మగాడికి ధీటుగా నిలబడే స్త్రీ! పురుషాధిక్య శక్తులతో పోరాడి విజయం సాధించే పాత్రలు ఆచార్య ఇనాక్ కలం నుండి సహజంగా మొలకలెత్తాయి. ఈ లక్షనాలను ప్రతిఫలించే కథలు మచ్చుకి కొన్ని- ఊరబావి, విపర్యయం, గమ్యం, డౌరీడెత్, బర్త్ సర్టిఫికెట్, పిల్లని కంటాను, రమ నా కూతరు, విముక్తి వంటి కథలు. ఇతి వృత్త వైవిధ్యం, పాత్ర చిత్రణా నైపుణ్యం, కథా శిల్పం వంటి అంశాలతో దళిత స్త్రీ సహజత్వాన్ని సలక్షణంగా వెలికి తీస్తాయి. ఈ పాత్రలు సగటు మనిషికి, మగాడికి పోటా పోటీగా నిలుస్తాయి.'బహుజన వాద దృక్పథం' కలిగిన వ్యక్తిగా కూడా ఆచార్య ఇనాక్‌ను ఆయన రచనల ద్వారా చూడవచ్చును. చాకలి, మంగలి, కుమ్మరి, నేసేవాళ్ళు, బలిజలు, కురబలు, ఎరుకలు, ఏనాదులు, వడ్డోళ్ళు వంటి ఎన్నో ఇతర కులాలు-వాటి మధ్య వైరం-వైవిధ్యం- సయోధ్య వంటి అంశాలు విఘ్ను వినాయకుడు, ఊరబావి, విపర్యయం మొదలైన కథల్లో గమనించవచ్చు. 'మెదడు వాపు'కు పందులను చంపకుండా మందులు లేదా వాక్సిను కనుక్కోమని చెప్పడంలో ఎరుకుల జీవనాధారం దెబ్బతినకూడదన్న బాధ ఉంది. మూగ జీవాలపట్ల దళితులకు ఉన్న ఆత్మీయత తెలిపే కథ 'ముట్టడి'! 'పాదపూజ' మధ్య తరగతి జీవితాన్ని తెలిపితే, 'లేబరోళ్ళు' యువతకు కర్తవ్యాన్ని బోధించే కథ. తల్లి చనిపోయి మనవరాలిగా పుట్టినట్టుగా తెలిపే కథ 'మా అమ్మే'! జంధ్యాన్ని తాకట్టు పెట్టే కథ 'తాకట్టు'.

ఇలా చెప్పకుంటూ పోతే ఆచార్య ఇనాక్ సాహిత్యంలో కనబడే వైవిధ్య అద్భుతం. కాకి, కులవృత్తి,

ఎర్నీళ్ళు, గంగాస్నానం, ఊరబావి, తలలేనోడు, వంటి కథలు, మునివాహనుడు, జైమిండ్ వంటి నాటకాలు, షరామామూలే, కులం-ధనం వంటి కవితా సంపుటాలు 'గాఢత' లక్షణం వల్ల పఠితను వెంటాడి వేటాడి వేధిస్తాయి. సామాజిక, చారిత్రక వాస్తవ నేపథ్యం పఠితను పీడిస్తూనే ఉంటుంది. రచయిత సజీవ శిల్పం పఠిత మేధను మథిస్తూనే ఉంటుంది. ఆధునిక సాహిత్యమంటే నాకు ఎనలేని ప్రీతి. అందులోను వచన కవిత్వమంటే మరీ మక్కువ. నేను వచన కవిత్వం చదువుతున్నప్పుడు నన్ను అమితంగా ఆకర్షించిన విషయం మానవత. దీని నేపథ్యంగా ఇనాక్ గారి రచనలను అధ్యయనం చేస్తున్నప్పుడు ఆయన రచించిన కవితా సంకలనా లన్నింటిలో గ్రహించిన విషయాన్ని బట్టి చూస్తే మానవీయత కేంద్రంగా కనిపించింది.

'ఇనాక్ రచనల్లో-మానవత' వ్యాసంలో ఇనాక్ తమ రచనల్లో చిత్రించిన పల్లె జీవిత చిత్రణలో విశ్వజనీన మానవతావాదం, నగర జీవన వ్యతిరేకంతలో నైతిక మానవతా వాదం, మానవీయ సంబంధాలకై తపనలో విశ్వజనీన, నైతిక మానవతావాదాలు, అసమ సమాజం పట్ల నిరసనలో విశ్వజనీన, నైతిక మానవతావాదాలు, ప్రకృతికి మనిషికి అనుసంధానంలో విశ్వజనీన మానవతావాదం, సామాజిక వేదన, చైతన్యంలో విశ్వ జనీన, నైతిక మానవతా వాదాలతో రచనలు చేశారు. ఇనాక్ పల్లెల్లో శ్రమజీవుల, పేదల ఆకటి బాధను, పెత్తందార్ల, అగ్రవర్ణాల దౌర్జన్యాన్ని, ఆచరణకు నోచుకోని అభివృద్ధి పథకాలను అవగాహన చేసుకున్న కవి. నక్షత్రాలు లేని నగరాన్ని, అందులోని అద్దె తరగతి నగుటు బతుకుల్ని, కాయకష్టం చేసినా కడుపులు నిండని దళిత గుండెవెతల్ని, బిచ్చగాళ్ళ, వేశ్యల దయనీయ స్థితిని అర్థం చేసుకున్న వారు కాబటే పేదలు తిరగబడాలని, అన్యాయా లకి గురి అవుతున్న వారు పోరాడి తమ హక్కుల్ని సాధించుకోవాలని ఇనాక్ తమ రచనల్లో ఎక్కడా సూచన ప్రాయంగానైనా చెప్పరు. అలాగని సామాజిక మార్పును కోరని వారు కారు. సమాజ సమస్యలకు మార్క్సిజమ్ పరిష్కారమార్గమని నమ్మలేదు. ఇనాక్ ఒక సిద్ధాంత చట్రంలో ఇమిడిపోలేదు. అన్ని సిద్ధాంతాల, ఉద్యమాల అవగాహనే ఆయనను ఒక మౌలిక మానవతావాదిగా సాక్షాత్కరింపజేసింది.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 5(2), May 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ఇతిహాస ప్రక్రియల్లో ధర్మ సంస్థాపన

- బొమ్మిడి వేంకట కృష్ణమాచార్యులు, పరిశోధక విద్యార్థి.

తెలుగు సాహిత్యంలో రామాయణ భారతాలను ఇతిహాస ప్రక్రియగా తలుస్తారు. ఎప్పుడో జరిగిన కథలను సంఘటనలను చెప్పేదే ఇతిహాసం. దీని ముఖ్య లక్షణము సత్యనిష్ఠ. రామాయణంలో నాయకుడు రాముడు. మహాభారతంలో నాయకుడు ధర్మరాజు. వీరు ఇద్దరూ కూడా ఆయా కావ్యాలలో కథానాయకులే. ఇతిహాస ప్రక్రియను సంపూర్ణంగా జీర్ణించుకున్న కావ్యాలు రామాయణ మహాభారతాలు. ఇందులో ధర్మ సంస్థాపన ఏ విధంగా జరిగిందో చెప్పడమే ఈ వ్యాస ముఖ్య ఉద్దేశ్యం.

రామాయణభారతాలు భారతజాతి సంస్కృతికి అమృత కలశాలు. భారతీయ సాహితికి సువర్ణశిరోభూషణాలు. రామాయణము వాల్మీకి మహర్షి అపూర్వసృష్టి అరకవితామధురసవృష్టి; మహాభారతము వ్యాసమహర్షి విశిష్ట సృష్టి; భారతీయ ధర్మతత్వ సమగ్రదృష్టి. జీవకోటిలో శ్రేష్ఠజీవి మానవుడు. ప్రపంచమందలి వింతలలో వింత మానవ స్వభావము. మానవ స్వభావగతులు బహు విధాలు; సంకీర్ణాలు. దాని మలుపులు అనేకాలు ఆశ్చర్యకరాలు. దాని శిఖరాలు మహోన్నతాలు; గౌరవారాలు. దాని లోతులు అగాధాలు; అతి భయం కరాలు. విశ్వసాహితిలో మహాభారతము వలె మానవ స్వభావమును మథించి, వివిధ రీతుల విస్తృతముగ చిత్రించిన మహాకావ్య మింకొకటి లేదు. అంతే కాదు. ధర్మతత్వము ఇంత సమగ్రముగ దర్శించి, మానవ జీవితమున ఇంత సరసముగ సమన్వయించి, జీవిత పరమార్థమును ప్రబోధించిన మహాగ్రంథము గూడ మరొకటి లేదు. ఒక విధముగ మహాభారతము మానవుని విశ్వరూప ప్రదర్శనమే. మహాభారత కథ అడుగడుగున సమాజమున మానవుని ఎదుర్కొను వంచకపు సమస్యయే. మహాభారత పాత్రలు నిత్యము లోకమున మనకు కన్పించు మనుష్యులే.

మహాభారత సన్నివేశములు మానవ జీవిత సహజ భాగములే. మహాభారత ధర్మములు మానవజాతికి శాశ్వత సందేశములే. అందుచేతనే ప్రాంతీయ పరిధులు గాని, జాతిమత వివక్షలు గాని, కడకు క్రొత్త పాతలు గాని, ఆ మహాగ్రంథమునకు పట్టవు. నేల మీద ఏ నవుడు - ఎక్కడ నిలబడి - ఎప్పుడు చూచుకొన్నను అతని అంశ ఏదో ఒక ఘట్టమున, పాత్రలో కొంతకు కొంతైన ఆ గ్రంథమున కన్పించకపోదు. తన అంశ చూచుకొని ఒక వ్యక్తి చిరునవ్వు నవ్వుకొనవచ్చు. మరొకవ్యక్తి సిగ్గుతో తలవంచుకొనవచ్చు. వేరొక కంట తడి పెట్టవచ్చు. మొత్తము మీద మానవుడు మానవుడుగా ఉన్నంతకాలము, అతడు పరిపూర్ణతను సాధించుటకు పరిశ్రమించినంత కాలము మహాభారతము మాన అవశ్యపఠనీయ గ్రంథమే ఆనక్తిజనకమే; ఆలోచనామృతమే; ఆర్షధర్మ ప్రబోధక మార్గదర్శకమే. ఆంధ్రమున కవిత్రయము చేతిలో మహాభారత కావ్యత్వము రమణీయతరాకవి. దాల్చినది. ఆంధ్ర మహాభారతము వ్యాసమహాభారతమునకు అసదృశ రసమయ క్లుప్తీకరణగా స్వతంత్రకావ్యమా అనిపించు అపూర్వాంధీకరణగా రూపొందినది.

ధర్మతత్వజ్ఞుడుగ, వేదాంతిగ, పౌరాణికుడుగ, నీతిశాస్త్రజ్ఞుడుగ, కవిగ కాక ఒక సామాన్య మానవుడుగా మహాభారతమును దర్శించి - ఆ మహాకావ్యమున చిత్రితమైన మానవ స్వభావములోని శిఖరములను, లోయలను, మలుపులను మహాభారతం వివరించింది. మహాభారతం మనిషికథ, వ్యక్తి జీవితాన్ని కుటుంబ జీవితాన్ని సమాజ జీవితాన్ని ప్రభావితంచేసే మనిషి మనస్సులోని ఉన్నతోన్నత శిఖరాలను మలుపులను

మనకు చిత్రించి చూపేకథ. మానవ జీవితానికి అద్దం పట్టేకథ. ఈ జగత్తులో సంఘర్షణను నివారించి సమాజ శాంతికి ఆధార భూతమైన ధర్మాన్ని గూర్చి మానవుడికి తెలియచెప్పేకథ. భారతీయ సంస్కృతికి భాండాగారంగా నిలిచిన కథ. ఈనేల మీద జరిగినకథ. ఒకనాటి సామాజిక వాస్తవికతాకథ వ్యాసమహర్షి కూడా ఒక పాత్ర నిర్వహించిన కథ. మితిమీరిన మానవ స్వార్థంతో పరిష్కారసాధ్యంకాని పెను సమస్యగామారి ప్రళయ భయంకర మరణహోమానికి దారితీసిన కథ.

మానవుడు ధర్మబద్ధంగా అర్థకామాలు అనుభవిస్తే ఏ విధంగా ఉన్నతస్థితిని అందుకొంటుడో, ధర్మ విరుద్ధంగా అనుభవిస్తే ఎంతదారుణమైన పతనాన్ని పొందుతాడో ప్రపంచానికి తెలిపింది. భారతకథ. మహా భారత కథలు, వ్యక్తిత్వ వికాసం ఉన్న మహాశిల్పి చెక్కిన సజీవ శిల్పాలు. రకరకాల మనస్తత్వాలతో మనతోపాటు సమాజంలో జీవించే మనుషులు, బకాసురులు అన్ని యుగాల్లో అన్ని జాతుల్లో, అన్ని మతాల్లో, అన్నిదేశాల్లో అగుపించేవ్యక్తులు.

మహాభారత సందేశం అదొక ఊకదంపుడు ఉపన్యాసంకాదు. నేలవిడిచిన సాము అంతకంటే కాదు. మనిషిలో పశుత్వాన్ని ప్రాతద్రోలి, రాక్షసత్వాన్ని రూపుమాపి, మానవత్వాన్ని పండించి నేలనుండి స్వర్గానికి చేర్చే దివ్యమార్గం ధర్మమార్గం ఇంకా ఒక్క మాటలో చెప్పాలంటే మహాభారత ధర్మతత్వానికీ మానవ జీవితానికే జీవిత పరమార్థానికి నిలువెత్తు అద్దం అందులో మనల్ని మనం ఏదో ఒక పాత్ర లో ఎప్పుడైన చూచుకోవచ్చు. అనంతవిశ్వంలో భూగోళానికి ఏ మాత్రం ప్రాధాన్యం ఉన్నా అది మనిషివల్లనే. మహాభయంకరమైన మానవస్వార్థం మనిషిని పతనం చేస్తుంది. దీనికి దుర్యోధనుడే ఉదాహరణ. మనిషిలో ఉన్న దివ్యత్వాన్ని కప్పివేసి, మానవత్వాన్ని అణచివేసి పశుత్వాన్ని, రాక్షసత్వాన్ని పెంపుచేసి మనిషిని మనిషిని విడదీసి మనుష్యుల మధ్య విద్వేషాన్ని ఎగద్రోసి హింసకు త్రోవతీసి, వ్యక్తి జీవితాన్ని-కుటుంబ జీవితాన్ని సమాజ జీవితాన్ని పంక్షుభితం చేసి, సోదరభావాన్ని సహజీవన సంస్కృతిని చెరిపివేసి, వ్యక్తి ముక్తికి, సమాజశాంతికి పెద్ద ప్రతిబంధకంగా నిలిచే మానవస్వార్థం.

తాత్వికంగా చూస్తే స్వార్థం అంటే అహంకార మనుకారాలు సమాహారం. నేను 'నాది' అన్న భావన, దేహమే ఆత్మ అన్నభ్రమ, అవిద్య, మాయ, అనేకత్వంలోని ఏకత్వాన్ని దర్శించలేని అజ్ఞానం సామాజికంగా సామాన్య మానవదృష్టితో చూస్తే స్వార్థం అంటే స్వ సుఖాభిలాష, స్వాతిశయకాంక్ష, ఎదుటి వాడిదిలాక్కొని తానెక్కువగా అనుభవించాలన్న ఆరాటం. ప్రక్కవాడి తలనరికి తానెత్తుగా ఉండాలన్న ఉబలాటం. ఆత్మ స్వరూపుడైన మానవుడు తన ఆత్మకు తాను దర్శించాలంటే ఈ స్వార్థాన్ని పూర్తిగా త్యజించాలి. స్వార్థత్యాగంతోనే మనిషికి మోక్ష ప్రాప్తి ఆత్మ దర్శనంలో మానవుని అహంకారమమకారాలు. మాయమవుతాయి. ద్వంద భావన తొలగిపోతుంది. ఏకత్వభావన ఏర్పడుతుంది. స్వార్థం పూర్తిగా లయమౌవుతుంది. అఖండానందం లభిస్తుంది. ఇదే మానవ జీవిత చరమలక్ష్యం. ఇదే మానవజన్మకు సార్థకత ఇక్కడ ఒక చిన్న విషయం తెలిపాలి. మోక్షం అంటే చాలామంది ఎక్కడో వుందను కుంటారు. ఆకాశం వెనుకనో పాతాళంలోపలో, భూగోళం మీదనో ఉన్న ఒక స్థాన విశేషం కాదని కోరకలతో కూడుకున్న చిత్తవృత్తి నశించుటయే అంటే స్వర్థం పూర్తిగా తొలగిపోవటమే మోక్షం అని వేదం తెలుపుతుంది.

ద్వాపరంలో వ్యాసమహర్షి అపార కరుణతో మానవ జాతి గురించి ఆలోచించాడు. వీళ్ళు స్వార్థాన్ని అర్థకామాలను వాహిక జీవితాన్ని ధర్మబద్ధం చేసి వీళ్ళను ఉద్ధరించాలని అనకున్నారు. అందుకు వ్యాసుడు ముందుచేసిన వేదవిభాగం గాని బ్రహ్మ సూత్రాలుగాని, అష్టాదశ పురాణాలుగాని అట్టే ఉపయోగపడవనుకొన్నారు. వీళ్ళదృష్టిని ఆకర్షించడానికి వీళ్ళు జీవితాలను ధర్మబద్ధంచేసి ఉద్ధరించడానికి ఒక రచనను రూపొం

దించవలసిన అవసరాన్ని దర్శించాడు. అంతేకాదు అది ఎవరిదో ఎవరికో అన్నట్లుండరాదు. మనది మనకొరకు అన్నట్లుండాలి. ముఖ్యంగా మానవజీవితానికి తప్పనిసరి అయిన ధర్మాన్ని గూర్చి, ధర్మవిరుద్ధమైన జీవితం పొందే పతనాన్ని గూర్చి చెప్పవలసిన అవసరం వుందని మహాభారత రచన చేశాడు.

లోకంలో మానవునికి సమస్య మానవుడే అ సమస్య ఒక నాటిదికాదు. ఒకచోటుది కాదు. ఇది స్వార్థకాలికం, సార్వజనీనం లోకంలో జనసంఖ్య పెరిగే కొద్దీ నాగరికత పేర ఐహిక వాంఛలు అధికమయ్యే కొద్ది ఈ సమస్య ఇంకా పెరుగుతుంది. పరపీడన పరాయణత్వానికి సమాజంలో సహజీవన సంస్కృతి దెబ్బతింటుంది. సంఘర్షణలు, హింసలు చోటు చేసుకుంటాడు. వ్యక్తి జీవిత వికానంలో కుటుంబ జీవనంలో, సమాజ జీవనంలో సుఖశాంతులు లోపిస్తాయి. బలవంతుని స్వార్థం బలహీనుని భాధిస్తుంది. ఈ సమయంలో సమాజంలో వివిధ వ్యక్తుల మధ్య సమన్వయాన్ని సాధించవలసిన అవసరాన్ని గురించి సమాజ శ్రేయస్సు కోసం మహాభారత రచనకు పూనుకున్నాడు. ధర్మం వలనే ఈ జగత్తు జగత్తుగా ఉంది. ధర్మాన్ని హతమారిస్తే అది మనిషిని హతమారుస్తుందని, ధర్మాన్ని రక్షిస్తే అదిమనిషిని రక్షిస్తుందని చెప్పటం జరిగింది.

మానవ జీవితంలో అతి ప్రధాన పాత్ర వహించేది అతని మనస్సు, ఒక విధంగా చెప్పాలంటే మనస్సే మనిషి, మనఃప్రవృతి మానవజీవితం మొత్తం మానవ స్వార్థానికి కేంద్రం కూడా మనస్సే అందువల్ల వ్యక్తి సుఖశాంతుల దృష్ట్యా, శ్రేయస్సు దృష్ట్యా మనిషి మనస్సు ధర్మ బద్దంకావాలి. మనిషి మనసు ధర్మబద్ధమైతే అతని అర్థకామాలు ధర్మబద్ధము అవుతాయి. తద్వారా ధర్మ బద్ధమైన మనస్సు పరిశుద్ధ మౌవుతుంది. అయితే నేలమీద మానవసంఖ్య పెరిగేకొద్ది నాగరిక ప్రేరణఐహిక వాంఛలు అదికమయ్యేకొద్ది సమాజంలో వైవిధ్యం పెరుగుతుంది. స్వార్థం మితిమీరుతుంది. ధర్మ పరులబాధలకు గురి అవుతారు. సమాజంలో సుఖ శాంతులు లోపిస్తాయి అల్లకల్లోల స్థితి ఏర్పడుతుంది. ఈ పరిస్థితులను చక్కదిద్దటానికే అవతార పురుషుడు జన్మించాడు. ద్వాపరం నాటి జనసంఖ్యపెరిగింది. నాగరికతవృద్ధి చెందింది. అర్థకామాల వ్యామోహం పెరిగింది. వ్యసనాలు ఎక్కువయ్యాయి. శల్యుని మీద ఆగ్రహించిన కర్ణుడు "వానిలేక యెల్ల వనితలు పురుషులు కలయమీకకు నెగ్గుగాక యుండు" అని పలువురకు బుట్టినిచ్చలు గలుద్రావుచు బెరిగి యెట్లు గుఱుతరు శీలంబులు" అని అనటంలో ఆనాటి మద్రదేశ ప్రజల కామోప భోగ ప్రవృత్తి ప్రస్ఫుటమౌవుతుంది. ఆనాడు ఆదేశంలో యాదవజాతి వినాశాన్ని చూస్తే మద్యపానం ఏస్థాయిలో ఉన్నదో అర్థమవుతుంది. ద్యూత వ్యసనం సంగతి అందరికి తెలిసిందే. ధర్మరాజును అడిగితే పూర్తి వివరాలు తెలుస్తాయి. తద్వారా సమాజంలో సహజీవన సంస్కృతి దెబ్బతిన్నది. బలవంతుడే రాజ్యమన్నట్లు జరాసంధుడు పెక్కుమంది రాజులను బంధించటం బలి పశువులుగా చెయ్యటం శిశుపాల సాల్వహంసడి భకాదులంతా అధర్మపరులై ఆ జరాసంధునికి హితులు కావటం విశేషించి శిశుపాలుడు బభ్రుడనే తపిస్వీ భార్యను అపహరించటం తనమేనమామ భార్యనే బలాత్కరించటం, సైంధవుడు కామాంధుడై చెల్లెలని కూడా చూడకుండా ద్రౌపదిని చెయ్యిపట్టుకొవటం ఆనాటి పాలకుల ప్రవృత్తులను ప్రతిఫలింపచేసే అంశాలు పైగా దుష్టమానవశక్తులతో పాటు దుష్టరాక్షసుల శక్తులు కూడా ఆనాడు విజృంభించాయి. నరకాసుర బాణాసురులు ఈ కోవలోని వారే ఈ తరుణంలో దుష్టులను శిక్షించడానికి, శిష్టులను రక్షించడానికి ఆనాడు శ్రీకృష్ణుడు అవతరించాడు. కరుపాండవ రాజ్య భాగ సమస్యను పురస్కరించుకొని శ్రీకృష్ణుడు ధర్మ సంస్థాపన కార్యక్రమాన్ని అద్భుతంగా పూర్తిచేశాడు. కాని ఆయన చేసిన పని ఎంత గొప్పదైనా దాని ఫలితం వ్యక్తి జీవితంలో, సమాజ జీవితంలో కొన్ని తరాల వరకే ఉంటుంది.

అది అన్ని తరాలకు అన్ని యుగాలకు శాశ్వత సందేశంగా మానవ జాతికి మార్గదర్శకంగా ఉండాలంటే అది అక్షరరూపాన్ని పొందాలి. శ్రీకృష్ణుడు జరిపిన ఈ దుష్టశిక్షణ, శిష్టరక్షణ ధర్మ సంస్థాపన మహాకార్యక్రమాన్ని అక్షరరూపంలో మానవ జాతికి శాశ్వత సందేశంగా అందివ్వాలన్నా అది సామాన్య వాఙ్మయకర్తలకు సాధ్య మయ్యే పనికాదు. ఒక మహాద్రష్ట మహాస్రష్ట మాత్రమే ఈ వాఙ్మయ మహాయజ్ఞాన్ని నిర్వహించగలడు. బహు పురాణకర్త అయిన వేదవ్యాసమహర్షి ఈపనికి పూను కోవటం మానవజాతి చేసుకున్న అదృష్టం అందుకే లోకం శ్రీకృష్ణునితోపాటు వ్యాసమునీంద్రుని కూడా విష్ణుమూర్తి అవతారంగా వినుతించింది. నన్నయకూడా విష్ణు సన్నిభుడు, హరిమూర్తి అని వ్యాసుడ్ని స్తుతించాడు. వేద పద్ధతిలో 'సత్యం వద, ధర్మంచర' అని ఆదేశక మంత్ర పద్ధతిలో చెప్పిన సందేశంకంటే పూరాణపద్ధతిలో వివరణాత్మకంగా చెప్పిన సందేశం కంటే కావ్య పద్ధతిలో రసాత్మకంగా చెప్పిన సందేశమే మానవ హృదయాన్ని విశేషంగా ఆకర్షిస్తుందని, మనిషి మనస్సుమీద మానిపోని ముద్రవేస్తుందని అప్పటికే ఆదికావ్యంగా అవతరించిన రామాయణం మహాకావ్యం అలా చెయ్యగలిగిందని వ్యాసమహర్షి గ్రహించాడు. ఈ సారి ధర్మ ప్రబోధానికి ఒక కావ్యేతిహాస వృత్తాన్ని స్వీకరించి మానవజీవితాన్ని చిత్రించి ధర్మాన్ని సమన్వయించి రసాత్మక, కావ్యపద్ధతిలో ఒక మహా గ్రంధాన్ని లోకానికి అందివ్వాలనుకున్నాడు. అయితే సూక్ష్మము అయిన ధర్మాన్ని సమన్వయించి శాశ్వత సందేశాన్ని ఇవ్వాలని కురుపాండవ కథను కావ్యేతిహాసంగా రచించాడు.

మహాభారతంలో రాజ్యం పంపకమే ప్రధానకథ. ధర్మరాజు, ధుర్యోధనులిద్దరు అర్ధకామాలు అనుభ వించాలనుకొన్నవారే. స్వార్ధం కొరకు యుద్ధం చేసినవారే అయితే ధర్మరాజుది ధర్మబద్ధమైన స్వార్ధం ధర్మరాజు వ్యక్తిత్వం ఉన్న ధర్మత్తుడిగా పేరు తెచ్చుకున్నాడు. స్వర్గాన్ని అధిరోహించాడు. దుర్యోధనుడు దుర్మార్గుడన్న దూషణకు గురిఅయ్యాడు. పరమ దారుణంగా పతనమయ్యాడు. చిత్రమేమంటే ఇద్దరు కురురాజ్యం కొరకే జీవితమంతా పోరాడినా, అంతుభయంకరమైన యుద్ధం చేసినా చివరకు మహాప్రస్థానానికి బయలుదేరిన ధర్మరాజుగాని, మడుగుచెంత ప్రాణాలు విడిచిన దుర్యోధనుడు గాని ఆకురు రాజ్యంలో ఒక అంగుళం భూమినిగాని వెంటతీసుకొని పోలేదు. ఇది మానవ స్వార్థం తెలుసుకోవలసిన మొదటి సత్యం, మహాభారత యుద్ధం కురుపాండవ పక్షాల రెండింటికి గొప్ప గుణపాటం చెప్పింది. అయితే ఒక్కొవైపు వారికి ఒక్కొవిధంగా చెప్పింది. మానవజీవతానకి సామరస్యం, సహజీవన సంస్కృతి, సుఖశాంతులు ఎంత అవసరమో, మానవ స్వార్ధం మితిమీరి సంఘర్షణ సంభవిస్తే ఫలితాలు ఎంత భయంకరంగా ఉంటాయో కురుపాండవ యుద్ధం మొత్తం మానవజాతికి తెలియచెప్పిన మరో గొప్పసత్యం 'అందుకే వ్యాస, కవిత్రయ భారతాలు ఒక అపూర్వ సృష్టి అని చెప్పవచ్చు.

రామాయణ, భారత ఇతివృత్తాల్లో రెండు కూడా రాజవంశ సంబంధులే అయినా రామయణం ధర్మస్వరూపుడు శ్రీ రాముడు అయిన త్రేతాయుగ రాకుమారుని జీవితమార్గం. మూడు రాజ్యాలతో అయెధ్య కిష్కింధా, లంకారాజ్యలతో ముడిపడి రాముని మహా నీయ వ్యక్తిత్వ వికాసాన్ని ఆవిష్కరించే కథ. మహాభారత కురువంశ రాకుమారుల కథ. కురురాజ్యంతో పాటు యాదవ పాంచాల మత్స్యమద్ర గాంధారాది అనేక రాజ్యాలలో, ఎందరెందరో రాజులతో సంబంధమున్న కథ, ఒక విధంగా మహాభారతం ద్వాపరయుగం రాజకీయ సాంఘిక చరిత్ర. రామాయణం, భారతాల్లో యుద్ధమే ప్రముఖ బాగమైనా రామాయణ యుద్ధానికి ప్రధాన కారణం రావణుని ధర్మవిరుద్ధమైన దుర్యోధనుని ఆర్ధిక స్వార్ధం. రామాయణ యుద్ధం ఒక భర్త తన భార్యను ఒక దుర్మార్గుని చెరనుండి విడిపించడానికి, భర్తగా తన

ధర్మాన్ని తాను నిర్వర్తించడానికి, మహాభారత యుద్ధం ధర్మబద్ధంగా తనకు రావలసిన రాజ్యాన్ని ఒక పొందటానికి మహాభారత యుద్ధం మానవుల మధ్య జరిగితే రామాయణ యుద్ధం ప్రధానంగా వానర రాక్షస సైన్యాల మధ్య. ఇందులో పాల్గొన మానవ ప్రముఖులుఇద్దరే- రామలక్ష్మణులు అయితే భారతయుద్ధంలో ఉన్న రాక్షసులు నలుగురు ఇద్దరు అలంబసులు, అలాయుదుడు, ఘటోత్కచుడు, ఘటోత్కచుడు రాక్షస క్షేత్రంలో పుట్టిన భీముని కుమారుడు.

రామాయణ బారతాలలో రామకృష్ణలిద్దరు ధర్మ సంస్థాపనార్థం అవతరించిన మహాపురుషులే త్రేతాయుగంలో, శ్రీరాముడు స్వయంగా ధనస్సును చేపట్టి దుష్టసంహారం చేసి శిష్టులను రక్షించి ధర్మాన్ని పునరుద్ధించాడు. ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు ఆనాటి దేశ రాజకీయాలలో ప్రముఖపాత్ర వహించింది. తన రాజనీతి చతురతతో వ్యక్తులను, పరిస్థితులను తన సంకల్పానికి అనుగుణంగా వినియోగించుకొని మహా భారత యుద్ధంలో ఆయుధం పట్టకుండా విజయసారధ్యం వహించి దుష్టశిక్షణ, శిష్టరక్షణ ధర్మసంస్థాపన జరిపాడు. రాముడు ధర్మస్వరూపుడు. బ్రహ్మస్వరూపుడు అయినా రామాయణంలో ఆయన తత్వఉపదేశాలు చెప్పలేదు. విశ్వరూప ప్రదర్శనలు ఏమిలేవు. మహాభారతంలో శ్రీకృష్ణుడు గొప్ప తత్వవేత్తగా తన విశ్వరూపాన్ని ఒకటికి మూడు సార్లు ప్రదర్శించిన అవతారపురుషుడు మహా భారతంలో ఆయన ఏం చెపితే అది ధర్మమైంది ఏది చేస్తే అది ధర్మమైంది అందుకే వ్యాసమహర్షి ''యతో ధర్మస్తతో కష్ణ॥ యతో కృష్ణస్తతో జయః అని అనటమేకాక యతః కృష్ణస్తతో ధర్మో యతోధర్మస్తతో జయః అని కూడా అన్నాడు.

రామాయణంలో శ్రీరాముడు తాను చేయదలచుకున్నది స్వయంగా చేస్తే మహాభారతంలో తాను చేయదలచుకొన్నది సమాజంలో కొందరు వ్యక్తులకు చెప్పిచేయించాడు. వాళ్ళకు చేయూత నిచ్చాడు. ఇందులో విశేషమేటంటే రామాయణ భారత కర్త లిద్దరూ మహార్షులు. వీరి మహాకవులుమాత్రమే కాక ఆయా కథల్లో వాళ్ళు పాత్రలు. వాల్మీకి మహార్షి రామకథలో చివరి భాగంలో ప్రవేశిస్తే, వ్యాసమహార్షి మహాభారంతో మొదటి నుండి ముఖ్యపాత్ర వహించాడు. ఒక విధంగా మప ాభారతం వ్యాసమహార్షి కూడా మనుమల కథ. ఆకథతో ఆయనకు బాంధవ్య వుంది. రచనాపరంగా చూస్తే రామాయణంలో సాగింది. ఆదర్శచిత్రణ మహాబారతంతో జరిగింది. వాస్వవిచిత్రణ అందుకే రామాయణం అంటే ప్రజల్లో అంతభక్తి, మహాభారతం అంటే మళ్ళీమళ్ళీ వినాలన్న ఆసక్తి.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 5(2), May 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

కరోనా మహమ్మారి – దేశీయ కుల అంటు

– డా॥. ఈశ్వరరావు, చరిత్ర విభాగం, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

కరోనా మహమ్మారి ప్రపంచాన్ని రాజకీయ, ఆర్థిక ఒడిడుకులు గురిచేయడమే కాకుండా అనేకమంది ప్రాణాలూ బలి కొంటుంది. మనం ఇప్పుడు కేవలం జరుగుతున్న పరిణామాలను గురించి మాత్రమే కాకుండా గతచరిత్రలో సంభవించిన అనేక మహమ్మారుల వైపరీత్యాల గురించి మాట్లాడుకోవాల్సిన సందర్భం ఇది. ఎందుకంటే వాటివల్ల నేర్చుకున్న పాఠాలను, గుణపాఠాలను గుర్తు చేసుకుని, భవిష్యత్తు కార్యాచరణకు సిద్ధం కావచ్చు. గత మహమ్మారులూ మానవాళికి పెనుసవాళ్లు విసిరాయి. ముఖ్యంగా 19వ శతాబ్దం నుంచి మనం చవిచూసిన వ్యాధులు - కలరా, ప్లేగు, మలేరియా, ఇంఫ్లుఎంజా లాంటివిఎన్నో. వాటిపై అప్పటి రాజకీయ వ్యవస్థలు పనిచేసిన తీరు, చేపట్టిన నివారణా పద్ధతులు, అప్పటి సమాజం స్పందించిన విధానాల గురించి చరిత్రలోకి ఓసారి తొంగిచూస్తే... ఇప్పుటికీ కొన్ని మాత్రం అలాగే కొనసాగుతూ ఉంటే, కొన్ని కొత్తరూపాల సంతరించుకుని మనపై విజృంభిస్తూనే ఉన్నాయి.

అంటువ్యాధులు వ్యాప్తి :

ప్రపంచ ఏకీకరణ ప్రక్రియ ప్రారంభమైన రోజుల నుంచి అంటువ్యాధులు వేగవంతంగా వివిద దేశాలకు పాకుతున్నాయి. ఈ ప్రక్రియ ముఖ్యంగా 1300లలో సంభవించిన బ్లాక్‌డెత్ద్వారా "ప్రపంచ సూక్ష్మజీవుల ఏకీకరణ మొదటిసారిగా సంభవించింది. ప్లేగు మరియు కలరా మహమ్మారి మొదట వాణిజ్యం మరియు సైనికమార్గాల్లో వ్యాపించింది. కొలంబస్ అమెరికాలో కాలుమోపాక వ్యాధులు, సుక్ష్మజీవులు, వ్యాపారం, మనుషుల వలసల ద్వారా ఒకప్రదేశం నుంచి మరో ప్రదేశానికి వ్యాప్తిచెందే ప్రక్రియ వేగవంతం అయింది. మనుషులు క్రొత్త ప్రదేశాలకు వెళ్లి అక్కడే శాశ్వత నివాసాలు ఏర్పరుచుకుంటున్నప్పుడు కొత్తవ్యాధులూ ఖండాలు దాటి వ్యాప్తి చెందాయి. రైలు, ఓడ మరియు విమాన ప్రయాణాల ద్వారా మానవ జనాభా యొక్క కదలికను అనుసరించి వ్యాధికారక భౌగోళిక వ్యాప్తి చెందింది. ఈరోజుల్లో, జంతువుల ప్రయాణాలు మరియు వాణిజ్యం యొక్క ప్రపంచీకరణ మరియు జంతువుల ఆధారిత ఆహారాలు అంటువ్యాధుల వ్యాప్తిని మరియు ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చెందుతున్న వేగాన్ని మరింత పెంచుతున్నాయి. వస్తుమార్పిడి మాదిరిగానే వ్యాధి మార్పిడి కూడా జడిగింది.

ఇప్పుడు కూడా కరోనా మహమ్మారి చైనాలో పుట్టి, వ్యాప్తి చెంది వివిధ దేశాలుకు చాల వేగంగా పాకింది. మానవ కార్యకలాపాలు మరియు పర్యావరణంపై వాటి ప్రభావాల కారణంగా అంటు వ్యాధుల వ్యాప్తి పెరుగుతుందని భావిస్తున్నారు.

ఈ ప్రక్రియ వలసవాదం ద్వారా మనదేశంలోకి ప్రవేసించింది. క్రొత్త వ్యాధులు యూరప్మరియు అమెరికా ఖండాల ద్వారా వరపాంతరం చెందాయి. ఆంగ్లేయుల పరిపాలనాకాలంలో ఈ మహమ్మారులు ప్రజలపై దండయాత్రచేసి, భీతిగొల్పి, ప్రాణాలు తీశాయి. ముఖ్యంగా కలరా, ప్లేగు, మశూచికం, మలేరియా, ఇంఫ్లేంజా (influenza) లాంటి విదేశ వ్యాప్తంగా ప్రబలాయి. ఒక్క బొంబాయి నగరంలోనే 1896 -1900 మధ్య ప్లేగు మహమ్మారి 35,400 మంది బలి తీసుకుంది. 1903-07 మధ్యకాలంలో ఈ వ్యాధి ద్వారా 4.5 మిలియన్ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ప్లేగువ్యాప్తిని నియంత్రించడానికి భారీఎత్తున వలస రాజ్యం జోక్యం అవసరమైంది. 1918-19 ఇంఫ్లేంజా మహమ్మారి తర్వాత పెద్దఎత్తున యాంటి బయోటిక్

(antibiotic) విధానానికి రూపకల్పన జరిగింది. అయితే వలస పాలకులు ఇప్పటి అతి జాతీయవాద ప్రభుత్వాల మాదిరి ఇక్కడి ప్రజలని (native people) చులకన చేయలేదు. వీరందరూ నిలవున్న వ్యాధిక్రిములని, వీరు మురికి (dirt, filth)కి ప్రతిరూపమని, పారిశుధ్యం నాగరికతలేని జాతిగా చిత్రీకరించి వలస పాలకులు పెద్దఎత్తున నివారణా చర్యలు చేపట్టారు. ముఖ్యంగా ప్లేగ్మహమ్మారి కాలంలో కఠినమ్మెన తక్షణ నివారణ చర్యలు చేపట్టారు. అందుకు కారణాలు చాలానే ఉండొచ్చు. ముఖ్యంగా వారి ఆర్థికమూలాలు, లావాలాదేవీలు ఇండియాతో ముడిపడి ఉండటం. ఇంతకు ముందు చేయని విధంగా, అంటువ్యాధులపై రాజ్య విధానం (state policy), నివారణచర్యలు, ఆందోళన కలిగించే సంక్లిష్టత అసౌకర్య పరిస్థితులను తగ్గించడం, ప్రజలకు మహమ్మారులపై అవగాహన కల్పించడం... పందొమ్మిది, ఇరవై శతాబ్దాల ప్రారంభంలో చోటు చేసుకున్నాయి.

ఇలాంటి ప్రజారోగ్య విధానాలు అమలులో ఉన్నప్పుడ దేశి కులసమాజంలోని సనాతన ఉన్నత కులాలు మాకుమ్మడిగా నిరసించారు. 1898లో చేపకర్బదర్స్ అనే సత్పవన్బ్రాహ్మణులిద్దరు ప్లేగుస్పెషల్నియంత్రనాధికారి అయిన డబ్ల్యూ. సి. రాండ్ను పూనా నగరంలో చంపేశారు. ఎందుకంటే బ్రిటిష్వాళ్లు ప్లేగు వ్యాప్తి సమయంలో కులాచార వ్యవహారాలు వట్టించుకోకుండా మూకుమ్మడిగా నివారణా చర్యలు అమలు చేశారు. ముఖ్యంగా ఎవరైతే వ్యాధికి గురైన వారిని, వారి కుటుంబ సభ్యులను, అన్ని కులాల వారిని... మరీముఖ్యంగా "కింది" కులాలు, ముస్లీములను ఒకే రోగ నివారణ స్థలాలలో ఉంచి, కుల ఆచారాలు దెబ్బతీశారని, ప్లేగువ్యాధితో చనిపోయిన వారి శవాలని కులాఆచారలు పాటించకుండా దహనం చేశారు. ఇన్ఫెక్షన్ అయిన ఇంటిని కాల్చితగలపెట్టడం వంటి వాటివలన వీరు చాల హింసాత్మకంగా స్పందించారు. బ్రిటిషువాళ్లు ఇక్కడ ఉన్న ప్రజలను వ్యాధినిల్వ (disease reserviour) ఉన్న మురికి (dirt) వాళ్లుగా చిత్రీకరించారు. దీనివల్ల సనాతనవాదం, దేశీయ వైద్యం, ఆచారాలు, అలవాట్లతో పాటు దేశీయ వైద్యం పతనమ్యాయని ఉన్నత కుల మేధావులు మరోవాదనను తీసుకు వచ్చారు. అందులో భాగంగానే దేశీయ వైద్య పునర్జీవన ఉద్యమాన్ని పెద్ద ఎత్తున తీసుకువచ్చారు. అయితే బ్రిటిషు వారికీ ఈ వ్యాధుల నివారణలో భాగంగా ఆధునిక వైద్యశాస్త్ర ఆధిక్యతను నిలుపుకోవడానికి ఉపయోగపడింది. అలాగే వారి రాజకీయ స్థిరత్వానికీ సహాయ పడింది.

మహమ్మారి - కరోనా :

ఇప్పటి కోవిడ్-19 ప్రపంచంవ్యాప్తంగా మిలియన్ల మరణాలు సంభవించాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ (WHO) మే 5న విడుదల చేసిన నివేదికను ప్రకారం ఈ మహమ్మారి కారణంగా ప్రపంచవ్యాప్తంగా జనవరి 1, 2020 మరియు డిసెంబర్ 31, 2021 మధ్య 14.9 మిలియన్ల మరణాలు సంభవించాయని అంచనా వేయబడింది,. కానీ ఈ లెక్కలు కూడా ప్రభుత్వాలు తక్కువగా చూపుతున్నాయి అని ప్రపంచ ప్రసిద్ధి పత్రికలు ధ్రువీకరించింది. అదే విధంగా భారతదేశంలో కూడా COVID-19 మరణాలు సుమారుగా 2.5 మిలియన్ - 4.5 మిలియన్మధ్య సాంబవించాయని అంచనా. అంటే 3 మిలియన్లు మరణాలూను లెక్కలోకి రాలేదు. కరోనా మహమ్మారి వ్యాప్తి గతరెండున్నరసంవత్సరాలుగా భారత మరియు రాష్ట్ర ప్రభుత్వాలు గంటాపథంగా భౌతికదూరం (social distance) పాటించాలి, దాని ద్వారా కరోనా వ్యాప్తిని అరికట్టొచ్చు అని ప్రచారంచేసి దానిని అమలు చేసాయి. అయితే ఈ వ్యాధికీ మొదట్లో రాజకీయ రంగూపులు ముకుంది. ఈవ్యాధి వల్ల ప్రజలు అనేక విధాలుగా ఎంతగా నష్టపోయారో అంతకంటే రెట్టింపు స్థాయిలో అతివాద జాతీయ రాజకీయ ప్రభుత్వాలూ రాజకీయంగా లాభపడ్డాయి. ఈ వ్యాధి వలన మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నెలకొని ఉన్న అనేక

ఉద్యమాలు మరిముఖ్యంగా పౌర చట్టవ్యతిరేక, అయోధ్య సమస్య, కాశ్మీర్విషయం, అరిక వ్యవస్థ పతనం వంటివి ఒకదెబ్బతో మరుగున పడ్డాయి. అంతేకాదు మోదీ తన ప్రాముఖ్యతను అమాంతం పెంచుకోవడమూ జరిగింది. పక్కనే ఉన్న శత్రుదేశంతో యుద్ధం లేకుండానే దేశ ప్రజలందరినీ అనివార్యంగా ఒక్కటి చేసి, వరండా లలో మధ్య తరగతితో చప్పట్లు కొట్టేంచుకోగలిగింది. ప్రముఖ నటుడు కమలహాసన్ అన్నట్లు ఈ ''బాల్కనీ ప్రభుత్వం'' (balcony government) ఒక యుద్ధ వాతావరణాన్ని కల్పించింది.

కరోనా పయనాన్ని ప్రజలను ఉద్వేగపరిచి, ప్రేరేపించి ఒక ఆత్మరక్షణగా సామూహిక దీక్ష అనే మానసికస్థితిని దేశ ప్రజలలో తీసుకు రాగలిగింది. మరోవైపు ప్రభుత్వము పైకి మతంతో ముడిపెట్టరాదు అంటూనే తబ్లిగ్ఘం ఘటనతో మతం రంగు పులిమి ''కరోనా జిహాద్'' అని బలంగా ఇక్కడ ప్రజలబుర్రలోకి చొప్పించ గలిగింది.

ఈ సందర్భముగా ఓ అమెరికన్ను ప్రసిద్ధ జీవచరిత్ర శాస్త్రవేత్త అభిప్రాయం చక్కగా సరిపోతుంది. ''ఎప్పుడైతే ప్రజలు వివేకం కోల్పోతారో, వాళ్ల ఆశయాలు, నమ్మకాలు మాత్రమే కావాలి అనుకున్నప్పుడు వీటిని మోసంచేసే రాజకీయాలకు బీజం పడుతుంది''. ఒకప్పటి బ్రిటీషువారి లాగే ఇక్కడ పాలకులకూ రాజకీయ ప్రయోజనం చేకూరింది.

ఇప్పుడు పరిస్థితులు - కార్పొరేట్కాపిటల్భయంకరమైన సంక్షోభంలోకి నెట్టబడ్డాయి. ఇంతవరకు వీరే ప్రత్యామ్నాయం అన్న భావన మన అందిరిలో కలిగింప చేశారు. అయితే, ఇక్కడ ప్రజాప్రభుత్వాల ఆవశ్యకత, ప్రభుత్వసంస్థలు, ఆరోగ్య సంరక్షణకై ప్రభుత్వ ఆసుపత్రులు, డాక్టర్లు, మునిసిపల్కారిశుధ్యసిబ్బంది దేనికీ ఉపయోగం లేనివి అని వీటిని ప్రైవేటుపరం చేసి ప్రభుత్వాలు చాలాకాలం క్రితమే చేతులు కడుక్కున్నాయి. కానీ ఈ సంక్షోభ సమయాలలో ప్రజాప్రభుత్వాలు మాత్రమే ప్రజలను గట్టెక్కేట్టు చేయగలవు. సిబ్బంది ప్రాణాలకు తెగించి ప్రజలకి సేవలు అందిస్తున్నారు. నిజానికి ప్రైవేట్సంస్థలు ఏవి కూడా ఇలాంటి చర్యలు చేపట్టలేవు.

నిజానికి ప్రభుత్వాలు మరిన్ని ఆరోగ్య మౌలిక సదుపాయాలు కల్పించటం వంటివి ప్రభుత్వ అధీనంలో ఉంటేనే బాగుంటుందని ఇలాంటి మహమ్మారులతో కనువిప్పు కలగాలి. ప్రభుత్వాలు వైద్యం, విద్య అధీనంలో ఉంచుకొని మౌళిక సదుపాయాలు పెంపొందించే విధంగా అడుగులు వేయాలి. దక్షిణాది రాష్ట్రలలో కరోనాని కొంత సమర్థవంతంగా కట్టడి చేయగలిగాయి. ఎందుకంటే ఇక్కడ విద్య, వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి ఇంతకుముందే బాగా జరిగింది. అందువల్ల కేంద్ర మరియు అన్ని రాష్ట్రప్రభుత్వాలు వీటిపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయ ప్రయోజానాలే కాకుండా లౌకిక ప్రాతిపదికన ఇలాంటి ఉపద్రవాలను చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే సమాజం పూర్తిగా చిన్నాభిన్నమై, పతనానికి దారితీసే అవకాశం ఉంది. మరోవైపు సమాజంలో కొత్త ఆలోచనలకు, సృజనాత్మకుపునాది కావాల్సిన సమయం కూడా ఇదే. నిజంగానే ప్రపంచవ్యాప్తంగా చరిత్ర, సామాజిక మనుగడ, సాంస్కృతిక జీవనం, వలసలు, సాంకేతికత, మేధోవలసలు, వ్యాపారం... లాంటి విషయాలలో కొత్త ధోరణులు, కొత్త అర్థాలు, కొత్త నిర్వచనాలు చోటుచేసుకుంటున్నై.

కులం వివిధ యంత్రాంగాల (mechanisms) ద్వారా తనను తాను బలోపేతం చేసుకుంటూనే ఉంది. భౌతిక-సామాజికదూరం (social distance) మరియు విభజన (segregation) కులం అణచివేత రూపంగా పునరావిష్కృతం అయ్యింది. దీనికి చట్టబద్ధత కల్పించినట్లు అయ్యింది. సామాజిక దూరం (social distance) పాటించటం వల్లనే కరోనా వ్యాప్తి తగ్గించవచ్చు అని దానిని వైద్యులు, ప్రభుత్వాలు చెబుతూ వచ్చారు. అయితే సనాతన వాదులు ఇది వారి సనాతన ధర్మంలో

ఉంది, ఇది చాల ఉత్తమమైంది. ఇది భారతీయ సంప్రదాయ కరచాలనం కంటే నమస్కారం గొప్పది, మనుషులును దూరంగా ఉంచుతూ, అంటు, ముట్టు పాటించడం ఈ మతంలో ఉంది, చాలా ఉత్తమమైంది అని వీరి వాదన. దీనిని వ్యతిరేకించిన వాళ్లకి ఇదొక సమాధానం అని బాకా ఉదారు. అయితే దీని పర్యా సానాలు చాల ఉన్నాయి. ఇంకా ముందుకి వెళ్లి కులం అంటూ - కుల స్వచ్ఛత, (purity -pollution) కాలుష్యాల గురించి మరోరూపంలో ప్రచారం చేయడం జరిగింది. కుల సంప్రదాయాలే వీటికి విరుగుడు అని పెడదోవ పట్టించే ధోరణలు ప్రచారంలోకి వచ్చాయి. మరోవైపు ఈ మహమ్మారి ''న్యూకోవిడ్ - బ్రాహ్మణవాదాన్ని'' సమాజంలో వ్యాప్తి చెందింది. ఈదేశంలో కులం ఏ విధంగా దళితులను వూరికి దూరంగా వెలివాడలను సృష్టించి, వెలిసిందో అవిధంగానే ఇప్పటికీ కులవివక్షతో అణచివేయ బడుతున్నారు. ఈ కరోనా బ్రాహ్మణవాదం అనే మరోకొత్త నిర్వచనాన్ని తీసుకు వచ్చింది. ఇప్పటి వరకు చేసిన వివక్షత అంతా కూడా వ్యాధులు నివారణకే అన్న శాస్త్రీయతను ఆపాదించి దళితులు అనుభవించిన, అనుభవిస్తున్న వివక్షత సమర్థనీయమే అన్నట్టుగా ఉందిఇది. ఇలాంటి సనాతన అశాస్త్రీయ సాధనాలు తోడైతే వీటి పర్యవసానాలు చాలా తీవ్రంగా మరి ముఖ్యంగా "క్రింది" కులాల అణచివేతకు దారి తీస్తాయి. వీటిని ఇప్పుడున్న సమాజంలో ఉన్నతవిద్య చదువుకున్న జనాలకు, కొత్తసాంకేతికతఅందిపుచ్చుకొన్నావారికి... ఇలాంటి అశాస్త్రీయత భావజాలం అంటగడితే ఇంకా సామాజిక వ్యత్యాసం, వివిక్ష మరోరూపంలో అమలు అయ్యే అవకాశం ఎక్కువగానే ఉంది. ప్రజలు ఎప్పుడైతే వివేకం, ప్రశ్నించేతత్వం కోల్పోతారో వాళ్లను మోసంచేసే రాజకీయాలు, సమాజాన్ని పెడదోవ పట్టించే ఇలాంటి వాదాలు, వాదనలు అణగారిన కులాలు మీద ఇంకా ఇంకా దాడి చేస్తూనే ఉంటాయి. సనాతన వాదులు సమర్థించు కొనుటకు ఇలాంటి అవకాశాలు వస్తూనే ఉంటాయి. గాంధీ "ఆదర్శబంగీ (పారిశుద్యం చేసే కులాలు) పేరుతో ఒకతల్లి తనపిల్లలకు చేసే విధంగా సమాజానికి శుద్ధిచేసే సేవ చేస్తుంది. అదేవిధంగా బ్రాహ్మణుడు మనసు శుద్ధిచేయుట తనవిధిగా కృషి చేస్తున్నాడు" అని కుట్రపూరిత కుల సమాజాన్ని సమర్థిం చారు.

ప్రస్తుతం మన సమాజంలోని కొందరు ప్రముఖులు తమతమ రోజువారీ పనులను వాళ్లేస్వయంగా చేసు కుంటూ ఒకకొత్త సందేశాన్ని పలు సామజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తున్నారు. అయితే ఈ విలువలు తమ పని తామే చేసువటం ద్వారా పెరిగి, పారిశుధ్యం చేసే కింది కులాలకు శ్రమగౌరవం పెరుగుతున్నదన్న నమ్మకం కలగటం లేదు. ఎందుకంటే వీరంతా వంట, ఇల్లు శుద్ధి చేయటం వంటిపనులు చేసినట్టుగా మాత్రమే చూపుతున్నారు కాని తమ మరుగుదొడ్లను శుభ్ర పరుస్తున్న వారికి సరైన గౌరవం కల్పిస్తున్నట్లు లేదు, అలా రాదు కూడా. ఎందుకంటే, ఈ దేశంలోసైన్స్కంటే పనికిరాని, తిరోగమనం వైపు దారిమళ్లించే జ్యోతిషశాస్త్రజ్ఞులుకే విలువెక్కువ. టీవీలు, వివిధ కార్యక్రమాల ద్వారా వారి అభిప్రాయాలను ప్రభావితం చేసేవిధంగా ప్రజలుకు చేర వేస్తున్నాయి. వీరి మాటల ప్రకారం ఇది కలికాలం, ఇలాంటి కలియుగ కరోనా మహమ్మారులు ప్రబలి ప్రజలు చనిపోయి, జనాభా భారం మరింత తగ్గి, ధర్మాన్ని రక్షిస్తుంది. ఈ కరోనా కల్లోల నాశనం మాములుగా ఉం డదు... ముమ్ముందు ఇంకా ఏమి చూడాలో మరి! అన్న మూఢనమ్మకాలు ప్రజలను మరింత భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. మూఢ నమ్మకాలవైపు నడిపిస్తున్నాయి. అందుకే మనదేశంలో శాస్త్రీయత, వాస్తవికత, వైజ్ఞానికతతో కరోనా గురించి నిజానిజాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది.

ముగింపు :

ప్రస్తుత కరోనా మహమ్మారి సమయంలో, కుల సజాతీయ సమాజాన్ని బలోపేతం చేస్తూ కుల ఆధారిత

సామాజిక అసమానతలును మరింతగా బలపడ్డాయి. అంటువ్యాధులు మరియు మహమ్మారిలు తరచుగా సంభవిస్తాయి. ప్రజారోగ్యానికికొత్తసవాళ్లనువిసురుతాయి. అయితే ఈ మహమ్మారి మరింత అంతరాలుని సృష్టించి క్రొత్త నిర్వచాలుకు నాంది పలికింది. వ్యాధి నివారోనా పద్ధతి అయిన సామాజిక దూరం (social distance) కూడా హిందూ సమాజము సరికొత్తకోణంలో ఆచార, కట్టుబాట్లు సంస్కృతిలో భాగము అని, వీటి అవసము ఎంతో ఉందని, వీటిని కాపాడుకోవాలి అనే కుల దృక్కోణం ప్రచారంలోకి వచ్చింది. ఇలాంటివి కుల ఆధారిత సామాజిక క్రమం మార్పు రాకపోగా హిందూ జాతీయత మరియు కుల ఆధారిత సామాజిక అస మానతలు మరింత బలోపేతం కావడానికి దోహదం చేస్తాయి.

ఆధార గ్రంథాలు :

1. Arnold, David, Colonizing the Body : State Medicine and Epidemic Disease in Nineteenth-century India, University of California Press, 1993.
2. Tumbi, Chinmai, Age Of Pandemics (1817-1920): How They Shaped India and the World, HarperCollins, 2020.
3. Mills, I.D., The 1918-1919 Influenza Pandemic: The Indian Experience, IESHR, 23,1(1986), pp.1-40.
4. Sandip Mondal and Ranjan Karmakar, Caste in the Time of the COVID-19 Pandemic, Contemporary Voice of Dalit, August 27, 2021

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 5(2), May 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

Social and Economic Activities that Revolved Around the Rice Cultivation in Tangkhul Tribe

-Dr. Chungmeijai Mathew MK
Assistant Professor, Department of History, Manipur University.

- Gratis Yangya
Research Scholar, Department of History, Manipur University.

Abstract :

The Tangkhuls are an ethnic group living in the North-Eastern part of Manipur. Every Tangkhul village is like a republic, independent and self–sufficient village. Rice cultivation is in every village and this is the most important food crop and the staple food of Tangkhul tribe. Rice is used throughout the year and it is the means to sustain their life. The agricultural implements used during those days were very simple and primitive. Wet, terrace and Jhum cultivation has been practised since time immemorial. The people of Tangkhusl have a rich culture where, agricultural work is a part of social activities where family, friends and yarthot (peer group) plays a very important role. Season such as; luishao (tilling) luishom (transplantation) makahat (harvesting) etc. are one of the busiest and most enjoyable Seasons. In addition to this, seasonal activities there are various festivals such as Luira Phanit, Mangkhap Phanit, Champhu Phanit which are celebrated with great joy and enthusiasm with the participation of all the people irrespective of young and old. Those who have the best field and produce the largest amount of rice were considered the richest in the village and they have the highest social status in the society. However, the people of Tangkhuls have a strict norm for performing social-cultural activities, villagers were not allowed to plant any crop before the celebration of Luira Phanit. The Awunga has the supreme rights and power to perform the rituals and offer sacrifices to God and invokes his blessing for a good harvest of the year. Thus, the social and economic life of Tangkhuls greatly revolved around the cultivation of rice. This paper mainly focused on the importance and the role played by rice in the social and economic life of the Tangkhul people.

Keywords : Tangkhul, Rice cultivation, Yarthot, Phanit, Awunga

Introduction :

The Tangkhuls are an ethnic group living in the North-Eastern part of Manipur. Agriculture is the main occupation of the people and also the main source of economy for the people. Every village is ruled by their respective Awunga. According to R.R. Shimray, the village states are self-sufficient and independent units. Each village-owned independently cultivated land, salt lake, domestic animals etc. and maintained sufficiency in rice and vegetables. They lived a simple, self-content and happy life[1] . In society, the use of land is the nucleus of all socio-economic activities and work participation. Both terrace and Jhum cultivation is practised by the Tangkhuls. During the early days, a family who has the best field and produce the largest amount of rice have high status in society. Domestic animal rearing serve both for diet and value of exchanges therefore, the possession of castles was regarded as great value[2] .

Hodson remarked: a village is an economic unit so that all the rituals observed, for the cultivation of the staple rice, necessitates the expenditure of the communal energy in the form of village gennas[3] . Land ownership is an important economic component of the Tangkhul society. In the olden days, the wealth of the household was measured in terms of landed and domestic properties, that is, how much the individual household owned the land and domestic animals(Cattle and Mithun)[4] . A barter system of trade existed among the villagers and neighbouring villages. Slowly with the colonial rule, the money economy started and trade and commerce started to grow and flourished. The cultivations of rice was encouraged by the Britisher's and other cash crops like potato, yam, chilly, cucumber, cabbage, pumpkin, beans etc. also become important items for trade.

Jhum Cultivation :

Jhum cultivation system or slash and burn system is carried out mainly in the South –Eastern area of the Tangkhul village though it is a practice in the north-western area it is only to supplement the terrace cultivation and thus, less emphasis is given to the Jhumming cultivation. In the south-eastern area, Jhumming is more popular as the topographical condition compels them to do so[5] . In the traditional Jhuming system of the Tangkhul, the site once cultivated is not generally repeated for the next year's cultivation on the presumption that it has lost its fertility. Thus, the land is abandoned or left fallow for recuperation of the soil fertility so it was difficult for the big village to practice this type of cultivation. As a result of every year, the villagers change their Jhumming cultivation from hillock to hillock, it was a customary practise by the ancestor that they shift their cultivation to be more productive so it is also known as shifting cultivation.No individuals are allowed to cultivate wherever they want but the village authority along with Awunga and Hangva select a particular hillock and divide equally with the size of the family members. Make daos in January, cut the trees in February – March, burn the dried leaves and trees in April and sow seeds in May[6] . Before burning the fields boundaries called Meilam (fire path) are properly made so that the fire does not spread to other areas and causes great devastation. In case, any individual starts fire before the fixed date for burning the Jhum fields, he is fined with a Pig[7] . So, the burning of the Jhum field is done together on a particular fixed date by all the villagers. After the field is burnt they start tilling the ground and sowing the paddy in the month of May. There is no hard and fast rule that they will cultivate only paddy but along with this cultivation they plant other crops like cucumber, chilly, ginger, millets, pumpkin, brinjal, maize, yam, sesame, beans, cabbage etc. The Jhum products alone are sufficient for the annual consumption of the household. They made a hut with a balcony, the balcony with a purpose to scare away the birds from eating the paddy. Especially during the wedding and harvesting season, they stay back in their hut to protect the field from wild animals and birds and to save time from travelling daily. Much human labour is required to get a better harvest. No modern machine was used only human labour was invested in the agricultural work.

Terrace/Wet Cultivation :

Terrace cultivation is more practised in the

Northern and western Tangkhul village whereas Jhum cultivation is mostly carried out in the eastern and southern Tangkhul. The population are higher compared to the south and East so it difficult for them to practice the Jhum cultivation in order to shift their cultivation every year. Wet rice cultivation is permanent and scanty, the owner has absolute right over it, the use of water channels and water systems were regulated by the village administrative authority if there arises any dispute among individuals. Traditionally, in sedentary terraced cultivation, a mono-cropping of rice is practised. The sides of the hills are cut out into a succession of terraces, built up with stone retaining walls, over which the water from the hill streams is distributed through small irrigation channels. Available water from streamlets and rivers, far and near are collected and brought to the field. Fairwater distribution is regulated, overflowing water of the upper field is made available to those who cultivate below. This process led the villagers to cultivate their paddy in wet cultivation. Stone boulders are used as retaining walls of the terrace field, and they are constructed in such a way that they withstand rain and flood for ages. Therefore, Hodson remarked: The Tangkhul have earned, and very deservedly, a reputation as earth workers….such as trenches to drain wet fields or embarkments for protection against floods. They are well able to protect themselves against the rapacity of the Manipuri and measure up their work and take out rates in a style which a Civil Engineer would approve and appreciate[8]. Immediately after Luira Phanit, the ground of the terrace field was tilled and prepared for transplantation, waiting for the monsoon to come. No doubt, the Tangkhul feed themselves by the strength of their hard labour without using scientific technology of cultivation. The agricultural implements consist of spade, hoe, dao, axe and sickle.

According to the superstitious belief of the Tangkhuls, and by virtue of the position, power and functions of the Awunga, and for good crops and bumper harvest, he is the first to sow, to plant and to harvest. First, he performs rituals and sacrifices (animals) and offers them to the village deity with prayers for the prosperity of the village for the year[9].

Tangkhul Festival :

The Tangkhuls, being an agrarian society, most of the Tangkhul festivals have their origin in agriculture. Agriculture played an important role in the livelihood of the people. They are busy with their daily activities and the fields they cultivate need special care and labour the better they labour, the better they will harvest. Festival is the only period where they will rest, chat and enjoy with their friends, family and village community. They observed the festival with full of significance and their participation is mandatory by all the village community in the festival. In the early days whenever the festival is celebrated all the villagers were expected to attend the programme and received the blessings. It was a custom to kill the livestock like a cow, buffalo, pig, chickens etc...according to the availability of the family. It was a culture that each family should shed the blood of the livestock to be fruitful during the festival and the current year. In every festival, the Awunga bless the opening ceremony and begins the festival. The villagers wear colourful traditional attire during the festival. They celebrate by feasting and singing a seasonal variety of rel-

evant songs, dance, music are sung and display in the festival and many more indigenous games and sports were played.

The annual cycle for agriculture :

Luishom :

Rice plantation is known as luishom. Rice transplantation starts in the month of May and June. The rice is transplanted in terrace cultivation. The first rice transplantation was done by the family of the village Awunga. It is believed that if any other family, other than the Awunga's family, starts the transplantation, the crop of the year would be poorer and there might be famine in the village. So, they maintain these rituals very strictly and let the Awunga's family first transplant in order to let the harvest be fruitful. The works are done collectively in a group with family, relatives and yarthot (peer group). Yarthot is a peer group where they have similar age, the differences in their age may be from three to four years and they form one group they will rotate their turn in each and every family and labour during the transplantation of rice.

The owner, whether rich or poor is expected to offer a mid-day meal abundantly. They offer the best food as an appreciation to whoever helps them in their cultivation. In the yarthot system, the rich and poor alike will get the same number of the labour force, and equal facilities, and as a result of which the poor also tried their best to procure as much wealth as possible through this joint effort.

Luiraphanit :

Luiraphanit is the new year festival of theTangkhulcommunity ."luiraphanit" is also known as "seed sowing festival" because in this festival their deity PhunghuiKameo (god of wealth)is prayed and propitiate for a prosperous harvest of the current year[11]. The greatest agricultural festival of the year 'Luira' spreads for a period of more than ten days and it falls in the month of February and March, fixed on a full moon day[12]. It is one of the major and longest day celebrated festivals among the Tangkhul. The festival is marked by wearing their best traditional attire. With feasting and merrymaking, the festival would not be complete without killing the animals and enjoyed with family, friends and relatives. This is also a festival of showing generosity to others irrespective of their villagers or outsiders. Many indigenous games and sports were also played during this festival.

There is no fixed date for the celebration of this festival it differs from village to village. The village Awunga bless the ceremony and begins its rituals for the festival, the Awunga bless all the crops that are to be planted during this festival, to be fruitful and prayed for the non -interference of worms and insect and any natural calamities, this ritual activity is known as shimlui - kathui, which means the beginning of the movement of the house and the field and the one who perform this ceremony is known as shimluiluithuikhamiya. After the village Awunga has done his rituals the festival begins with joy and excitement.

All the village, young and old would like to celebrate "luiraphanit" and more so by young boys and girls because this is the season and festival where the girls would display their beauty in a dance known as "laakhanganui"(virgin dance/beauty contest). At this festival, the unmarried girls proudly attired themselves with gorgeous traditional dress in uniform showing their beauty in a beauty show all the villagers

even the outsider used to come and watched the show. Another important occasion at the festival is the LEINGAPHA which is the village fair where all the available goods for disposal are brought out. Selling and buying continue throughout the day[14]. Before the advent of the money economy, selling and buying was conducted through the barter system. Thus, the shortage of one commodity is supplied by the surplus of another.

Mangkhapphanit :

After the completion of transplantation, mangkhapphanit is observed. It is celebrated in the month of July for four or five days. The villagers spend time with much relief after their hard labour in the field. They spend their time feasting, singing, dancing and merry-making. Every family kills their domestic animals like buffalo, cow, pig, chicken according to the availability of the family. As a sign of happiness and joy, every family lights up resinated pinewood in front of their house[15]. This symbolically shows that's the dark gloomy hard of busiest days they have now passed over to a brighter period of happiness and a brighter future. They pray for the prosperity of their cultivated paddy.

Mangkhapphanit is also known as Risitphanit. Risit is a combination of two words i.e.' Ri'means medicine or chemical 'sit' means let off. That, just after the completion, to drive out the destructive insects and pests, they observe a ritual. This is how the name 'Risit' originated during which they observed the festival of driving out of the insects and pests from their paddy field.

Makahat :

Harvesting of the paddy is called makahat in tangkhul. It is done when the grain is ripe it starts in the month of the last week of September for the Jhum cultivation and from October for the terrace cultivation. For the Jhum cultivations when the grain is ripe they reap the paddy with the help of family, relatives and yarnao. In the terrace cultivation before the harvesting day the water in the field was the first drain out and when the water is dry in the field the reaping of paddy starts with family, relatives and yarthot. The rice crop is then cut down with a sickle and is tied into bundles and is then carried to the thrashing- floor specially made for the purpose. The grains become separated when it is thrashed on the floor. The practice of the Nagas of having 'collective communal provision ' or 'paddy storehouse/room' (called 'maazum;maa, paddy,zum, store house/room in Tangkhul Naga language)of paddy for the poor and needy, the village guest and visitors is a unique culture indeed. The poor and the needy would be provided paddy according to their needs. This practice is said to be one of the annual rituals. It may be also mentioned here that the paddy stored in the village storehouse/room was voluntarily brought by the individual families according to their (families)respective capacities in relation to their produce. Usually, families who harvest more paddy contribute more to the communal 'maazum'.

Champhuphanit :

Champhuphanit is celebrated after the harvest of paddy is over, Women played an important part in the celebration of this festival. It is celebrated in the month of November. Before the celebration of this festival, no family is allowed to eat the new paddy with a belief that it will not be sufficient in case they eat before

the festival. It is the festival to mark the beginning of taking out newly harvested rice from the granary[18]. This new rice-eating festival begins with a taboo for the male members and they spend their night, outside the village gate. Moreover, it is a woman festival all the implements or weapons used by the male folk are also kept outside the door.

The woman carefully prays in order to take out the paddy from the granary, so that the paddy will be sufficient for the family throughout the year, according to the custom and belief if a male happens to meet, while performing the champhu ceremony by the housewives, ill-luck comes to the house and this will be the shortage of grain for the before the next harvest comes. So, males are very much restricted during this ceremony in order not to have a shortage of paddy among the family.

Awunga :

